Vol. II
No. 3

19th February, 1979.
(Monday)
30 Magh, 1900 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | Pages |
|---|---|
| Oral Answers to Questions .. | 185 |
| Short Notice Questions and Answers .. | 207 |
| Written Answers to Questions (Unstarred) .. | 211 |
| Matters under Rule 329: | |
| re: Holding a meeting of Sarpanchas of Venkatagiri Panchayati Samithi without the Knowledge of presiding M.L.A. .. | [illegible] |
| re: Proposed Shifting of Integral Coach Factory to Salem in Tamilnadu from Andhra Pradesh .. | [illegible] |
| Calling Attention to Matters of Urgent Public Importance: | |
| re: Release of Water to Kasumuru and [illegible] Tanks under Kanupur Canal Scheme, Nellore District .. | [illegible] |
| re: Non-payment of Salaries to the Staff working under Gandipalem Project in [illegible], Nellore District .. | [illegible] |
| Announcement: | |
| re: Message from the Governor [illegible] to the Governor [illegible] | [illegible] |
| [illegible] | [illegible] |

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

---

Eighth day of the Third Session of the Andhra Pradesh Legislative Assembly

---

Andhra Pradesh Legislative Assembly.

Monday, the 19th February 1979.

The House met at Half past Eight of the Clock.

(Mr. Deputy Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS.

### Misappropriation of Amounts By Salesman of Super Bazar, Parkal

*2295-K Q.—Sarvasri B. Sammaiah, (Parkal) Nallapareddi Srenivasul Reddi( Venkatagiri)B Sundararamareddi (Atmakur) and Smt K. Prabhavathamma (Rajampet):—Will the Minister for Co-operation be pleased to state:

(a) whether it is a fact that Sri Gunnala Bhoomiah, Salesman, Super Bazar, Parkal, Warangal district has misappropriated huge amounts of money;

(b) if so, the action taken against him; and

(c) whether the said salesman has disappeared?

సహకారశాఖ మంత్రి:-ఎస్. అమరనాధ్ రెడ్డి:

(ఎ) అవునండి

(బి) 1964 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ సహకార సంఘ చట్టం 51 సెక్షన్ ప్రకారం దర్యాప్తుకు ఉత్తరువుల ఇయ్యడమైనది అసలు ఎంతసొమ్ము దుర్వినియోగం అయింది, ఆ నిధులు దుర్వినియోగానికి బాధ్యులెవరో నిర్ణయించ జరిగింది.

(సి) అవునండి.

శ్రీ బి. సమ్మయ్య:- ఎంత సొమ్ము దుర్వినియోగమైనది? ప్రశ్న ఇచ్చి ఆరు నెలలైనది. అతడు ఇంతవరకు కనపడకపోవడం ఆందోళనగా ఉంది. సూపర్ బజారు మూసివేయవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. దీనికి మంత్రిగారు ఏమి చెబుతున్నారు?

శ్రీ ఎస్. అమరనాథరెడ్డి:-దుర్వినియోగం చేసిన మొత్తం రు. 15,[illegible] అని మొదట అంచనా వేశారు. ఇన్క్వయిరీ చేస్తున్నారు. 30-[illegible]-1978న

---

* An aster-s before the name indicates confirmation by the member

మేనేజింగు కమిటీ ఎన్నిక కాగానే 20–7–1978న అజం సంగతి తెలిసింది సేల్సు కౌంటరులో పని చేసే భూమయ్య 20–9–1978 నుంచి ఏబ్‌స్కాండ్ ఐనాడు. ప్రెశిడెంటుకు మేనేజరుకు అతడు టెలిగ్రాం ఇచ్చినందువల్ల కలెక్టరు, వరంగల్లు పరకాల తహసిల్దారుకు ఆదేశాలు ఇచ్చారు. తెరచి పంచనామా చేసి స్టాక్స్ ప్రెశిడెంటు హాండోవర్ చేసుకోవాలని చెప్పారు. పంచనామా జరిగింది. స్టాక్స్ వెరిఫికేషను జరిగింది. హాండోవర్ చేసుకోడం జరిగింది 21–12–78న డిస్ట్రిక్టు కోఆపరేటివ్ ఆఫీసరు సె. 51 క్రింద స్టాట్యుటరీ ఇంక్వయిరీ ఆర్డరు చేసారు. అతడు ఏబ్‌స్కాండై ఉన్నాడు. పోలీసులకు కంప్లయింట్ ఇచ్చారు. పోలీసు ఇంక్వయిరీ ఐన తరువాత దుర్వినియోగమైనదని దృఢమైన అభిప్రాయం కలిగిన తరువాత కేసు రిజిష్టర్ చేస్తాం అన్నారు. అతనిని పట్టుకోడనికి అన్ని ప్రయత్నాలు ప్రభుత్వం చేస్తున్నది

శ్రీ సి. హెచ్. విఠల్ రెడ్డి (నరసాపూర్).— ఇప్పటికి సంపూర్ణమైన ఇంక్వయిరీ జరిగి తగు చర్య తీసుకోడానికి ఏమి చేస్తున్నారు?

శ్రీ ఎన్. అమరనాధ రెడ్డి:— నిన్ననే వరంగల్లు వెళ్లాను అధికారులతో మాట్లాడాను. ఇంక్వయిరీ రిపోర్టు వారం రోజుల లోపల ఫైనలైజు అయిపోతుంది. ప్రాసిక్యూషను పెట్టి ఎక్కడెక్కడ దుర్వినియోగం జరిగిందో సివిల్ గా క్రిమినల్ గా అన్ని పద్ధతులలోను శిక్షించడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ సి హెచ్, రాజేశ్వరరావు (సిరిసిల్ల):— క్యాష్ దుర్వినియోగం చేసాడా? లేక స్టాక్స్‌లో దుర్వినియోగం కనబడిందా? క్యాష్ దుర్వినియోగమైతే ఎట్లా సాధ్యమైనది? బ్యాంకులో జమ చేయడం లేదా?

శ్రీ ఎన్ అమరనాధ రెడ్డి:—ఎన్నికలకు ముందు క్లాత్ కౌంటరులో అతడు అమ్మేవాడు. అతనే బిల్సు వాడుకుని కొంత దుర్వినియోగం చేసాడు.

## Conversion of Certain Roads In Warangal District Into R & B oads

86—

*2285-K.Q.—Sarvasri C. Janga Reddy (Shyampet) and B. Machinder Rao (Secunderabad Contonement)·—Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) whether any representation has been received from Sri C. Janga Reddy, M.L.A. with a request to convert the following roads in Warangal District into R and B. Roads;

(1) P.W.D. road Mulugu from Arepalle to Mogullapalle;

( ) P.W.D road from Regunda to Garimillapalle;

(3) P.W D. road Arepalle P.W D. road (link road via Sidde .oor) to Kantathmakur; and

(b) if so, the steps taken by the Government thereon?

Minister for Roads & Buildings (Sri M. Manik Rao):—

(a) Yes Sir, Hon'ble Member, Sri C. Janga Reddy, has pre8. viously represented in his representations dated 3-7-77 and 15-4-197

for transfer of 16 roads in Warangal District. The above 3 roads are covered by his two representations.

(b) The matter is under consideration

శ్రీ కె.బి. సిద్దయ్య (పుత్తూరు) — ఈ రోడ్లు పి.డబ్ల్యూడి తీసుకోడానికి ఏమైనా గైడ్ లైన్సు ఉన్నాయా?

శ్రీ ఎమ్ మానిక్ రావు:— కొన్ని నారమ్స్ పెట్టాం. రోడ్డు ఒక తాలూకానుంచి మరొక తాలూకాకు డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్సుకు అగ్రికల్చర్ ప్రొడ్యూస్ తీసుకువెళ్లాడానికి ఉపయోగపడాలి.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):— జంగారెడ్డి గారు ప్రపోజ్ చేసిన మూడు రోడ్లు పి.డబ్ల్యు డి వారు తీసుకున్నట్లేనా?

శ్రీ ఎం. మానిక్ రావు:— జంగారెడ్డి గారు ఐదు సంవత్సరాల కార్య క్రమం ఐదు మాసాలకు ఇచ్చారు. ఆయన 16 రోడ్లు ఇచ్చారు.

శ్రీ ఎం. ఓంకార్.— ప్రశ్నలో మూడు రోడ్లు గురించి ఉంది కదా. వాటి గురించి ఏమిటి?

శ్రీ ఎం. మానిక్ రావు: — 3-7-1977న 10 రోడ్లు వ్రాసి ఇచ్చారు. 15-4-1978న మరొక 6 రోడ్లు వ్రాసి ఇచ్చారు.

(Mr. Speaker in the Chair).

RELEASE OF DRINKING WATER IN EVENING TIMES IN TWIN CITIES

87--

*2294-O. Q.-Sri P. Ammi Raju (Kadiam) :-Will the Minister or Municipal Administration be pleased to state ;

(a) whether there is any proposal to release drinking water in the twin cities during the evening hours,

(b) if so, when this will materialise ; and

(c) if not, the reasons for not supplying water in the evening hours ?

మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి (శ్రీ వి. నాగేశ్వరరావు) :—(ఎ) (బి) 1-10-1978 నుండి జంటనగరాలలో సాయంత్రం పూటకూడ మంచి నీరు సరఫరా చేస్తున్నారు.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

శ్రీ ఎమ్. ఓంకార్ :—కొన్ని ప్రాంతాలలో నీరు సరిగా రావడం లేదు, పైపులలో ఉందో డిఫెక్టు ఎక్కడ ఉందో తెలియదు. ఈ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? అటువంటి ప్రాంతాలు వారు తనిఖీ చేస్తారా?

శ్రీ వి. నాగేశ్వరరావు :—నాకు ఏ ప్రాంతం నుంచి రిపోర్టు రాలేదు. ప్రొద్దుట సాయంత్రం మంచి నీరు అన్ని ప్రాంతాలలో వదులుతున్నాం. ఇంతకు

ముందు సాయంత్రం పూట కొన్ని ప్రాంతాలకు నీరు లేకుండా ఉంది. ఇప్పుడు అన్ని ప్రాంతాలకు నీరు వదులుతున్నాం. ఎక్కడైనా పర్టిక్యులర్‌గా ఉంటే నా దృష్టికి తెస్తే పరిశీలించి అక్కడకు నీరు పంపడానికి ప్రయత్నం చేస్తాం.

Mr. Speaker: Question No. 88 is postponed at the request of the Member.

PURCHASING OF ELECTRICITY METERS BY THE CONSUMER WHILE TAKING CONNECTION

89—

*2918 Q.—Dr. V. Sivaramakrishna Rao (Badvel) :—Will the Minister for Finance and Power be pleased to state :

(a) whether it is a fact that the Electricity meters are purchased by the consumer from the department while taking the connection in the beginning.

(b) if so, the reasons for collecting meter rent every month, and

(c) the reasons to collect further amount as meter cost while the original meter is damaged for various mechanical faults or power troubles ?

ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి (శ్రీ జి. రాజారాం) :—(ఎ) కాదండి.

8-40 a.m. (బి) ప్రస్తుత రేట్ల క్రింద, మీరు అద్దె చార్జి చేయటం లేదు.

(సి) వినియోగదారు, తన ఆవరణలో ఉంచిన విద్యుచ్ఛక్తి బోర్డు మీటరును భద్రంగా ఉంచుటకు ఆయన బాధ్యత వహించాలి

శ్రీ వి. శివరామకృష్ణారావు (బద్వేల్) :—(ఎ)కి సమాధానము లేదని అన్నారు. కాని ప్రతి వినియోగదారుడు మీటరుకు 40,50 రూపాయలు కడుతున్నారు. ప్రతినెల కరెంటు బిల్లులో మీటరు రెంటు ఒక రూపాయి వేస్తారు. మెకానికల్ ట్రబుల్ వల్ల మీటరు కాలిపోతే రు. 70లో కడితే గాని మీటరు యివ్వడం లేదు. మొదట కట్టిన రు. 50 లు ఏమి అయింది ? ప్రతి నెల ఒక రూపాయి చొప్పున ఎందుకు వసూలు చేస్తున్నారు ? ఏ పవర్ లోడ్ ఎక్కువయి మీటరు కాలిపోతే మరల రు. 70లు ఎందుకు తీసుకొంటున్నారు ?

శ్రీ జి. రాజారాం :—కష్టమర్స్ మీటర్సుని కొనరు కనెక్షన్ యిచ్చినపుడు బోర్డు తన తరపునుంచి మీటరు పెడతారు. దానికి డబ్బును వసూలు చేస్తారు. కాలిపోయినపుడు ప్రతి కేసు విషయములోను పరిశీలన జరుగుతుంది. కష్టమర్స్ నిర్లక్ష్యము వల్ల జరిగినదా లేక మెకానికల్ ట్రబుల్ వల్ల జరిగినదా అనేది పరిశీలన చేస్తారు. మెకానికల్ ఫాల్టువల్ల కాలిపోతే బోర్డు రిప్లేస్ చేస్తుంది. కష్టమర్స్ నిర్లక్ష్యము వల్ల జరిగితే వారినే కట్టమంటారు. మీటరుకు రెంట్ అనేది లేదు. దానిని కష్టమర్స్ ఛార్జెస్ లేక సర్వీస్ ఛార్జెస్ అంటారు. కష్టమర్స్‌కి అనేక సర్వీసెస్ బోర్డువారు యిస్తారు ఫ్యూజ్ కాల్స్ గాని యితర సర్వీసులు గాని యిస్తారు అందువల్ల దానిని సర్వీస్ ఛార్జెస్ అన్నారు. ఇది అన్ని రాష్ట్రాలలో వుంది. అట్లాగే యిక్కడ కూడ వుంది తప్ప రెంట్ కాదు.

శ్రీ వి. శివరామకృష్ణారావు :—బిల్లులో మీటరు రెంట్ ఒక రూపాయి అని వేసి వుంటుంది.

శ్రీ జి. రాజారాం :—మొదలు ఒక కాలమ్‌లో అట్లా వుంది. 2 సంవత్సరాల క్రితం దానిని సర్వీస్ ఛార్జెస్‌గా మార్చినాము.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :-వినియోగదారులైన రైతులకు విద్యుచ్ఛక్తి సరఫరాలో మీటరు పాత్ర చాల కీలకంగా వుంది గందరగోళంగా వుంది. రైతులు కొనకపోయినప్పటికి బోర్డే మారుస్తుంది డబ్బు రైతు నుండి వసూలు చేస్తారని అన్నారు. అంటే మీటరుకు రైతు కొన్నట్లే. సర్వీస్ ఛార్జ్ అని వసూలు చేస్తున్నాం అన్నారు. మీటరు చెడిపోతే, లేక సీలు పోయినప్పటికి, అద్దము పగిలిపోయినప్పుడు తిరిగి సెట్ చేసేదానికి బదులు బాధ్యత రైతుది అని చెప్పి పేనాల్టీలు వేసి మీటరు పని చేయక పోతే దాని ఖరీదు వసూలు చేయడం జరుగుతున్నది. అసలు మీటరును ఉపయోగించేది రైతులు కాదు. కావలా కాస్తూ వుంటారు. అందువల్ల రైతుల ప్రమేయం లేకుండా చేసే పద్ధతులలో ఆలోచిస్తారా?

శ్రీ జి. రాజారాం — రైతులకు ఈ విషయంలో ప్రత్యేకంగా ఒక కన్సెషన్ యివ్వడం జరిగింది మొదటిసారి మీటరు తప్పువల్ల కాలిపోయినా గాని బోర్డు తన ఖర్చుపైన రిప్లేస్ చేస్తుంది. రెండవసారి కాని, తరువాత గాని మీటరు కాలిపోతే కన్‌స్యూమర్ నిర్లక్ష్యమువల్ల జరిగినదా లేక టెక్నికల్ డిఫెక్టువల్ల జరిగిందా అనేది చూస్తారు. మొదటిసారి అయితే బోర్డువారే పెడుతున్నారు. అది ప్రత్యేకంగా ఆగ్రికల్చర్ కన్‌స్యూమర్‌కి ఎక్స్‌టెండ్ చేసిన కన్సెషన్.

శ్రీ యం. ఓంకార్ : — 2 సంవత్సరాల క్రితం మీటర్ రెంట్ అని వుండిన కాలమ్‌ని సర్వీస్ చార్జిగా మార్చాము అన్నారు. 2 సంవత్సరాల క్రితం సర్వీస్ చార్జి అనేది లేదు. అప్పుడు మీటరు చార్జి ఎంత? ఇప్పుడు సర్వీస్ చార్జి ఎంత ?

శ్రీ జి. రాజారాం:— అప్పుడు కూడ మీటరు రెంటు రు. 5/- లు వుండేది. ఇప్పుడు సర్వీస్ చార్జస్ రు. 5 తే.

శ్రీ పి. సుబ్బయ్య (మార్కాపూర్) : — కరెంట్లు లోడ్‌లో ఎగుడు, దిగుడు వల్ల మీటర్లు కాలిపోతే రైతులమీద పెనాల్టీలు వేస్తున్నారు. ప్రభుత్వ దృష్టికి ఎన్నోసార్లు తీసుకు వచ్చాము. వాటిని యింతవరకు తగ్గించలేదు. అటువంటి పెనాల్టీలను తగ్గించడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ జి. రాజారాం : — అందరకు తెలుసు. వాస్తవంగా వినియోగదారుల బాధ్యత లేదో అక్కడ పెనాల్టీలు తీసివేయాలని ఆదేశాలిచ్చాం. పోషనల్ డిస్‌కనెక్షన్ అనేది వచ్చింది. ఉద్యోగి పోయి డిస్‌కనెక్టు చేయలేదు. పేపరుమీద డిస్‌కనెక్టెడ్ అని వ్రాశారు బిల్లు వే చేయనందుకుగాను అట్లా వ్రాశారు. స్పాట్‌కి వెళ్ళి డిస్‌కనెక్టు చేయలేదు. డిస్‌కనెక్టు చేసి మరల కనెక్టు చేశారు కాబట్టి వారిమీద పెనాల్టీలు వేశారు.

Wherever national disconnections are there and actual disconnections are not resorted to, I have issued orders under B P.No. so and so from the Board that such penalties should not be collected.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు — రాయలసీమ జిల్లాల్లో నోషనల్ డిస్కనెక్షన్ అనే దానిపేర లక్షల రూపాయలు పెనాల్టిలు వేసినవి వున్నాయి ఆ పెనాల్టిలను రద్దుచేయాలంటే వారు అంగీకరించారు. మెమో యిస్యూ చేశారు. అవి యిప్పటికీ అమలులోకి రాలేదు. మా స్టేటుమెంటును మన్నించి మరల పరిశీలన చేయించి ఎంతమందికి నోషనల్ డిస్కనెక్షన్ పేర పెనాల్టిలు వేశారో అది 45 లక్షల రూపాయల వరకు వుంది దానిని మాఫీ చేయించడానికి స్పష్టమైన చర్యలు నిర్ణీతమైన కాలములో తీసుకుంటారా ?

శ్రీ జి. రాజారాం :—దానివల్ల చాలమందికి లాభము కల్గినది. wherever actual notional disconection has been proved we have not collected the penalties but wherever it has not been proved it is the duty of the customer to prove that it has not been disconnected and it was only a notional disconnection and therefore some evidence has to be there. Anybody can say even my man has gone there and disconnected. But that has to be proved. In many cases it has been proved that it was only a notional disconnection where we have waived penalty.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—నోషనల్ డిస్కనెక్షన్ అని బుజువు చేయడానికి వేరే సాక్ష్యాలు అక్కర్లెదు. డిపార్టుమెంటు రిజిష్టరు ప్రకారం డిస్కనెక్ట్ చేయకపోవడం వల్ల సెకండ్ క్లైము బిల్లును యిస్యూ చేస్తున్నారు. రైతులు బిల్లును చెల్లిస్తున్నారు. మధ్య 6 మాసాల కాలములో నోషనల్ డిస్కనెక్షన్ వుంది అనేది ఆటోమెటిక్‌గా వారి రికార్డునుబట్టి ఆఫీసులోనే బుజువు అవుతుంది. పిల్ఫరేజీ అయి పెనాల్టిలు వేయడం కాదు యిది డిస్కనెక్ట్ చేయకుండా నోషనల్ డిస్కనెక్షన్ అని సెకండ్ క్లైము బిల్లు యిచ్చి మధ్యలో గ్యాప్ వుందని పెనాల్టిలు వేస్తున్నారు. వారి రికార్డురూపముగా సాక్ష్యాలు వున్నాయి. వారే ఒప్పుకున్నారు. కాని అమలుపరచడం లేదు. అమలు పరచడానికి తక్షణమే చర్యలు తీసుకుంటారా?

శ్రీ జి. రాజారాం :—అమలులో వున్నాయి. వారు చెప్పినట్లు మేముదానిని ఒప్పుకున్నాం. పేపరు మీద డిస్కనెక్టెడ్ అని తరువాత బిల్లులను ఎట్లా సబ్‌సీక్వెంట్ పంపావు అని అడిగాము. The bill for the subsequent month should not be there. Therefore, it is a notional disconnection. Where ever such bills have been sent subsequent to the writing on the record that it is disconnection and bills have been sent, we have waived all of them.

8-50 a.m. శ్రీ కె. వి. సిద్దయ్య :—సర్వీస్ ఛార్జెస్, మీటర్ రెంట్ ఒకటేనని మంత్రిగారు చెప్పారు. నెలకు అయిదు రూపాయల చొప్పున సంవత్సరాల తరబడి కట్టవలసివస్తున్నది. సర్వీస్ ఛార్జెస్ తొలగించి మీటర్స్ కొనుక్కోటానికి రైతులకు అవకాశం ఇస్తే వారు కొనుక్కోటానికి సిద్ధంగా వున్నారు. అలా అవకాశం ఇస్తారా ? మీటర్స్ పెట్టిన తరువాత పది, ఇరవై సంవత్సరాలైనా

వాటిని రిప్లేస్ చేయడంలేదు. చెడిపోయినా కూడా పెనాల్టీలు వేస్తున్నారు. పీరియాడికల్‌గా మీటర్స్ మారుస్తారా ? డిఫెక్టివ్ మీటర్స్ సప్లయి చేస్తున్నారు. అలా కాకుండా జాగ్రత్త తీసుకుంటారా ?

Sri G Rajaram :—Under Indian Electricity Supply Act, the responsibility of installing the meter is on the Electricity Board but not on the Consumer ఈ సందర్భంలో చాలామంది గౌరవ సభ్యులు రిప్రజెంటు చేశారు బోర్డులో ప్రాక్టీస్ వుంటే We have permitted them but none of them could do it because బయట హై రేట్స్ వున్నాయి కనుక ఆలస్యం అయినా బోర్డువారు చేయాలన్నారు. ఆ బాధ్యతను బోర్డువారు రైతులకు కాని, ఇతరులకు కాని అప్పగించటానికి వీలులేదు. హెల్పర్, లైనర్ సర్వీస్ ఎక్స్‌టెండ్ చేస్తారు. సర్వీస్ చార్జెస్ అందరికీ ఒకటే Domestic· Rs. 2/- ; Non-Domestic : Rs. 3/–; General purposes: Rs. 2-50/, Agricultural and other categories : Rs 5/–; Industries and S T Consumers Rs. 15/-.
అందరకూ ఒకేరకంగా 5 రూపాయలు లేదు, డొమెస్టిక్ అయితే 2 రూపాయలు వుంది. అన్ని రాష్ట్రాలలో వుంది బోర్డువారే వసూలు చేసారు Wherever it is brought to the notice of the Asst. Engineer/Junior Engineer that such and such meter is faulty, it is being looked into either by rectifying it or by replacing it.

శ్రీ వి. శివరామకృష్ణరావు:—బిల్స్‌లో హెడ్డింగ్ లేకుండా ఎమౌంట్ వేస్తున్నారు. రైతులకు తెలియదు. కట్టకపోతే డిస్‌కనెక్ట్ చేస్తున్నారు. అన్ ఎక్నాలెడ్జ్‌డ్ మనీగా కలెక్ట్ చేస్తున్నారు. దానిని ఆపు చేయిస్తారా?

శ్రీ జి. రాజారాం:—ఏ డబ్బు వసూలు చేసినా ఇట్ షుడ్ బి అండర్ సమ్ హెడ్. లేట్ పేమెంట్ అయినా హెడ్డింగ్ వుంటుంది

They are not responsible to pay it and they may refuse it.

శ్రీ పి. సుబ్బయ్య:—మంత్రిగారు అమలు జరిపామని అంటున్నారు. మేము అమలు జరపలేదని అంటున్నాము. నోషనల్ చార్జెస్ పెనాల్టీలు ఎన్ని వేశారో ఆ లిస్ట్ వారం రోజుల్లో టేబుల్ మీద పెట్టిస్తారా?

శ్రీ జి. రాజారాం:—నేను ఈమధ్య కర్నూలు, అనంతపురం వెళ్లినప్పుడు ఆఫీసర్స్‌ను ఈ విషయమై అడిగాను. ...

Wherever it is found in the records that there is disconnection and subsequently bills were received by them or there is a claim that bills were not issued to them .. it was notional disconnection దానికి మేము ప్రయత్నిస్తున్నాము. రుజువు కాగానే తీసివేస్తామని చెబుతున్నారు సుబ్బయ్యగారికి చెబుతున్నాను. ఎక్కడైనా కన్‌స్యూమర్‌కు కన్సెషన్ దొరకపోతే Let them bring to my notice, I will personally look into it.

### Increase in the Working hours of the clerical Employees of Electricity Board

90—

*2196 Q.-Sri Ch. Yerraiah (Yellandu) —Will the Minister for Finance and Power be pleased to state:

(a) whether it is a fact that a decision has been taken by the Andhra Pradesh Electricity Board to increase the working hours of the clarical employees etc ,

(b) if so, the reasons for the same, and

(c) the action proposed to be taken by the Government in the matter?

ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి (శ్రీ జి. రాజారాం) :-(ఎ) లేదండీ. (బి), (సి) ఈ ప్రశ్నలు ఉత్పన్నంకావు

### Repairs to Flood—Banks of Sarda River

91—

*1496 Q.—Sri K. Govinda Rao (Anakapalli) —Will the Minister for Major Irrigaton be pleased to state:

(a) whether a Special Division has been started at Anakapalli Visakhapatnam Dist. to undertake Rivel and other stieame's repairs to the flood-banks of Sarda;

(b) if so, whether the Government propose to wind up the division soon.

(c) if so, the reasons therefor;

(d) whethetr any representations have been receved by the Government not to wind up the Special Division in view of the fact that the work is incomplete; and

(c) if so, the action taken thereon?

పార్లమెంటరీ సెక్రటరి (శ్రీ ఆర్. నాగభూషణం):—(ఎ) అవునండీ.

(బి), (సి) అనకాపల్లిలో తుఫాను వల్ల దెబ్బతిన్న వాటి మరమ్మతుల కొసం ఉద్దేశించిన ప్రత్యేక డివిజను ప్రస్తుత మంజూరు 30-9-1978 తో ముగిసింది. విశాఖపట్నం ఉక్కుకర్మాగారానికి కావలసిన నీటి సరఫరాకు సంబంధించిన సవివరమైన దర్యాప్తు పని చేపట్టడానికి గాను 30-9-1979 తరువాత కూడా ఈ డివిజను కొనసాగించడానికి ప్రతిపాదించబడింది.

(డి) ప్రభుత్వానికి అట్టి విజ్ఞప్తి లేవీ అందలేదు.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :—తుఫానువల్ల దెబ్బతిన్న పనులు ఇతర పనులు పూర్తి కాకముందే ప్రత్యేక విభాగాన్ని అక్కడనుండి తొలగించటానికి కారణం

ఏమిటి? ఆ పనులు పూర్తి అయ్యేంత వరకూ అక్కడే వుంచి ఆ పనులు పూర్తి చేయించటానికి ఆలోచిస్తారా ?

శ్రీ జి. వి. సుధాకరరావు :—సైక్లోన్ ఎఫెక్టెడ్ ఏరియాలలో పనులు చూస్తూ వైజాగ్ స్టీల్ ప్లాంటుకు నీటి విషయం కూడా చూస్తూ దానికి సంబంధించి నాలుగు సబ్ డివిజన్స్ సరిగా పని చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

శ్రీ యం ఓంకార్ :—విశాఖపట్నం స్టీల్ ప్లాంటుకు నీరు సప్లయి చేయటానికి వేరే డివిజన్ వుంది. వరద గట్ల పని చూడటానికి, దీనికి ఎలా పొత్తు కుదురుతుంది ?

శ్రీ జి. వి. సుధాకరరావు :—సైక్లోన్ డామేజ్ పనులు చూస్తూ విశాఖపట్టణంలో నీరు ఇచ్చే పనికూడా ఈ డివిజన్ చూస్తుంది.

శ్రీ యం. ఓంకార్ :—రెండు పనులూ ఒకే డివిజన్ చేయడం సాధ్యం కాదు శారదా నది వరద గట్లకు, ఇతర ఏరు గట్ల మరమ్మతులకు ఆ పనుల కోసం ప్రత్యేకమైన డివిజన్ వేస్తారా?

మిస్టర్ స్పీకర్ :—ఇప్పుడున్న డివిజన్‌ను ఎబాలిష్ చేయలేదు.

శ్రీ యం ఓంకార్ :—ప్రశ్నలోని బి, సి భాగాలకు చెప్పిన సమాధానం చూస్తే తెలుస్తుంది. దానిని రద్దుచేసి విశాఖపట్టణానికి నీరు సప్లయి చేసే స్కీము 9-00 a. m.
బాధ్యతను దీనికి అప్పగించామని మంత్రిగారు చెప్పారు.

మిస్టరు స్పీకర్ :—ప్రశ్నలోని బి, సి భాగాలకు ఇచ్చిన సమాధానం ఒక సారి చూడండి.

శ్రీ యం. ఓంకార్ :—దానికి ఆ బాధ్యత అప్పగించారు కదా ?

Mr. Speaker: —That is what the Hon'ble Minister says.

శ్రీ యం. ఓంకార్ :—అటువంటప్పుడు ఈ రెండు పనులు దానికి సాధ్యం కాదు.

మిస్టరు స్పీకర్ :—వారి దృష్టిలో సాధ్యం కావచ్చు. అందుచేత సాధ్యం అవుతుందని అన్నారు. Probably, they thought that they can finish the work

### Reservoir in Vamsadhara Project

92—

*2948 Q-Sri K. A. N. Bhukta (Harichandrapuram) :— Will the Minister for Major Irrigation be pleased to state:

(a) whether a Reservoir in the Vamsadhara Project is contemplated in the second stage;

(b) the number of villages which will be submerged or inundated in the Reservoir; and

(c) the alternative arrangements being made by the Government to rehabiliate the villagers ?

పార్లమెంటు సెక్రటరీ, శ్రీ ఆర్. నాగభూషణం :—

(ఎ) అవునండీ. వంశధార ప్రాజెక్టు రెండవదశలో హీరమండలం వద్ద ఒక రిజర్వాయరు నిర్మించాలని సంకల్పించబడింది.

(బి) 21 గ్రామాలు.

(సి) వంశధార ప్రాజెక్టు రెండవదశ పథకం అంచనాకు మంజూరు ఇచ్చిన తరువాతనే, గ్రామీణుల పునరావాస పనుల గురించి పరిశీలించవలసివుంది ఈ పని రెవిన్యూశాఖ చేపడుతుంది అముదాలవలసలోని వంశధార ప్రాజెక్టు ఇన్‌వెస్టిగేషన్ డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఈ విషయం గురించి శ్రీకాకుళం కలెక్టరుకు వ్రాశారు. గ్రామీణుల పునరావాసం కోసం నమూనా అంచనాలో రూ. 9.65 లక్షలు కేటాయించబడింది. వాటి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి :—

| | |
|---|---|
| 1. క్రొత్త గ్రామాలకై భూమి సేకరించడం, గ్రామ రోడ్లు, సామాజిక మైదానాలు మొదలైన వాటితో సహా గ్రామీణులకు ఇంళ్ల స్థలాలు కేటాయించడం. | రూ. 4,55,000/- |
| 2. కావలసిన భూమిని పునరావాస యోగ్యం చేయడం, గ్రామ రోడ్లు, బావులు, పాఠశాల భవనాలు, దైవారాధన స్థలాలు, స్మారక చిహ్నాలు వంటి వసదుపాయాలు ఏర్పాటు చేయడం. | రూ. 4,80,000/- |
| 3. పాత గ్రామాల నుండి క్రొత్త గ్రామాలకు సామాగ్రి ఉచిత రవాణా ఏర్పాటు చేయడం. | రూ. 30,000/- |
| మొత్తం : | రూ. 9,65,000/- |

శ్రీ కె. ఎ. ఎన్. భుక్త :— ఈ రిజర్వాయరు మూలంగా 21 గ్రామాలు ముంపుకు గురి అవుతాయని చెప్పారు. ఈ 21 గ్రామాలలో మొత్తం ఎంత సాగులవుతున్నది. వీరికి నష్టపరిహారంగా భూమి ఇస్తున్నారా, లేక డబ్బురూపేణా ఇస్తున్నారా ? రిజర్వాయరు ఎస్టిమేటు ఎంత ? దీనిని ఎప్పుడు చేబడతారు ?

శ్రీ టి.వి. సుధాకరరావు :— ఈ రిజర్వాయరు ఎస్టిమేటును సి.పి.డబ్ల్యు.సి. వాళ్ళు అంగీకరించినప్పుడు, దానికి సంబంధించిన అడ్మినిస్ట్రేటివ్ శాంక్షను ఇచ్చినప్పుడు సెకండు స్టేజి ప్రారంభించబడుతుంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చరు వర్కు క్రింద సెకండు స్టేజి కూడా తీసుకొనడం జరిగింది. దీనికోసం కొంత డబ్బు కేటాయించడం జరిగింది. ఈ 21 గ్రామాలలో ఎంత భూమి సాగు అవుతున్నదనే వివరాలు మా దగ్గరకు రాలేదు, ఇంకా ఇన్వెస్టిగేషనులో ఉన్నాయి. ఈ రిజర్వాయరు వల్ల మునిగే 21 గ్రామాలవారికి కంపెన్‌సేషను ఏమి ఇస్తున్నారని అడిగారు అన్ని ప్రాజెక్టులలో ఎలాగ ఇస్తున్నారో అలాగే వీరికి కూడా నివసస్థానాలు కలిగించబడతాయి.

శ్రీ వి. నరసింహారావు (కొత్తూరు) :— ఈ రిజర్వాయరువల్ల 21 గ్రామాలు మునుగుతాయని చెప్పారు. ఇప్పుడు ఆ 21 గ్రామాలలో ఎన్ని భవనాలు

ఉన్నాయి. ఎన్ని పెంకిటిళ్లు ఉన్నాయి, బీదల ఇళ్లు ఎన్ని ఉన్నాయి? వారికి సరైన కంపెన్సేషన్ ఇస్తారా?

మిస్టరు స్పీకరు — ఆ వివరాలు లేవు. ఇన్వెస్టిగేషనులో ఉన్నాయని చెప్పారు.

శ్రీ పి. సుబ్బయ్య — వంశధారా ప్రాజెక్టు రెండవ స్టేజి తీసుకొంటున్నాము అని అంటున్నారు. బడ్జెటులో ఎలాట్ మెంటు ఏమీ చూపించలేదు, ఎప్పుడు తీసుకుంటారు? బడ్జెట్ లో ఎలాట్ మెంటు చూపించకుండా ఎట్లాగ తీసుకుంటారు? ప్రాజెక్టు క్రింద బంజరు భూములు ఉంటాయి. ఆ ప్రాజెక్టు క్రింద ఎవరైతే రైతులు నష్టపోతారో వారికి ఆ క్రింద ఉన్నటువంటి బంజరు భూములు ఇవ్వవచ్చునని ఎ. సి. సుబ్బారెడ్డిగారి టైములో తీర్మానం అయింది. అయితే దానిని ఇంతవరకు అమలు పరచలేదు. ఇప్పుడైనా దానిని అమలు జరిపి రైతులను ఆదుకుంటారా?

మిస్టరు స్పీకరు — ఇన్వెస్టిగేషను జరుగుతున్నది, సి. పి. డబ్ల్యు. సి. వారు పర్మిషను ఇచ్చిన తరువాత ధనం మంజూరు పెట్టవలసి ఉందని అంటున్నారు.

శ్రీ పి. సుబ్బయ్య — అలాట్ మెంటు కొంత కల్పిస్తామని అన్నారు. అయితే ఇది వరకు బడ్జెటు అలాట్ మెంటులో చూపించలేదు. వంశధార ప్రాజెక్టును ఏమీ చూపించలేదు. ఇది చాలా ప్రధానమైన ప్రాజెక్టు. నష్టపోయిన రైతాంగానికి క్రింద భూములు ఇవ్వాలనేటటువంటి నిర్ధారణ చేసి ఇస్తారా?

శ్రీ జి. వి. సుధాకర రావు — ఈ వివరాలు ఇంకా సేకరించబడుతున్నాయి. తాత్కాలికంగా కొంత ప్రాజెక్టును పెట్టినప్పటికి వెంటనే ప్రమాదమున్న భూములకు నష్టపరిహారం ఇవ్వబడుతుంది. అయితే మొత్తం ఎంత నష్టపరిహారం ఇవ్వాలి, భవనాలు ఎన్ని ఉన్నాయి అనే వివరాలు ఇంకా రాలేదు.

Sri Poola Subbaiah.—I have not asked for buildings. I have asked for the land to be given under the Project for those who were affected under inundation.

శ్రీ జి.వి. సుధాకర రావు :—నష్టపరిహారంగా భూమును ఇవ్వాలా లేక డబ్బు రూపేణా ఇవ్వాలా అనే సమస్య చాలా తీవ్రమైనది. భూమి ఉన్నచోట ఎవరైతే ఈ ప్రాజెక్టువల్ల నష్టపడుతున్నారో అట్టివారు ఆ భూమిని తీసుకోవడానికి సిద్ధపడినప్పుడు ఇచ్చుటకు ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం ఉండదు. అయితే భూములు లేనిచోట భూమికి, ఇళ్ళకు మార్కెట్ ధర కట్టి ఇవ్వడం జరుగుతుంది. రిహాబిలిటేషను క్రింద కొత్తగా మేము ఏర్పాటుచేసిన ప్రకారం 5 వేల రూపాయలు క్యాష్ ఇచ్చే వివరాలు కూడా ఉన్నాయి. ఇది కేవలం వంశధార ప్రాజెక్టుకు సంబంధించిన సమస్య కాదు. అన్ని మేజర్ ప్రాజెక్టుల క్రింద ఈ సమస్య ఉంది. ఈ సమస్యను గురించి అనేక విధాలుగా నిర్ణయాలు తీసుకోబడినాయి. కొన్ని సమయాలలో భూమి ఇవ్వాలని, కొన్ని సమయాలలో క్యాష్ గ్రాంటు ఇవ్వాలనే ప్రయత్నం జరుగుతున్నది. అయితే ఈ క్యాష్ గ్రాంటు

ఎంత ఇవ్వాలి, భూముల వివరాలు ఏమిటి అనే విషయాల గురించి క్యాబినెట్ సబ్ కమిటీ నెంబరు 2 దీర్ఘంగా ఆలోచిస్తుంది ఏ నిర్ణయం తీసుకున్నప్పటికి అది అన్ని ప్రాజెక్టులకు వర్తించవలసి ఉంటుంది. ఒక ప్రాజెక్టుకు ఒక నిర్ణయం, ఇంకొక ప్రాజెక్టుకు ఒక నిర్ణయం తీసుకుంటే అలజడి ఏర్పడుతుంది. అందుచేత ఒక యూనిఫారం పాలసీ ప్రభుత్వం అవలంభించాలి. వేరు వేరు ప్రాజెక్టులకు వేరువేరు విధానాలు అవలంభించే అవకాశం లేదు.

శ్రీ పి. చ్. పరశురామనాయుడు (పార్వతీపురం) :—ఇంకా ఇన్వెస్టిగేషన్లో ఉందంటే ఈ 21 గ్రామాలు మునిపోవడం ఖాయమా, లేదా? అది ఖాయమైతే అక్కడున్నటువంటి ప్రతిఒక్కరికి ఎసెట్సు ఉన్నాయి, పెద్ద భవనాలు ఉన్నాయి, పెంకిటిళ్లు ఉన్నాయి. మెరక, పల్లం ఉంది. లాండు ఎక్విజిషను యాక్టు క్రింద వాల్యుయేషన కట్టి ఇవ్వడానికి ప్రతిపాదన ఉందా లేదా? ఎక్కడైనా ఒకచోట ఒక ప్లాటు దొరికితే గ్రామాలలో కొన్నిచోట్ల ఉన్నటువంటి పేమ్ కమ్యూనిటిని ఒకేచోట పెట్టి చేయడానికి అవకాశం ఉందా, లేదా అనే పరిశీలన జరుగుతుందా, లేదా?

శ్రీ జి.వి. సుధాకర రావు :— 21 గ్రామాలు మునిగిపోవడం అనేది ఖాయం. అయితే ఆ 21 గ్రామాలలో ఏవేవి, ఎంతెంత ఏరియా వున్నదనే విషయమై వివరాలు సేకరిస్తున్నారు. ఎన్ని ఎకరాలు పల్లం, ఎన్ని ఎకరాలు మెట్ట అనే డిటేల్డ్ యిన్ఫర్మేషను ప్రస్తుతం నావద్ద లేదు. రెండవది ప్రభుత్వ భూమికి సంబధించి ఒక ఉదాహరణ చెబుతాను. ఒక గ్రామంలో ప్రభుత్వ భూమి వుంది. పది సంవత్సరాలనాడు ఆ భూమిని బీద రైతులకు హరిజనులకు, గిరిజనులకు యివ్వాలని అనుకున్నారు. తరువాత రీహాబిలిటేషనుకు యివ్వవచ్చనే పద్ధతిలో జరిగింది. అయితే ఆ భూములను స్థానికంగా వున్న హరిజనులు చేసుకుంటున్నారు. వేరే వారిని వేరే గ్రామాల నుండి తీసుకువచ్చి పెట్టారంటే తీసివేయడానికి సాధ్యపడదు. అందుకనిఏదైనా గ్రామములో భూములుంటే అక్కడ హరిజనులకు గిరిజనులకు యిచ్చిన తరువాత యింకా భూమి వుంటే యితర గ్రామస్థులకు యిస్తే బాగుంటుంది. అంతేగాని అక్కడ గ్రామస్థులకు యివ్వకుండా వేరే గ్రామస్థులకు యిస్తే ఒక విధమైన లా అండ్ ఆర్డరు ప్రాబ్లం ఏర్పడుతుంది. ఆ భూములు హరిజన గిరిజన స్వాధీనములో వున్నాయి. అయితే పట్టాలు మాత్రం ఇంకా ఇవ్వ లేదు. అటువంటి పరిస్థితులున్నాయి. అందుకని ప్రాజెక్టులకు సంబంధించి యూనిఫారమ్ పాలసీ తీసుకోవాలనేది వుంది. కేబినెటు సబ్ కమిటీ ఆలోచించి ఒక యూనిఫారమ్ పాలసీ ప్రతి ప్రాజెక్టు గురించి ఏ విధంగా వుండాలనేదే నిర్ణయం తీసుకోబోతున్నది.

శ్రీ వి.నరసింహారావు:—గ్రామాలు మునిగిపోతున్నాయని సెలవిచ్చారు. అందుకని గ్రామీణ బ్యాంకులు సహకార బ్యాంకులు అప్పులు యివ్వడానికి పంచాయతి సమితి రోడ్డు వేయడానికి వెనుకంజవేస్తున్నాయి. చుట్టుప్రక్కల గ్రామాలలో మిల్చ్ కేటిల్ వగైరా హరిజనులకు డెవలప్మెంట్ స్కీమ్స్ కాన్ వారికి యిస్తున్నారు. వీరికి కూడ సదుపాయాలు కల్పించాలి. పి పి డబ్లు స నుండి ఎప్పుడు వస్తుంది?

డిస్ట్రిక్ట్ కలక్టరుకు అన్ని విషయాలు తెలుసు. అందుకని వారికి కావలసిన సదుపాయాలన్నీ కల్పించడానికి మంత్రిగారు ఏమి చర్య తీసుకుంటున్నారు?

శ్రీ జి.వి. సుధాకర రావు :— ఏ ఏ గ్రామాలు అయితే మునిగి పోతున్నాయో వారికి అన్ని సదుపాయాలు యివ్వవద్దని ఒకవేళ యిచ్చినా సద్వినియోగం జరగదనే దృష్టితో, సాంక్షన్ వచ్చే లోపల యిన్వెస్టిగేషను పూర్తి చేసి ఎన్ని గ్రామాలు మునిగిపోతున్నాయో తెలుసుకున్న తరువాత ఏదైనా సహాయం యివ్వడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. ల్యాండు ఎక్విజిషను జరుగుతున్నది. 8 వేల 80 హెక్టార్లు అంటే దాదాపు 8, 9 వేల ఎకరాల వరకు జరుగుతున్నది.

శ్రీ వి.నరసింహారావు :—వారికిచ్చే సదుపాయం గురించి ఏమైనా చేశారా?

శ్రీ జి.వి.సుధాకర రావు : హరిజనులకు గిరిజనులకు అప్పులు ఇవ్వాలంటే బాధ్యత వుండాలి. ఆయన భూమి మునిగిపోతే ఆయనను రేపు చిక్కులు పెట్టడం తప్ప మరేమి కాదు. అందుకని అది సరైన విధానం కాదని మనవి చేస్తున్నాను.

Payment of Compensation To The Families Residing In Colonies Under Submersible Area of Somasila Project

93—

*2148 Q.—Smt. K. Prabhavathamma:—Will the Minister for Major Irrigation be pleased to state:

(a) the number of families of Harijans and Girjans residing in colonies where Government have built houses located in the submersible area of Somasila Project, and

(b) whether there is any proposal to pay compensation to such families or to rehabilitate them at Government cost?

పార్లమెంటరీ సెక్రటరీ (శ్రీ ఆర్. నాగభూషణం):—

(ఎ) సిద్దవటం తాలూకాలోని ఈ క్రింది గ్రామాలలో హరిజన కుటుంబాల వారికి 92 ఇండ్లు నిర్మించారు. గిరిజనులకు ఇండ్లు ఏమి గాని నిర్మించలేదు.

| | | |
|---|---|---|
| ఇప్పిరాల | — | 50 ఇండ్లు. |
| కోలపాడు | — | 42 ఇండ్లు. |

(బి) ఆ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

శ్రీమతి కె.ప్రభావతమ్మ :—అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు చెప్పిన ఇప్పిరాలలో ఇండ్లు పోతున్నాయి. వారు ఆనకట్ట ప్రక్కన ఉన్నారు వారికి ఏమి చేయలేదు, ఏమి చేయాలనే వుద్దేశం వుంది?

శ్రీ జి.వి. సుధాకర రావు :— మునుగుతున్న గ్రామాలలో హరిజనులు, గిరిజనులు పై వర్గాలు అని తారతమ్యాలు చూచుకుంటూ పోతే ఎట్లా వీలు అవుతుంది. అందరివి కూడ మునిగిపోతున్నాయి, సోషల్ వెల్ఫేరు, వేరే డిపార్టుమెంట్సు వున్నవి, వీకరు సెక్షన్సు గురించి సేవ చేసి వున్నారు. వారు ఏమైనా చేస్తే చేయవచ్చు. ప్రాజెక్టు క్రింద వివక్షత చూపించడం బాగుండదు.

శ్రీమతి కె. పరిపూర్ణాంతమ్మ :— మేము హరిజనులకు చేయుమని అడగడం లేదు. ప్రభుత్వం కట్టించిన కాలనీలలో వున్న గుడిసెలు పోతున్నాయి. ప్రభుత్వం డబ్బు ఇవ్వకపోతే వారు ఎక్కడ వుంటారు? కేబినెటు సబ్‌కమిటీ వుంది, తొందరగా చేస్తామన్నారు, ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. కేబినెటు సబ్‌కమిటీ ఎప్పుడు మీట్ అవుతుంది, ఎప్పుడు నిర్ణయం తీసుకుంటుంది? తొందరగా నిర్ణయం తీసుకునే ఏర్పాటు చేస్తారా?

శ్రీ జి.వి. సుధాకర రావు :— గౌరవనీయ సభ్యులు యీ విషయములో చాలా శ్రద్ధ తీసుకున్నారు. ఒకటి రెండు మీటింగులు ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన జరిగినవి. ఆ ప్రాజెక్టుకు సంబంధించిన ఎం ఎల్ ఏలు వుండినారు అప్పుడు కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. నిర్ణయాలు వారికి తెలుసు. కేబినెటు సబ్‌కమిటీ ఎప్పుడు కూర్చుంటుంది ఎప్పుడు నిర్ణయం తీసుకుంటుంది అనేది నేను ఎట్లా హామీ యివ్వగలను? బహుశ: తొందరలోనే సమావేశమై యీ విషయాల గురించి పునరాలోచన చేస్తుందని విశ్వసిస్తున్నాను.

శ్రీ వి. శివరామకృష్ణా రావు :— అధ్యక్షా, యీ సమస్య నా నియోజకవర్గానికి కూడ సంబంధించింది. గౌరవనీయ మంత్రిగారు త్వరలోనే కేబినెటు సబ్‌కమిటీ నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. తొందరలో అంటే ఎంత కాలమో నిర్ణీత కాలం చెప్పగలరా? మేము మా నియోజకవర్గాలలోకి వెళ్లినప్పుడు అడుగుతున్నారు. చెప్పడానికి వీలుండాలిగదా.

శ్రీ జి. వి. సుధాకర రావు :— గౌరవ సభ్యుల మీద ఎంత బాధ్యత వుందో ప్రభుత్వం మీదకూడ అంతే బాధ్యత వుంది. నేను వారి నియోజకవర్గాలలోకి పోయినప్పుడు ప్రజలు వచ్చి నన్ను కూడ అడుగుతున్నారు తొందరలో చేయడం జరుగుతుంది. కేబినెటు సబ్‌కమిటీ ఫలానా తేదీన నిర్ణయం చేస్తుందని చెప్పడం ఉచితం కాదు.

## Administration of Justice

94—

*315 Q.—Sri E Ayyapu Reddy:—Will the Minister for Law & Ports be pleased to state:

(a) whether the Government are aware that abnormal administrative delays are hampering effective administration of Justice; and

(b) if so, the steps the Government proposes to take to remedy the situation?

న్యాయశాఖామాత్యులు (శ్రీ ఎన్. భాస్కరరావు) :—

(ఎ) సమర్థవంతమైన న్యాయ పరిపాలనకు అవరోధం కలిగించే విపరీతమైన జాప్యాలేవీ పరిపాలనా రంగంలో జరగడం లేదండీ,

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:— చీఫ్ జస్టిస్ వంటి బాధ్యత గలవ్యక్తి సకాలములో ప్రభుత్వ ఎడ్వొకేట్ కౌంటర్స్ దాఖలు చేయక పోవడంవల్ల, చాల కేసులు డిలే అవుతున్నాయని స్పష్టంగా అంగీకరించారు. అందు చేత దానిని దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వము యొక్క పరిపాలనా అసమర్థత వల్ల ఈ న్యాయ నిర్వహణ కుంటుపడిపోతున్నది అని మంత్రిగారు అంగీకరిస్తారా? 9-20 a.m.

శ్రీ ఎన్. భాస్కరరావు:— ఆ వాదములో యదార్థము లేదు. ఎక్కడో ప్రధాన న్యాయ మూర్తి ఏదో అన్నారని చెప్పి దానికి అటువంటిది ఇంకా తీసుకురాబడలేదు. నా సంపర్కంలో చదివి నా శమే చెబుతూ ఉన్నారు. చీఫ్ జస్టిస్‌గారు ఒక సందర్భంలో అన్నారు. ప్రభుత్వము ఇంకా ఎక్కువ సహాయం చేస్తే, ఇంకా ఎక్కువగా ముందుకు వచ్చి కౌంటర్స్ వేయడంలో జాప్యము లేక పోతే ఇప్పటికి చేస్తున్నదానికంటే ఇంకా ఎక్కువగా, అధికంగా అత్యధికంగా ఇంకా ఎన్నో కేసులు డిస్పోజలు చేస్తారు అన్నట్లుగా నాకు జ్ఞాపకము. అయితే ఇంకొక విషయము ఏమిటంటే ఈ మధ్య మా డిప్యూటీ ప్రధానిగారు హైదరాబాదు వచ్చినప్పుడు ఇండియాలో ఉన్న అన్ని కోర్టుల కంటే కూడా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, ఇక్కడి కోర్టులు న్యాయపాలన చాల బాగా చేస్తున్నాయి. అందరికంటే ముందుగా ఇక్కడ ఎక్కువగా డిస్పోజాఫ్ చేస్తూ ఉన్నారు అని సర్టిఫికేటు కూడా ఇవ్వడం జరిగింది.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:— చీఫ్ జస్టిస్ ఏదో ఏమో అన్నారు అని అంత సులభంగా మాట్లాడడం న్యాయం కాదు. చీఫ్ జస్టిస్‌గారు అన్న విషయాన్ని ఈ పాటి న్యాయ శాఖామాత్యులు వెర్బాటిమ్ రిపోర్టు కూడా తెప్పించుకొని ఉండవలసింది. చీఫ్ జస్టిస్ ఎక్కడ ఏ సందర్భంలో ఈ పరిపాలన గురించి ఏమి అన్నారో చెప్పగలుగుతారా? ప్రభుత్వం ఎందుకు ఇంతవరకు వారు అన్న విషయాన్ని సేకరించడానికి విఫలం అయింది?

శ్రీ ఎన్. భాస్కరరావు:— ప్రధాన న్యాయమూర్తిగారు వేరే ఎక్కడ అన్నారో నాకు తెలియదుగాని జుడీషియల్ ఆఫీసర్స్ కాన్ఫరెన్సు జరిగినప్పుడు నేను వారు ఒక సభలో కూర్చున్నప్పుడు వారు ఇప్పుడు ఉన్న జాప్యము ఇంకా తొలగించవచ్చు, మరం ఎడ్మినిస్ట్రేటివ్ డిలేస్ చేయకుండా ఉంటే ఇంకా ముందుగా చేయవచ్చు అని వారు వేరేగా అన్నారేగాని ఫలానా విషయములో అని చెప్పి నాకు అనలేదు. నేను కూడా ఆ డయాస్ మీద ఉన్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:— దీనికి నేను అబ్జక్షన్ చెబుతున్నాను. ప్రధాన

న్యాయమూర్తిగారు, సుస్పష్టంగా ప్రభుత్వం తరఫున తగిన సహాయము లేనందువల్ల, కౌంటరు సకాలములో ఫైలు చేయకపోయినందువలన అనేక డిలేస్ జరుగుతున్నాయని ఇదమిద్ధంగా సుస్పష్టంగా ప్రభుత్వానికి ఎత్తి చూపిస్తూ వార్నింగులా ఇచ్చారు. అటువంటి విషయాన్ని మంత్రిగారు వాస్తవంగా గ్రహించి తగిన చర్యలు తీసుకుంటాము అని చెప్పకుండా వారు ఏదో వేగుగా అన్నారని, లేకపోతే ఏమీ అనలేవని అలాంటి కౌంటరు ఆరోపణలు పెట్టేబదులు ప్రధాన న్యాయమూర్తిగారు ఎక్కడ ఏమి చెప్పినారు, ఏ విధంగా ప్రభుత్వము దాని నుంచి అనుభవము తీసుకోవాలి అనే విషయాన్ని మంత్రిగారు చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ :—తమరు ఏమైనా పేపరు కటింగ్స్ ఉంటే——

శ్రీ ఎన్. భాస్కరరావు :—వారి దగ్గర అలాంటి ఇన్‌ఫర్మేషను ఏమైనా ఉంటే గౌరవ సభ్యులు ఇస్తే తప్పకుండా దానిని పరిశీలనచేస్తాను. అయినా ఆర్టికల్ 233 క్రింద హైకోర్టు వారికి సూపర్ వైజరీ జూరిస్‌డిక్షన్ ఉంది, వారిని ఈ మధ్య అడిగి తెలుసుకున్నాము తమరు ప్రశ్న వేసినాక. ఎక్కడా జిల్లా జడ్జి పోస్టులు ఖాళీగా లేవు. అన్నీ నిండే ఉన్నాయి. సబ్‌కోర్టులు కూడా నిండే ఉన్నాయి. ఎక్కడా ఆషలేదు. 21 మున్సిఫ్ మేజిస్ట్రేటు పోస్టులు మాత్రము ఖాళీగా ఉన్నాయి. అయితే ఎడిషనల్ చార్జెస్ ఇచ్చారు. గౌరవ సభ్యులు అడిగేది నాకు అర్థమయింది ఇప్పుడు కౌంటరు వేయడంలో జాప్యము కారణంగా హైకోర్టులో మాత్రమే కొంత జాప్యము అయింది అని అర్థము అవుతోంది. దానికి ఇప్పుడు 12 మంది గవర్నమెంటు ప్లీడర్స్ ఉన్నారు 12 మంది అసిస్టెంటు గవర్నమెంటు ప్లీడర్స్ ఉన్నారు. పిరియాడికల్ రివ్యూస్ జరుగుతూ ఉన్నాయి. హోమ్ సెక్రటరీగారు కూర్చొని వారితో డిస్‌కస్ చేసి ఏమిచేయాలో చేస్తూ ఉన్నారు. చీఫ్ జస్టిస్‌గారి రిమార్కుల్స కూడా తెప్పించుకొని చూసి మనం ఎక్కడ లోటు చేసినామో తెలుసుకోవడం జరిగింది. ఎడిషనల్ కోర్టుస గ్రాంటు చేయడం జరిగింది. ఈ విధంగా ప్రతి ఒక దానికి ఎటెండు అవుతూనే ఉన్నారు. డిపార్టుమెంటల్‌గా ఎక్కడా జాప్యము లేదు. మనకు 7000 సీలింగు కేసులు వస్తే 4,346 కేసులు అప్పుడే డిస్‌పోజాప్ అయినాయి. నలుగురు జడ్జిలు పర్టిక్యులర్‌గా దీనికోసము కూర్చొని ఈ సీలింగు కేసులను డిస్‌పోజాప్ చేయాలని రిగ్యులర్‌గా కూర్చుంటున్నారు. అయితే 25 ఎలక్షన్ పిటిషన్స్ ఉన్నాయి. 15, 16 పిటిషన్స్ పెండింగులో ఉన్నాయి. 9 మంది జడ్జస్ ఎక్కువ దాని కోసం కూర్చుంటున్న కారణంగా జాప్యము జరగవచ్చుగాని ఎడ్మినిస్ట్రేటివ్‌గా మాత్రము కాదు కౌంటరు వేయడంలో గవర్నమెంటు మాత్రము ఎలాంటి డిలే చేయదు. డిలే ఉంటే నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా ఎటెండు అవుతాను.

శ్రీ కె. వెంకటరామయ్య (గుత్తి):—డిలేడ్ జస్టిస్ డినైడ్ జస్టిస్ అని అందరికీ తెలిసిన విషయమే. సిటీలో ముఖ్యంగా రెంట్ కంట్రోలు కేసులు పెండింగు ఉన్నాయి. రెంటు కంట్రోలు ఏక్టుక్రింద 6 నెలలో డిస్‌పోజాఫ్ చేయాలి, సమ్మరీ ట్రయల్ అని ఉంటే ఈ నాటికి కూడా 1970 కేసులు పెండింగు ఉన్నాయి.

లాండు లార్డుకి టెనెంటుకి రిలేషన్సు చాల దెబ్బ తింటున్నాయి. వీటిలో రెండు మూడు కంట్రోలు కోర్టులే ఉన్నాయి. వేల కొద్ది కేసులు ఉన్నాయి. కాబట్టి దీని విషయంలో ఎక్కువ రెంటు కంట్రోలు కోర్టులను క్రియేటు చేసి ఈ ఎరియర్స్‌ని క్లియర్ ఆఫ్ చేస్తారా ?

శ్రీ ఎన్. భాస్కరరావు :— తప్పకుండా వెంటనే చర్యలు తీసుకొని కావలసి వస్తే అదనంగా కోర్టులు శాంక్షన్ చేసి వాటిని క్లియర్ చేస్తాము.

శ్రీ సి హెచ్. పరశురామ నాయుడు :— జాప్యము అనేది ఉన్నది అందువల్ల న్యాయానికి దెబ్బ తగులుతున్నది. పబ్లిక్ కాపీలు ఆఫీసులో సరిగా ఇవ్వనందువల్ల జాప్యము జరుగుతున్నదా, లేదా ? గవర్నమెంటు కౌంటర్లు వేయడంలో కూడా జాప్యము జరుగుతోంది. తరువాత మునసబు కోర్టులు తాలూకాకు ఒక కోర్టు పెట్టారు. తాలూకాకు ఒక కోర్టు పెట్టి సెంటరులో కూర్చునే బదులు తాలూకాకు 5 ఫిర్కాలు ఉన్నాయి. ఒక సర్క్యూటు కోర్టు మాదిరిగా పెట్టి ఎక్కడ పని ఉంటే అక్కడ కూర్చుని చేసేట్లు చేసి జాప్యము తగ్గించే పని చేస్తారా ?

శ్రీ ఎన్. భాస్కరరావు :— బ్లాకు శాంక్షన్ కోర్టులు అని కొన్ని చేశాము. ఎక్కడ కేసులు ఉన్నాయో ఆ ఏరియాలో ఆ ఏరియాలో బ్లాకు శాంక్షను కోర్టులు అని శాంక్షను చేసినాము. 10 ఏరియాలలో మనం శాంక్షన్ చేశాము ఎక్కడెక్కడ ఎక్కువగా కేసులు ఉంటే అక్కడక్కడ కూర్చుని నిర్ణయం తీసుకుంటాయి. సర్క్యూట్ కోర్టులు అనేది మేము ఇంకా నిర్ణయము తీసుకోలేదు.

బి. ఆర్ముగం (వేపంజేరి) :— హరిజనులకు ఇచ్చే ఇళ్ల స్థలాలపైన వ్యవసాయ భూములపైన అనేక స్టేలు ఇస్తున్నారు. ఇవి అన్నీ కోర్టులో అనేక సంవత్సరాలు పెండింగు ఉన్నాయి. వాటికి వీరికి లీగల్ ఎయిడ్ ఇచ్చినా కోర్టుల చుట్టూ తిరిగేలా చేస్తున్నారు. అందుచేత వీటిని శీఘ్రంగా పరిష్కారం చేసే దానికి ఏదైనా చేస్తారా ?

శ్రీ ఎన్. భాస్కరరావు :— ఈ కేసులు ఎక్కడ జాప్యము ఉన్నా వెంటనే ఎటెండు అవడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. కావలసినంతమంది గవర్నమెంటు ప్లీడర్సుని అపాయింటు చేశాము. జాప్యము జరగడానికి వీలు లేదు. జరగకుండా చూడడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :— చీఫ్ జస్టిస్ ప్రభుత్వానికి హైకోర్టులో జడ్జిల సంఖ్య 9-30 a.m.
పెంచాలని గాని స్టాఫ్ పెంచాలని గాని మీకు ఏమన్నా రెకమెండేషన్ చేశారు ? దానిని ఆమోదించారా? పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ గవర్నమెంట్ ప్లీడర్సు ఏపాయింట్‌మెంట్స్ మెరిట్ బేసిస్ మీద కాకుండా పొలిటికల్ బేసిస్ మీద జరుగుతున్నవి. ఈ దృష్ట్యా కూడా పని సఫర్ అవుతున్నది అనే విషయం లోకానికి అంతా తెలిసిందే. దానిని రెక్టిఫయి చేయడానికి ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీ ఎస్. భాస్కర రావు .— ఈ పబ్లిక్ ప్రాసిక్యూటర్సు గాని గవర్నమెంట్ ప్లీడర్సు గాని జిల్లా కలెక్టర్సు, జిల్లా జడ్జిలు రికమెండ్ చేసినవే మేము అప్రూవ్ చేస్తున్నాము. అక్కడి ఆర్డర్ ఆఫ్ ప్రియారిటీ ఉంటుంది. అక్కడి మెరిట్సు, డిమెరిట్సు వ్రాస్తూ ఉంటారు. దానిని పూర్తిగా పరిశీలన చేసి

చేయడం జరుగుతుంది గాని ఇవి పొలిటికల్ ఎప్పాయింట్‌మెంట్స్ కాదు. ఇక శాశ్వత గురించిన ఫయిల్ ఏదీ నా దగ్గర లేదు. ప్రధాన న్యాయమూర్తి మాకు స్టాపు కావాలని అడిగితే మరుసటి రోజే ఇస్తున్నాము.

## Application of Act for Eradication of Bonded Labour to Agricultural Labourers

95—

*2395-E Q.— Sarvasri Ch. Vittal Reddy, Poola Subbaiah, A Laxminarayana (Miryalaguda) and K. Govinda Rao :— Will the Minister for Social Welfare be pleased to state :

(a) whether it is fact that the Act for Eradication of Bonded Labour is made applicable to the Agricultural labourers and also to those who have to render 'Vetti (compulsory labour) in the state:

(b) if so, the steps taken in the direction;

(c) whether it is also a fact that the application of this Act for eradiaation of Bonded labour to the Agricultural labourers and to those who have to render 'Vetti (compulsory labour-is resulting in unnecessary mis-under) standings , and

(d) if so, the action contemplated ?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కె వి.ఆర్.ఎస్. పద్మనాభరావు):—

ఎ) (i) వెట్టిచాకిరి విధానపు చట్టం 2వ విభాగం లోని నియమ నిబంధనలను ప్రత్యేకించి 2 (జి) విభాగానికి చెందిన వివరాలను ఉల్లంఘించి నియమించబడిన వ్యవసాయ కార్మికులకు ఈ వెట్టిచాకిరి నిర్మూలన చట్టం వర్తింపచేయబడింది పై విభాగం ప్రకారం "వెట్టిచాకిరి అనగా, ఋణగ్రస్తుడు పరపతిదారునితో కుదుర్చుకొన్న లేదా కుదుర్చుకొన్నట్లు భావించిన ఒప్పందం క్రింద నిర్బంధ లేదా పాక్షిక నిర్బంధ చాకిరి విధానం అని అర్థం". "వెట్టి" అనేది కూడా అందులో చేరివుంది. కనుక అటువంటి వారికి చట్టం వర్తింపచేయబడింది.

ఎ) (ii) అయితే, అప్పుడున్న పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని ప్రతి కేసును విడివిడిగా పరిశీలించవలసి వుంటుంది. ప్రతి వ్యవసాయ కార్మికుడు వెట్టిచాకిరి విధానం క్రింద పనిచేస్తున్నాడని భావించడానికి వీలులేదు.

బి) వెట్టిచాకిరి కార్మికులను గుర్తించి వారిని విడుదల చేయవలసిందిగా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయబడ్డాయి. అట్టి కార్మికుల నిమిత్తం అవసరమైన పునరావాస చర్యలు కూడా తీసుకోవలసిందిగా కలెక్టర్లను కోరడం జరిగింది

సి) లేదండీ.

డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

## SUPPLY OF TEXT BOOKS TO THE SCHEDULED CASTES & SCHEDULED TRIBES STUDENTS FREE OF COST

96—

1050 Q.—Sri K, Venkata Ramaiah- ; -Will the Minister for

Social Welfare be pleased to state :

(a) Whether there is any proposal to supply Text Books and note Book free of cost to all the students belonging to Scheduled Caste, Scheduled Tribes and Economically backward classes upto college level, and

(b) if not, the reasons therefor ?

(శ్రీ) కె వి.ఆర్.ఎస్. పద్మనాభ రాజు :—(ఎ), (బి) సమాధానము సభా సమక్షములో ఉంచబడింది.

Answer vide L A.Q. No.* 1050

Government are supplying all Nationalised Text Books free of cost to all Scheduled Caste, Scheduled Tribe, Backward Class students of I to X, who are boarders of Government Hostels, and also to non-boarders of Government Hostels belonging to Scheduled Castes and Scheduled Tribes. Stationary and Note Books, worth Rs. 10/- per student per annum, are also being supplied free of cost to all boarders of Government Hostels.

Government are also supplying essential text books to all Scheduled Caste students studying Engineering and Medical Courses from 1977-1978. Futher, the Medical Students belonging the Scheduled Castes, Scheduled Tribes are being paid an amonut of Rs. 300/- per student, towards purchase of Books and equipment like Instrument Box, Stethoscope, etc.

L A Q. Postponed from 9—2—1979 to 19—2—1979 for Further Supplementaries.

Sanctioning of Scholarships for IV Class Students by D.E.O.

The Minister for Social Welfare and Tribal Welfare (Sri K. V. R S. Padmanabha Raju) :—The information is placed on the Table of the House

Statement showing the Number of Scheduled Castes student studying IV Class not sanctioned scholarships during 1977—78 vide Clause (C) of L.A Q No 2286-Y (Starred) 9-40 a.m.

| Sl No. | Name of the District | | No of Students not sanctioned |
|---|---|---|---|
| 1. | Srikakulam | .. | 369 |
| 2 | Visakhapatnam | .. | — |
| 3. | East Godavari District | .. | 781 |
| 4. | West Godavari District | .. | — |
| 5. | Krishna | .. | — |
| 6. | Guntur | .. | 134 |
| 7. | Nellore | .. | — |
| 8. | Prakasam | .. | — |
| 9. | Kurnool | .. | — |
| 10. | Cuddapah | .. | — |
| 11. | Anantapur | .. | 25 |
| 12. | Chittoor | .. | — |

| | | | |
|---|---|---|---|
| 13. | Hyderabad | .. | — |
| 14. | Ranga Reddy | .. | — |
| 15. | Warangal | .. | 262 |
| 16. | Nalgonda | . | 240 |
| 17. | Khammam | .. | — |
| 18. | Mahbubnagar | .. | 52 |
| 19 | Medak | .. | — |
| 20. | Nizamabad | .. | 2 |
| 21. | Karimnagar | .. | 1061 |
| 22. | Adilabad | . | 81 |

శ్రీ బి. సమ్మయ్య :—4 వ తరగతి విద్యార్థులకు దాదాపు 3 వేల మందికి 1977-78 సంవత్సరానికి స్కాలర్ షిప్పులు రాలేదు వాళ్ళకు స్కాలర్ షిప్పులు రాకుండా ఫండ్సు లేప్స అయ్యాయి. దానికి బాధ్యులైన ఆఫీసర్ల మీద చర్య తీసుకుంటూ, ఆ విద్యార్థులకు ఇప్పటికి అయినా స్కాలర్ షిప్పులు మంజూరు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ? 4వ తరగతి విద్యార్థులకు కూడా సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటే స్కాలర్ షిప్పులు ఇవ్వడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా ?

శ్రీ కె.వి.ఆర్.ఎస్. పద్మనాభ రాజు :—ఈ ప్రశ్న రాగానే 16-8-78 న విద్యాశాఖ మంత్రితో మీటింగ్ పెట్టి డైరక్టర్సు వాళ్లు కూర్చున్నాము, ఇన్ సెన్ టివ్స్ నిమిత్తం 30 లక్షల రూపాయలు 1978-79 లో కేటాయించారు. ఇది బీదతనం ప్రాతిపదికగా లేక అక్కడ ఉన్న మెరిట్స్ ప్రాతిపదికగా ఇస్తున్నారు. 4 వ తరగతి విద్యార్థులకు ఈ 30 లక్షల రూపాయలు ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము. ఆర్డర్సు కూడా ఇష్యూ చేశాము.

శ్రీ పూల సుబ్బయ్య :—ఇటీవల మేము బి.సి కమిటీ తరపున చాలా హాస్టల్సు చూశాము. అక్కడ బి. సి. హాస్టల్సులో గానీ, గిరిజన, హరిజన హాస్టల్సులో గానీ 7 వ తరగతి, 10 వ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షకు కూర్చోవాలి. వాళ్ళకు పుస్తకాలు ఇవ్వలేదు. వాళ్ళకు రెండు, మూడు పుస్తకాలు మాత్రమే ఇచ్చారు. వాళ్ళు ఎట్లా పబ్లిక్ పరీక్షకు వెళ్లాలి, ఎట్లా పాస్ కావాలి ? మంత్రిగారు ఆలోచించి వెన్వెంటనే బెటర్ లేట్ దేన్ నెవర్ అన్నట్లుగా పుస్తకాలు సరఫరా చేయిస్తారా ?

శ్రీ కె.వి.ఆర్.ఎస్. పద్మనాభ రాజు :—వారు వేసిన ప్రశ్నతో నేను ఏకీభవిస్తున్నాను. కొన్ని స్కూల్సుకు పుస్తకాలు ప్రెస్ ఇవ్వని లోపాల వల్ల మేము ఒక నిర్ణయం తీసుకున్నాము. అప్పుడే బుక్సు ప్రింటింగ్ ప్రారంభం అయ్యాయి. మే నాటికి అన్నీ పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నాము. ప్రతి నెల మా డైరక్టర్సుతో ప్రోగ్రెస్ మీద మీటింగు జరుగుతోంది. ఈ సంవత్సరం ఆ డిఫికల్టీ ఉండదు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :—మంత్రిగారు చెప్పారు 2 వేల మంది 4వ తరగతి చదువుతున్న వారికి స్కాలర్ షిప్పులు ఇంకా మంజూరు చేయవలసి ఉందని. ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వారి దగ్గర డబ్బు లేదు. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు నుంచి ఇప్పిస్తాము అంటున్నారు. అది వచ్చే

సంవత్సరం నుంచా ? ఈ సంవత్సరం ఇవ్వవలసిన 2 వేల మందికి మీ ఫండ్సు నుంచి ఇవ్వబోతున్నారా ? ఆర్డర్సు ఇచ్చారా ?

శ్రీ కె.వి.ఆర్.ఎస్. పద్మనాభరాజు :—మొన్న ప్రశ్న వచ్చిన వెంటనే 16 వ తేదీన విద్యామంత్రి, డైరక్టర్సు, అందరం కూర్చున్నాము. ప్రస్తుతం వారి దగ్గర డబ్బు ఉంది కాబట్టి ఈ సంవత్సరం నుంచి కూడా 28 లక్షలు రూపాయలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము. ఆర్డర్సు కూడా పంపించి ఉన్నాము.

శ్రీ ఆర్.ఎమ్. మనోహర్ (అచ్చంపేట) :—ట్యూషన్ ఫీజు రియంబర్స్మెంట్ కొరకు షెడ్యూల్డు కేస్ట్సు వారికి విద్యాశాఖ వారు ఎక్స్‌పెన్స్‌మెంటు ఇవ్వాలని చెప్పి జి.ఓ. పంపించారు. కానీ సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు పంపించలేదు. ఎస్.సి. పిల్లలకు అన్యాయం జరుగుతున్నది.

మా యస్‌సి పిల్లలకు స్కూళ్ళలో ఎడ్మిషన్సు అతి కష్టం మీద దొరుకుతున్నాయి. వారు రూ. 25 ఫీజు క్రింద కట్టాలి. దాని రీఇంబర్సుమెంటు కోసం ఎడ్యుకేషన్ మంత్రిగారికి చెపితే దానికి జీ.వో ఇష్యూ చేయాలి అన్నారు. ఆ జి.ఓ సోషల్ వెల్‌ఫర్ డిపార్టుమెంటు ఇవ్వాలి. పి.ఎ.ఓ ఆఫీసు నుంచి బిల్సు రిటరన్ అవుతున్నాయి? ఎమోంట్సు లాప్స్ అవుతున్నాయి.

శ్రీ కె.వి ఆర్.యస్. పద్మనాభరాజు:—లాప్సు అవుతున్నాయని, యస్‌సి పిల్లలకు ఎడ్మిషన్సు దొరకడం లేదన్నది యథార్థమైన విషయము కాదు.

L.A.Q. No. 60-2291 L-Postponed from 14-2-1979 to 19-2-79 for further Supplementaries.

## APPOINTMENT OF RAGHAVIAH COMMITTEE TO EXAMINE THE CONDITIONS OF TRIBALS.

శ్రీ కె.వి.ఆర్.యస్. పద్మనాభరాజు :—దీని వివరణ 14-2-1979 వ తేదీన సభాసమక్షములో ఉంచబడింది.

శ్రీ బి.మచ్చీందర్ రావు :— యస్‌సి లకు స్కాలర్‌షిప్పు విషయంలో......

మిస్టరు స్పీకరు —ఇది వరకు మనము అనుకున్న ప్రకారం ప్రశ్నల పీరియడ్ అయిపోగానే తరువాత అయిటము తీసునే వారం. ఇది ఇంపార్టెంటు క్వశ్చన్ అని చదవమన్నారని చదివిస్తే దానిని ఒక సప్లమెంటరీ ఎలా చేస్తే ఇంకా, అలా ఎలాగ? ఇది ముఖ్యమైనదే, యస్‌సి సభ్యులు 50 మంది ఉన్నారు. వారు నిజంగా ఆతుర్రత పడుతూ ఉంటారు. కాని మనము చూసుకోవాలి కద్దా! 9-50 a.m.

శ్రీ గౌతు లచ్చన్న (సోంపేట):— ఇప్పుడు గౌరవ సభ్యులు ఆందోళన పడుతున్నారు. స్కాలర్‌షిప్పు దగ్గర ఏదో ప్రాబ్లమ్ గురించి క్లారిఫై [illegible] తున్నారు.

మిస్టర్ స్పీకర్ :—వారు కనుక అర్థగంట చర్చకు నోటీసు ఇస్తే ఎడ్మిట్ చేస్తాను. దాని మీద చర్చించుకోవచ్చు.

Sri B. Machinder Rao :—I have already given a notice....

Mr. Speaker :—Then it will come up....

శ్రీ బి. సమ్మయ్య:—ట్రైబల్ వెల్‌ఫేర్ గురించి వేసిన ప్రశ్న పోయినసారి లచ్చన్నగారు కూడా అడిగారు.

మిస్టర్ స్పీకర్ :—అర్థగంట చర్చకు నోటీసు ఇస్తే దాని మీద ఎడ్మిట్ చేస్తే అన్నీ కూలంకషంగా చర్చించుకోవచ్చు. దానికి అవకాశం ఉంటుంది.

L.A.Q No. 24-* 1642 Postponed From 9-2-1979 To 19-2-1979 For Futher Supplementaries

Providing Of Housing and Road Facilities To Fishermen in Coastal Area Of Srikakulam

Sri G. Ramaswamy.—The information is placed on the table of the House.

Statement Vide L A.Q. No. 1642 (Starred)

Construction of Pucca Houses which can withstand natural calamities such as cyclones, fire accidents is not under the consideration with the department of Fisheries. Fisheries Department and the Andhra Pradesh Fisheries Corporation at present are concentrating on technical aspects such as providing craft and tackle to traditional fishermen at subsidised cost, establishment of cold storage and ice-plants, construction of fishing Harbours Providing transport facilities, training facilities etc.. As the funds available with the Fisheries Department are not adequate to look after the Welfare measures of fishermen such as provision of houses etc, the Social Welfare and Housing Departments have been requested to give priority for housing to fisherment wherever necessary under the proposed massive programme for relief to weaker sections.

Regarding providing Road facilities, it is proposed to strengthen the existing road between Nowpada-Kaviti road point to Devunalthada (a dsitance of 2 K.Ms.) and formation of a new road from Devunalthada to Bhavanapadu (a distance of 3 K.Ms.). The expenditure involved on this work will be met from the State funds only. By formation of this road, three fishing villages, viz. Althada, Bhavanapadu and Vadakothuru will be benefitted. Besides, this will form an approach road to the fishing harbour at Bhavanapadu sanctioned by the Government of India under the Centrally sponsored scheme.

In addition to this, the Zilla Parishad, Srikakulam District proposed to take up under normal plan 14 road works at an estimated cost of Rs. 12,55,000/— and one Bridge work at an ertimated cost of Rs. 1,30,000/—. The details of the proposed works are furnished in the statement enclosed.

| Name of the Scheme | Sl. No. | Name of the road works | Estimated cost. |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 1. Rural roads. maintenance grant | 1. | S/Rl. Srikakulam Municipality limits to Pukkalapeta via Kallepalli 1st reach | 1,00,000/— |
| | 2. | do 2nd reach | 1,00,000/— |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| | 3. | S/R. Murapaka to Kesavarayuni-palem, 0/0 to 2/6 | 70,000/— |
| | 4. | S/R. to Etcherla Koyyam road 3/0 to 2/8 | 1,00,000/— |
A. –(*a*) & (*b*) : There is no scheme of proceesing parboiled rice as such. But there is a Regional Extension Service Centre for modern rice milling onpsored and financed by Government of India Parboiling of rice falls under modernisation of rice mills It is an extension scheme where all techinical assitance and guidance is given for medernisation of rice mills. The Gov. rnm nt of India are giving a premimium of Rs 5 per quintal of parboiled rice procured by them to encourage parboiling.

VICTIMISATION OF EMPLOYEES OF A.P. FISHERIES CORPORATION.

120 –

2577 Q. –*Sri K. Govinda Rao*.-Will the Minister for Fisheries be pleased to state .

(*a*) whether victimisation of employees of the Andhra Pradesh Fisheries corporation, Visakhapatnam has been started consequent to the formation of workers union at Visakhapatnam ;

(b) whether the services of any of the empoyees have been terminated , and

(c) if so,the number of employees whose services have been terminated, and the reasons there for ?

A (a) There has been no victimisation consequent on the formation of the union by the workers.

(*b*) Yes, Sir.

(*c*) Only the services of one Sri K. Seshidharan was terminated with effect from 1-7-78, Sri Seshidharan was app inted in Andhra Pradesh Fisheries Corporation on daily wages basis He was to und irregular in attendance since May 78 He left duty withoutany leave, application from 2-7-78 He turned up in the factory again on 15-7-78 His explanation was called for, for his unauthoris.dabs nce and he explained that he was ill and hence could not submit any leave ap lication which was found not satisfactory. He has also failed to furfurnish E S. I. medical certificate.His services were, therefore,. terminated with effect from 1-7-78.

## MATTERS UNDER RULE 329 :

(1) Holding a meeting of Sarpanches of Venkatagiri Panchayati Samithi without the knowledge of the presiding M. L. A.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— అధ్యక్షా, ఈ రూల్ 329 కి సంబంధించి కొన్ని డాక్యుమెంటరీ ఎవిడెన్స్, కొన్ని పత్రాలు సభకు అందజేస్తున్నాను. సభ్యులు చదువుకోవడానికి వీలుగా యిచ్చి ఆనర్బుల్ మినిస్టర్ గారికి పంపమని కోరుతున్నాను.

(ఆ పత్రాలు స్పీకర్ గారికి పంపించిరి.)

9-50 a. m.

దురదృష్టకరమైన సంఘటన కేవలం నా మీద కసి సాధించాలనే ఉద్దేశ్యంతో ఒక మంత్రిగారు ఒక జి. ఓ. ను వాయిలేట్ చేసిన సందర్భం. మీ ముందుకు వీలులేని పరిస్థితిలో గత్యంతరం లేక తీసుకువస్తున్నాను. పంచాయతీ రాజ్ కు సంబంధించి ఒక జి. ఓ. వున్నది. స్థానిక శాసన సభ్యుడు సమితిని ప్రిసైడ్ చేయాలని జి. ఓ. ఆ బి. డి. ఓ. ఆ లోకల్ ఎమ్. ఎల్. ఎ. ను కన్సల్ట్ చేసి డేట్ ఫిక్స్ చేసి మీటింగ్ కాల్ ఫర్ చేయాలి. నేను నెల నెల వెంకటగిరి పంచాయితి సమితి మీటింగ్ ఫస్ట్ వీక్ లో ఖచ్చితంగా పెట్టడం జరిగింది. ఆ పెట్టినప్పుడు బి. డి. ఓ. ఒక కాపీని ఆ జిల్లాలో యిన్ చార్జ్ రెవెన్యూ మినిస్టర్ గారికి పంపడం జరుగుతూ వున్నది. ఎప్పుడూ ఏ సమావేశానికి కూడా రాలేదు. ఒక్క సమావేశానికి కూడ రాలేదు. దురదృష్టవశాత్తు శాసనసభ ప్రారంభం అయింది. ప్రారంభం అయిన తరువాత 16వ తేదీనాడు బడ్జెట్ ప్రెజెంటేషన్ అయింది. బడ్జెట్ ప్రెజెంటేషన్ అయిన తరువాత శాసనసభ కూడ 48 గంటలు సెలవు యిస్తుంది. ఆ బడ్జెట్ యింట్లో తయారై యిక్కడికి వచ్చి ఉపన్యాసం యివ్వడానికి 48 గంటలు ప్రతి సభ్యుడికి కేటాయిస్తున్నది. ఆ 48 గంటలలో నెల్లూరు జిల్లా పరిషత్ 5, 6 నెలలుగా జరగకుండా ఉన్నటువంటి అడ్వయిజరీ కమిటీ మీటింగ్ 17 వ తేదీ ఉదయం పిలిచారు 17 వ తేదీ సాయంత్రం నా కొంప మీద వెంకటగిరి పంచాయితి సమితి మీద దాడి అంటే నేను ఏ సమితికి అయితే ప్రిసైడ్ చేస్తున్నానో ఆ సమితి మీద దాడి 18 వ తేదీ ఉదయం నా స్వగ్రామంలో కోట గ్రామంలో ఉన్నటువంటి కోటసమితి కార్యాలయంమీద దాడి ఇది ఒక పొలిటికల్ కాన్స్పిరసీ. ఒక వ్యక్తిని, ఒక ప్రజా ప్రతినిధిని హతమార్చడానికి వేసిన ఎత్తుగడ అని కొన్ని సంఘటనలతో ఋజువు చేయడానికి సిద్ధంగా వున్నాను 10 వ తేదీన రెవెన్యూ మంత్రిగారు జిల్లా కలెక్టరుకు ఆదేశం యిచ్చారు. వెంకటగిరి సమితి మీటింగ్ అని బహుశ కలెక్టరుకు అర్థంకాలేదు రెవెన్యూమంత్రికి అర్థంకాలేదు. ప్రోగ్రామ్ లో పంచాయతి సమితి మీటింగ్ అన్నారు. సమితి మెంబర్స్ ఎక్కడ ఉన్నారు. సర్ పంచ్ ల మీటింగ్ అనాల్సింది. బి.డి.ఓ. కూడ సమితి మీటింగ్ అని నోటీసు పంపించారు. అదే విధంగా రెవెన్యూమంత్రిగారి ప్రోగ్రామ్ కూడ జిల్లా కలెక్టరుకు కమ్యూనికేట్ చేస్తూ "attend Panchayati Sa ithi meeting at Venkatagiri, attend Panchayati Samithi meeting at Kota" అని యీ విధంగా కమ్యూనికేట్ చేయడం జరిగింది. బి. డి. ఓ. కు సెర్కిట్ యిచ్చారు. బహుశః రెవెన్యూ మంత్రిగారు కలెక్టరుకు సెర్కిట్ యిచ్చి ఉండవచ్చు. ఇన్ టర్న

ఆయన లెటర్ యిచ్చారు. 10 వ తేదీనాడు ఒక టెలిగ్రామ్ యిచ్చారు. వెంకటగిరి బి.డి.ఒ కు ఫస్ట్‌వీక్‌లోనే సర్‌పంచ్‌ల మీటింగ్ జరుపుకొని ఉన్నాము. శాసనసభ సమావేశాలు ప్రారంభంకాక ముందు. లెటర్ యిచ్చినట్లు ఆ రిఫరెన్స్‌లో కూడ వున్నది. ఆ నోటీసులో కూడ బి డి ఒ. కనబరచారు. జిల్లా కలెక్టరుగారు ఒక టెలిగ్రామ్ యివ్వడం, వెంటనే డి ఒ లెటర్ ఆరోజే వ్రాయడం, బి.డి.ఒ. గారు భయపడిపోయి సర్‌పంచ్‌ల మీటింగ్ కాల్ ఫర్ చేస్తూ వారు నోటీసులు యిష్యూ చేశారు. నాకు నాలెడ్జి లేదు. జి ఒ. ప్రకారం నాతో సలహా పడాలి ప్రతి నెల సక్రమంగా జరుగుతూ వున్నది. మీటింగ్ పెడుతున్నాము. నాతో సలహా పడకుండా నోటీసులు యివ్వడం జరిగింది. వెంకటగిరి నుంచి ఒక సర్‌పంచ్ నాకు ట్రంక్ కాల్ చేశారు. మీ నాలెడ్జ్ లేకుండానే యిక్కడ నోటీసులు ఇవ్వడం జరిగింది. 12 వ తేదీ నాడు బహుశః కలెక్టరు ఆ బి. డి. ఒ. కు చెప్పి వుంటారు. 14 వ తేదీ రాత్రి నాకు ట్రంక్ కాల్ చేశారు. బి.డి ఒ. 17వ తేదీ నాడు మేము సర్‌పంచ్‌ల మీటింగ్ పెడుతున్నాము, రెవెన్యూ మంత్రిగారు కలెక్టరుగారు వస్తున్నారు కలెక్టరుగారు ఆదేశిస్తే పెడుతున్నామని చెప్పినారు. ఇది యిన్‌వాలిడ్. ఆ మీటింగ్ పెట్టడానికి వీలు లేదు అని కలెక్టరుకు చెప్పండి. జి.ఒ. ప్రకారంగా నాతో సలహా పడాలి. ప్రిసైడింగ్ ఎమ్.ఎల్ ఎ. తో సలహా పడి ఆ డేట్ కుదుర్చుకోవాలి మన నెల నెలా సక్రమంగా మీటింగ్ పెడుతూ రెవెన్యూ మంత్రిగారికి కూడ కాపీ పంపిస్తే ఆయన ఎప్పుడూ పార్టిసిపేట్ చేయలేదు. అందువల్ల ఈ మీటింగ్ చెల్లదు. ఇన్‌వాలిడ్ మీటింగ్ కాబట్టి ఎటెండ్ కాను. కలెక్టరుగారికి చెప్పండి అని చెప్పాను. రిజిష్టర్ పోస్ట్‌లో 16 వ తేదీ నాకు నోటీసు అందింది 17 వ తేదీ మీటింగ్ బహుశః మంత్రిగారి ఉద్దేశ్యం ఒకటి అయి ఉంటుంది. నేను ఒక్క రోజు కూడ శాసనసభా సమావేశాలలో ఈ 7 సంవత్సరాలలో గైర్ హాజరు కాలేదు. అందువల్ల శాసనసభను వదలిపెట్టి రాడు. కాబట్టి ఆ రాజ్యం అంతా మనమే ఏలవచ్చునని, కలెక్టరును, 40 మంది డిస్ట్రిక్టు ఆఫీసర్స్‌ను కారులోకి ఎక్కించుకొని పోయి రాజ్యాన్నంతా కబళించాలని, రాబోయే సమితి ఎలక్షన్స్‌లో దీనినంతా ఎడ్వాంటేజ్ తీసుకొని ఏలాలనే ఉద్దేశ్యంతో సమితి ఎలక్షన్స్ నెల చిల్లర ఉంటే యిప్పుడు ఏమిటి? నాన్ అఫిషియల్స్‌చేత పట్టాలు పంపకాలు ఆఫీసర్స్ పంచితే ఏమి? ఎమ్ ఎల్ ఎ లు కష్టపడి, అర్జీలు యిచ్చి తిరిగి పట్టాలు వచ్చేటట్లు ఏర్పాటు చేస్తే సొమ్ము ఒకడిది సోకొకడిది అని ఎవరో వచ్చి పట్టాలు పంచుతూ ఉంటే యిది న్యాయమేనని అంటారా అని అడుగుతున్నాను. Clear case of violation of G.O. అని మనవి చేస్తున్నాను వెంకటగిరి పోవడం జరిగింది. ఈ టీమ్ మొత్తము 40 మంది దాడి చేశారు వెంకటగిరి కోట మీద, ఆ బురుజు మీద. ఆ రాజ్యాన్ని పట్టుకోవాలని. రెవెన్యూమంత్రి కలెక్టరుగారు, 40 మంది ఆఫీసర్స్. సర్‌పంచ్‌లు ప్రొటెస్ట్ చేశారు. 5 మంది సర్‌పంచ్‌లు హాజరైనారు. సిగ్గు చేటు అని మనవి చేస్తున్నాను ఇది న్యాయమేనా? లోకల్ ఎమ్.ఎల్.ఎ.లను విస్మరించి ఇక్కడ జరుపుకోవడం అని సర్‌పంచ్‌లు అందరు అబ్‌స్టెయిన్ అయినారు. 5 మందితో

జరుపుకొని వచ్చినారు. సిగ్గుచేటు అదే రెవ్యూ మీటింగ్ అని పెట్టుకొని ఆఫీసర్లను పెట్టుకొని సమీక్ష చేసుకొని ఉంటే కాదనడానికి వీలు లేదు నేను మాట్లాడడానికి వీలు లేదు ప్రజలు పిలిస్తే నా నియోజకవర్గంలో స్వేచ్ఛగా తిరిగి ఏమైనా చేసుకొన్నా నేను కాదనడానికి లేదు మీరు ఒక హక్కును ప్రసాదించారు. ఇది ప్రివిలేజ్ యిస్యూ. నా హక్కులకు భంగం కలిగిందని చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ఆ జి.ఓ. ప్రకారంగా నాకు హక్కు ప్రసాదించారు. లోకల్ ఎమ్.ఎల్.ఎ గా ఈసభలో ఒక సభ్యుడిగా అక్కడ ప్రిసైడ్ చేసే హక్కును నాకు కల్పించినారు ఆ జి. ఓ. ప్రకారం హక్కును జనార్ధనరెడ్డిగారు తొలగించినారు. ఈ హక్కుల తీర్మానం ఎందుకు పెట్టలేదు. అంటే ఈ పార్టీకి చెందిన వ్యక్తి ఒక మంత్రిగా అర్థం చేసుకుంటాడు. ఒకసారి అయినా అవకాశం యిచ్చి చూస్తాము అని పెట్టలేదు. నిజంగా నా హక్కులకు భంగం కలిగింది. నాకు ఉన్న హక్కును తుడిచి అవతల పారేసి తనే హై హాండెడ్ గా డిక్టటోరియల్ గా తానే ఒక నియంతగా వ్యవహరిస్తూ అక్కడ రాజ్యాన్ని పరిపాలించాలని, రాజ్య విస్తరణ కాంక్షతో వ్యవహరిస్తున్నాడు అని మనవిచేస్తున్నాను. సెక్టర్లు డే కోటకు వచ్చారు అక్కడ సర్పంచ్ లు ఒక్కటే అడిగారు. నువ్వు వెంకటగిరికి పోతే శ్రీనివాసుల్ రెడ్డిని ప్రిసైడ్ చేయనియ్యలేదు. ఆయనకు యింటిమేషన్ లేకుండా పెట్టావు. కనీసం కోటలో నీ శిష్యుడు ప్రకాశరావు, హరిజన ఎమ్.ఎల్.ఎ. ఇక్కడ అయినా ఆయన ప్రిసైడ్ చేయాలి. లేకుంటే ప్రొసీడింగ్స్ స్టాల్ చేస్తామని చెప్పారు. నో, ప్రిసైడ్ చేయడానికి వీలులేదు. ఇక్కడ మొత్తం నేనే చూసుకోవలసి వుంది కాని ప్రిసైడ్ చేసే ప్రశ్నలేదు అన్నారు. ఎందుకు లేదు అని అడిగారు. అది నా స్వంత ఊరికి సంబంధించి, నా కాన్ స్టిట్యూయన్సిలో ఆ సమితి వున్నది. ఆ మీటింగ్ లో అడిగారు. ఆయనకు ప్రిసైడ్ చేసే అవకాశం యివ్వక పోతే మేము ప్రొసీడింగ్ స్టాల్ చేస్తాము. అన్నారు ఆయన యివ్వను అన్నారు. వెంటనే అందరు కూడ ప్రొసీడింగ్స్ స్టాల్ చేశారు. ఒక యించ్ కూడ ఈ రెవెన్యూ మినిస్టర్ గారు మూవ్ కాలేక పోయాడు. ఎబ్ రప్టుగా ఆ సమావేశాన్ని క్లోజ్ చేసి అంతులేకుండా వెళ్ళిపోయే పరిస్థితి వచ్చింది. ప్రజలను కావని కేవలం నియంతగా ఏలాలంటే అటువంటి పరిస్థితి వస్తుందని ఖచ్చితంగా హెచ్చరిక చేయక తప్పడం లేదు. నెల్లూరు జిల్లాలో 5 వేల అర్జీలు, డిఫరెంట్ డిపార్టుమెంట్స్ లో పని జరగకుండా పెండింగ్ ఉన్నాయి. కారణం ఒక్కటే చెపుతాను. ఈ రెవెన్యూ మినిస్టర్ గారి అన్న పద్మనాభ రెడ్డిగారు ఫోన్ ఎత్తుకొని రమ్మంటేనే అధికారులు వస్తున్నారు. నేను అర్జీ వ్రాసినా కంప్లయింట్ వ్రాసినా దిక్కులేని పరిస్థితి ఏర్పడింది. గూడూరు తాసిల్దారు పద్మనాభ రెడ్డికి తాబేదారు అయిపోయి యింకొక్కరు పిలిస్తే పోవడానికి వీలు లేనటువంటి పరిస్థితి వచ్చినది. ఇది చీఫ్ మినిస్టర్ గారికి కూడ పర్సనల్ గా లెటర్ వ్రాశాను. ఏమని అంటే—ఈయన ఒక జి.ఓ.ను వాయిలేట్ చేస్తూ వెంకటగిరికి పోతున్నాడు. మీరు ఆయనను నిరోధించండి. న్యాయం కారు అని చెప్పండి అని వ్రాశాను. ఆయన కూడ మందలించలేకపోయారు.

విధిలేని పరిస్థితిలో తమ దృష్టికి తీసుకువస్తున్నాను. మీ అయినా వారు హక్కును కాపాడండి నెల్లూరు జిల్లాలో డెమొక్రసి ఉన్నదని అనిపించండి అని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— అధ్యక్షా, గౌరవనీయులైన రెవెన్యూ శాఖామాత్యులు గారు నెల్లూరు జిల్లా వెంకటగిరిని సందర్శిస్తున్న సందర్భంగా నెల్లూరు జిల్లాలో వెంకటగిరి సమితి సర్‌పంచ్‌లు శాసనసభ్యులు, శాసన పరిషత్ సభ్యులు, లోకసభ సభ్యులు, అభివృద్ధి కార్యక్రమాలలో సంబంధం గల తదితర జిల్లా అధికారులతో ఒక ప్రత్యేక సమావేశాన్ని 17–2–79 న సాయంత్రం నాలుగు గంటలకు ఏర్పాటుచేయాలని నెల్లూరు జిల్లా కలెక్టరుగారి ఆదేశానుసారం వెంకటగిరి పంచాయితీ సమితి ప్రత్యేకాధికారి బ్లాక్ అభివృద్ధి అధికారి ప్రతిపాదించారు ఈ సమావేశం పనికి ఆహారం తదితర కార్యక్రమాలలో సాధించిన ప్రగతిని నిర్ధారించే నిమిత్తం కేవలం లాంఛన ప్రాయమైన చర్చలకోసం ఉద్దేశించబడినది. ఈ సమావేశం 18-6-78 తేదీగల పంచాయితీరాజ్ శాఖ ఎమ్.ఎస్.నం 658 జి. ఒ. లోని నిబంధనల క్రింద ఏర్పాటు అయింది కాదు కనుక సదరు సమావేశం క్రమబద్ధంగా అధ్యక్షత వహించే సభ్యుని అధ్యక్షతన జరిగే సాధారణ సమావేశం వంటిదికాదు అందుచేత పై సమావేశానికి వెంకటగిరి పంచాయితి సమితి అధ్యక్షునిచే ఒక తేదీ నిర్ణయించబడాలన్న ప్రశ్నగాని ఈ విషయంలో అతని సంప్రదింపులు జరపాలన్న ప్రశ్నగాని ఉత్పన్నం కాదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— అధ్యక్షా, ఒక జి. ఒ. కు ప్రాణం ఉండగా ఆ జి. ఒ. ను అన్వయించకుండా వేరే మీటింగు పెట్టుకున్నాము వెంకటగిరిలో అంటే అర్థం వున్నదా ? లోకల్ ఎమ్.ఎల్.ఎ. సర్‌పంచ్‌ల మీటింగ్ ప్రిసైడ్ చేయాలని వున్నది లోకల్ ఎమ్.ఎల్.ఎ.లతో సలహా పడకుండా ఆ జి. ఒ. ను ప్రక్కకు పెట్టి వేరే మీటింగ్‌గా ఆ సర్‌పంచ్‌లను పిలిచి యింకో జిల్లా శాసనసభ్యులందరిని నా నెత్తికి పిలిచితే ఏమి న్యాయం వున్నది? కేవలం యిది రాజకీయ కక్షతో కాదంటారా? ఆ జి. ఒ ను తుడిచి అవతల పారేయండి. కాన్సిల్ చేయండి తరువాత వెంకటగిరికి పోయి మీటింగ్ పెట్టకోండి ఏమైనా చేసుకోండి. ప్రభుత్వంలో ఉన్నటువంటి మనిషి ఒక జి.ఒ.ను వాయిలేట్ చేస్తూ ఉంటే బాగారెడ్డి గారి విద్యుక్త ధర్మం. కాబినెట్ కొలీగ్‌ను సపోర్టు చేయాలి జాయింట్ రెస్పాన్సిబిలిటి అది. పైగా ఆయనకు ఢిల్లీలో పలుకుబడి ఉన్నదని చాలమందికి భయంవున్నది ఒక మంత్రి పోర్టుఫోలియోలో ఎంటర్ అయి, మంత్రి బాగారెడ్డి గారి పోర్టుఫోలియోలో ఎంటర్ అయి ఈయన ఈ ఆర్డర్ చేసినారు. ఈరుపాళ్లు, పరిగొండ పంచాయితి బైఫర్‌కేట్ చేశారు. కలెక్టరు లా డిపార్టుమెంట్ లేదు అన్నదానిని ఆయన ఫైల్ చూపించుకొని బాగారెడ్డి గారికి నచ్చకపోతే ఆయనే ఆర్డర్స్ పాస్‌చేశారు ప్లీజ్ బైఫర్‌కేట్ అని. ఆయన బాగా రెడ్డిగారి పోర్టుఫోలియోలోనే ఎంక్రోచ్ చేస్తే ఏమి చేయలేనప్పుడు నాకేమి రక్షణ కల్పించగిలరు బాగారెడ్డిగారు. ఇంతకన్న ఏమి చెప్పలేను. ఇంతటితో శెలవు తీసుకుంటున్నాను.

Sri P. Sundaraiah:—We want the meeting notice to be placed on the Table of the House, or you please read it.

Mr. Speaker:—I will read for your information.

"పంచాయితి సమితి కార్యాలయం, వెంకటగిరి సర్‌పంచ్‌ల ప్రత్యేక సమావేశం. 10-2-70.

విషయం: పంచాయితి సమితి వెంకటగిరి సర్‌పంచ్‌ల ప్రత్యేక సమావేశము. 17-2-79 గురించి.

సూచిక: 1. నెల్లూరు జిల్లా కలెక్టరువారి టెలిగ్రామ్ 10-2-79

2 జిల్లా కలెక్టరు వారి డి. ఒ. ఆర్‌ సి.సి. సి. ఎస్. సి.ఎస్.సి మిస్. 79. తేది 10-2-79.

గౌరవనీయులైన రెవిన్యూ శాఖా మాత్యులు శ్రీ నేదురుమల్లి జనార్ధన రెడ్డి గారు 17-2-79వ తేదీ సాయంత్రం 4 గం.లకు వెంకటగిరి పంచాయతీ సమితి కార్యాలయమునందు ఏర్పాటు చేయబడు సర్‌పంచుల ప్రత్యేక సమావేశం నందు పాల్గొందురు. కావున యావన్మంది పంచాయతి సర్‌పంచులు యీ 10.00 a.m సమావేశమునకు హాజరు కావలసినదిగా కోరడమైనది.

సం. డి. బలరామయ్య,
(మండల వికాస అధికారి)"

ఇది 10-2-79 వ తేదీన యిచ్చినటువంటిది.

శ్రీ పి. సుందరయ్య:—అధ్యక్షా, మీరు చదివిన దాని ప్రకారం గ్రామ సర్‌పంచుల ప్రత్యేక సమావేశాన్ని అక్కడ వున్న శాసనసభ్యునికి ప్రిసైడింగ్ ఆఫీసర్ కు—సంబంధం లేకుండా బి.డి.ఒ. గాని, కలెక్టరుగాని ఎవరయినా సరే—ఆ విధంగా వేయవచ్చునా? అట్లా పిలిచే సాంప్రదాయం వుందా? ఏ ఆర్డరు క్రింద వారు ఆ విధంగా పిలుస్తున్నారు? ఏ జి. ఒ. క్రింద, ఏ పాలిసీ ప్రకారం వారు ఆ విధంగా పిలుస్తున్నారో అందులో చెప్పలేదు. శాసనసభ్యునికి సంబంధం లేకుండా ప్రత్యేక సమావేశాన్ని పిలవవలసిన అవసరం అక్కడ ఏమి వచ్చిందో? జిల్లాపరిషత్తు మీటింగ్సుకు గాని, సమితి మీటింగ్సుకుగాని—ఇంతవరకుమొందు శ్రీ వాసుల్ రెడ్డిగారు చెప్పినట్లుగా—దీనికి హాజరుకాని మంత్రి, ప్రత్యేకంగా యీ వెంకటగిరి సమితికి అత్యావసరంగా, టెలిగ్రామ్సుపై, టెలిగ్రామ్సు యిచ్చి ఎందుకు వేయవలసి వచ్చింది? ప్రజలకు నష్టం వచ్చే విధంగా, శాసనసభ్యుని గౌరవానికి భంగం కలిగే విధంగా ఎందుకని యీ విధంగా చేయవలసి వచ్చింది? దానికి ఆ మంత్రిగారి సమాధానం ఏమిటి? రెండవది—మీ దృష్టికి, శాసనసభ దృష్టికి ఒక విషయం తీసుకురాదలచుకున్నాను. జనార్ధనరెడ్డిగారిపై శ్రీ నిజాముద్దీన్ రెడ్డిగారు పదే పదే ఆరోపణలు చేస్తున్నారు ఆ ఆరోపణలు చేస్తున్నప్పుడు ఆ మంత్రిగారు యిక్కడ వుండడం లేదు, ముఖ్యమైన 329 క్రింద వచ్చినప్పుడు, ఆయనపై

ఆరోపణలు వచ్చినప్పుడు, బాగా రెడ్డిగారు చూస్తారు లేక ముఖ్యమంత్రిగారు చూసుకుంటారు అవి గాక, వారి బాధ్యతయిందులో ఏమిటి ? తనపై నేరారోపణ వస్తున్నప్పుడు ఆయన యిక్కడ వుండి సమాధానం చెప్పకుండా మొహం తప్పించి...

మిస్టర్ స్పీకర్ :—అక్కడ (కౌన్సిల్ లో) ప్రశ్నలు వున్నాయి, సమాధానం చెబుతున్నారు.

శ్రీ పి. సుందరయ్య :—329 పెట్టినప్పుడు, ఎడ్జర్న్‌మెంట్ మోషన్ పెట్టినప్పుడు, అది శాసనసభ ముందుకు వచ్చినప్పుడు—నాకు యింకొకచోట పని వున్నదని మంత్రిగారు—

మిస్టర్ స్పీకర్ :—ఆయన కన్‌సర్న్‌డ్ శాఖ కాదు యిది. ఆయనపై ఆరోపణలు వుండవచ్చు, జవాబు చెప్పవలసింది మాత్రం ఆ మంత్రిగారు కాదు.

శ్రీ పి. సుందరయ్య :—ఈ సమస్య జనార్ధనరెడ్డిగారికి సంబంధించినది. ఆయనపై నేరారోపణ చేస్తున్నారు కాబట్టి, ఆయన—రేపు ఉదయం 10-30 కు తీసుకోండి, లేక గం 11-00 లకు తీసుకోండి, లేక రేపు ఉదయం తీసుకోండి అని కోరి సభ్యునికి జవాబు చెప్పవలసింది, అంతేగాని, ఒక మంత్రిపై 329 క్రింద నేరారోపణ వచ్చినప్పుడు, ఆయన లేకుండా ఇంకొకరు చెప్పడం—ఇది సరియైన పద్ధతి కాదు.

మిస్టర్ స్పీకర్ :—మీకు మనవి జేసేదేమంటే—వారు యిక్కడ ఉండక పోవడానికి కారణం, నాకు తెలిసినంతవరకు, అక్కడ ప్రశ్నలు వున్నాయి. వారు వాటికి అక్కడ సమాధానాలు ఇవ్వవలసి వుంది కాబట్టి.. ....

శ్రీ పి. సుందరయ్య :—నాపై నేరారోపణలు ఉన్నాయి కాబట్టి నేను లేకపోతే, యీ చర్చలో నాకు న్యాయం జరగదు. దయచేసి దీనిని 11-30 గం.లకు తీసుకోండి, లేక రేపు ఉదయం తీసుకోండి. అని వారు చెప్పవచ్చుగాని పరస్పర ఆరోపణలు చాలా రోజులుగా జరుగుతున్నవి కాబట్టి ....వారు దీనిని శుక్రవారం ఇచ్చి వుంటారు. .వారు దీనిపై తాము వుండే సమయానికి వాయిదా వేయమని అడిగి ఉంటే బాగుండేది. ఏ పార్టీకి చెందిన వారయినప్పటికి, వారు పదవసారి తెచ్చారు యిటువంటి ఆరోపణ కాబట్టి ...

మిస్టర్ స్పీకర్ :—కన్‌సర్న్‌డ్ మినిష్టర్‌ను గాక, ఆయన్ని కూడా వుండమని నేనెట్లా అడగగలను ?.... ..

శ్రీ పి. సుందరయ్య :—అడగవలసి వుంటుంది. లేకపోతే శాసనసభను గౌరవించినట్లు కాదు. ఈ రూల్స్ అఫ్ ప్రొసీజర్ ఒక పని సౌలభ్యం కొరకు...

మిస్టర్ స్పీకర్ :—తమరే ఆలోచించండి. ఒక శాఖకు సంబంధించి 329 క్రింద యిచ్చినప్పుడు ఆ కన్‌సర్న్‌డ్ మంత్రిగారిని వుండమని నేను అడగగలను. ఇంకొకరిని కూడా వుండమని ఆదేశించే హక్కు నాకు లేదు—

శ్రీ పి. సుందరయ్య :—ఆదేశించే హక్కు లేకపోవచ్చు, అడిగే హక్కు డైరెక్టు చేసే హక్కు లేదా ? ఈ రకంగా అయితే మంత్రివర్గం, శాసన సభ యొక్క గౌరవాన్ని మీరు కాపాడగలరా ? మనకు ఒక రూలు వుంది. ఎవరైనా శాసనసభ్యులు కాని ఎం.పి.పై ఇటువంటి ఆరోపణలు వస్తే, వాటిని ముందుగా స్పీకర్‌గారి అనుమతి తీసుకుని చేయవలసి వుంటుంది అని. ఇక్కడ ఒక మంత్రిగారిపైన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నాడు, ఆయన పార్టీకి చెందిన శాసనసభ్యుడినే అగౌరవపరుస్తున్నాడు, నిర్లక్ష్యం చేస్తున్నాడు, తానే సర్వాధికారిగా ప్రవర్తిస్తున్నాడు అని ఆరోపణ వచ్చినప్పుడు—ఆయనకు సమాధానం చెప్పుకునే హక్కు వుంటుంది.

మిష్టర్ స్పీకర్ :—అది వారి రెస్పాన్సిబిలిటీ, నాది కాదు.

శ్రీ పి. సుందరయ్య :—అంటే ఇర్రెస్పాన్సిబుల్‌గా చేస్తున్నారనా ?

మిష్టర్ స్పీకర్ :—అది కాదు.

శ్రీ పి. సుందరయ్య :— ఆయన పార్టీకి చెందిన సభ్యుడే—ఇది మొదటి సారి కాదు—ఆరోపణ చేస్తున్నప్పుడు, బాగారెడ్డిగారు—యిది నా డిపార్టుమెంటు అయినా, యిది ఒక ప్రత్యేక పరిస్థితికి సంబంధించింది కాబట్టి నా తోటి మంత్రిగారు ఆర్డర్ యిచ్చాడు కాబట్టి, ఆయనే సమాధానం చెప్పుకుంటారు అని తెలియజేస్తే బాగుండేది.

శ్రీ గౌతు లచ్చన్న :—అధ్యక్షా, కలెక్టరుగారి ఆదేశంపై అక్కడ స్పెషల్ మీటింగు పిలిచారు అనే పాయింట్ వారు చెబుతున్నారు. కాని, అక్కడ ఉన్న వాస్తవ విషయమేమంటే—మన గౌ.సభ్యులు శ్రీనివాసుల్ రెడ్డిగారు చెప్పినట్లుగా తోటి మంత్రిగారు తప్పు చేశాడని యింకొక మంత్రి చెప్పడం యింతవరకూ జరగలేదు. అది సర్దుబాటు పద్ధతిలో వ్రాసిన సమాధానం అని చెప్పవలసి వస్తుంది. స్పెసిఫిక్‌గా జి.ఒ. వున్నప్పుడు, సమావేశాన్ని పిలిచేటప్పుడు ప్రిసైడింగ్ వ్యక్తికి చెప్పి ఆ సమావేశం పిలవడమన్నది కనీస సాంప్రదాయమని నా మనవి. అది జరగకుండా, హడావుడిగా చేసుకుని, యిప్పుడు సమర్థించుకునే ప్రయత్నం మాని, పొరపాటు అయిపోయింది అని చెబితే బాగుండేది.

మిస్టర్ స్పీకర్ :—అసలు ఆ జివో పొరపాటు అని హైకోర్టు తీర్పు ఇచ్చారు. 10.10. a.m

శ్రీ గౌతు లచ్చన్న :—అది వేరే సంగతి. జడ్జిమెంటు ఇచ్చిన తరువాత జివో రద్దు చేయవలసి ఉంటుంది. రద్దు చేస్తూ కమ్యూనికేట్ చేయవలసి ఉంటుంది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—అప్పటికి జడ్జిమెంటు రాలేదు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—గవర్నమెంటు జి. వో మాడిఫై చేయవచ్చు.

శ్రీ పి. సుందరయ్య :—శాసన సభ్యులను నామినేట్ చేయడం తప్పు అని హైకోర్టు తీర్పు చెప్పి ఉండవచ్చు. ఇదివరకు సమితి అధ్యక్షులను రద్దు చేసి తిరిగి ఎన్నిక జరుగకుండా మూడు సంవత్సరాలు పైగా అయిన దానిపై హైకోర్టు చర్య తీసుకుంటే బాగుండేది. ఎన్నికలు వెంటనే పెట్టాలని చెప్పి ఉండవలసింది. ఖిడి వాళ్ళను నామినేట్ చేస్తే న్యాయమట. ఒక్కొక్కప్పుడు హైకోర్ట్ తీర్పులు అట్లా ఉంటాయి అనుకోండి. హైకోర్టు తీర్పును అమలు చేయాలని అనుకుంటే వెంటనే ఎన్నికలు ఎందుకు జరుపలేదు ?

శ్రీ వి. వి. శేషారెడ్డి :—నిన్న జిల్లా పరిషత్తు సమావేశం—

మిస్టర్ స్పీకర్ :—దీనికి సంబంధించినది ఏదైనా క్లారిఫికేషను కావాలంటే అడగండి. అంతే

శ్రీ వి.వి. శేషారెడ్డి :—ఫుడ్ ఫర్ వర్క్ కార్యక్రమం చర్చించడానికి ప్రత్యేకంగా పిలిచిన సమావేశం. దానిపై శ్రీనివాసులు రెడ్డిగారు అభూత కల్పనలతో ఒక వ్యక్తిని అవమానపరచాలని చేస్తున్న ఉపన్యాసం తప్పు—

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—అభూత కల్పనలంటూ నామీద మోటివ్స్ ఎట్రిబ్యూట్ చేస్తున్నారు. ఐ డు నాట్ ఎలౌ హిం టు స్పీక్. నేను రుజువు చేయడానికి సిద్ధంగా ఉన్నాను. హౌస్ కమిటీ వేస్తే రుజువు చేస్తాను ఛాలెంజి చేస్తున్నాను

(అనేకమంది ప్రతిపక్ష సభ్యులు ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటూ తమ స్థానాల్లో నిలబడ్డారు).

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి (కల్వకుర్తి) :—ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్—ఈ సభలో ఒక సంప్రదాయం ఉంది. ప్రభుత్వంపై కాని మంత్రిగారిపై కాని ఏవైనా ఆరోపణలు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి గారో మంత్రి గారో సమాధానం చెప్పడం సాధారణం. ఒక సభ్యుడు చెప్పిన దానిని మొత్తం అబద్ధం అని మరొక సభ్యుడు చెప్పడం This House never wanted answer from him It is for the Minister to give his opinion. Let the Chief Minister or Panchayati Raj Minister or the Revenue Minister reply. Who is the Member to reply ?

Mr. Speaker :—He is not replying. Everything will be clarified by the Minister:

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు:—ఇందులో రెండు విషయాలున్నాయి ఒకటి వారి మీద వచ్చిన ప్రతివాదం.—ఈ శాసన సభలో ఎవరైనా సభ్యులు మంత్రిగారిపై కాని వేరే విధంగా కాని ఏమైనా ఆరోపణలు చేసినప్పుడు రుజువు చేసే తీరాలి నా ఉద్దేశం అనుకోవాలి తప్పు మరొక సభ్యుడు ఆరోపణలు అబద్ధాలని చెప్పవచ్చునని కాదు. దీనిపై ఇదివరకు స్పీకర్‌గారు రూలింగు ఇచ్చినట్లు నాకు గుర్తు. శ్రీనివాసులు రెడ్డిగారు కొన్ని ఆరోపణలు చేసారు. వాటికి

మంత్రిగారు సమాధానం చెప్పవచ్చు. అంతేకాని మరొక సభ్యుడు, శేషారెడ్డిగారు శ్రీనివాసులురెడ్డిగారు చెప్పింది అబద్ధాలు అన్నారు ఆ మాటలను రికార్డు నుంచి తొలగించాలని కోరుతున్నాను. రెండవది—ఆ ఆరోపణలు వాస్తవం అవునో కాదో మాకు తెలియదు. మాకు వివరాలు లేవు. వెంకటగిరి పంచాయతీ సర్పంచుల సమావేశం జరిగింది. కలెక్టరుగారి టెలిగ్రాం మీద వెళ్ళారని మంత్రిగారు చెప్పారు. ఫుడ్ ఫర్ వర్క్ కార్యక్రమం చర్చించడానికి సమావేశం ఏర్పాటైనదని మంత్రిగారు అన్నారు ఏ మంత్రి అయినా ఒక నియోజక వర్గం పర్యటించేటప్పుడు స్థానిక శాసన సభ్యునికి తెలియాలి కదా. అక్కడ మంచి చెడ్డలు, లోటు పాట్లు గురించి చెప్పుకునే అవకాశం ఉండాలి కదా. శాసన సభ్యుడు ప్రిసైడ్ చేయాలి ఒక జీవో ఇచ్చారు. ఈ సమావేశం ఆ జీవో క్రింద పిలువ లేదు, వేరే జీవో క్రింద పిలిచారు అన్నారు. ఏ జీవో క్రింది పిలిచినప్పటికి అక్కడి శాసన సభ్యుని కూడా పిలవాలి కదా. అతడు కూడా చర్చలలో పాల్గొనే అవకాశం ఇవ్వాలి కదా, అటువంటి అవకాశం ఇవ్వకుండా జరిగిన చర్చ పూర్తి చర్చ కాదని చెప్పవలసి ఉంటుంది. ప్రభుత్వ పక్షంలోని సభ్యుడే తనకు ఇంటిమేషను లేదని దురుద్దేశం ఆరోపిస్తుంటే దానిని క్లారిఫై చేయవలసిన అవసరం ఉంది శాసన సభ్యుడు ప్రిసైడ్ చేయకూడదని హైకోర్టు తీర్పు ఇస్తే సర్పంచుల సమావేశానికి మంత్రికూడ ప్రిసైడ్ చేయకూడదు. అదీ తప్పే అవుతుంది. స్థానిక శాసన సభ్యునికి తెలియకుండా చేస్తే అనేక అపార్థాలకు దారి తీస్తుంది. ఇకముందు ఆ విధంగా జరుగదని హామీ కోరుతున్నాము.

శ్రీ పి. సుబ్బయ్య :—ఏ నియోజక వర్గంలోనైనా ప్రధానమైన కార్యక్రమం జరిగేటప్పుడు అక్కడి శాసన సభ్యునికి తెలియచేయాలనేది అందరూ అంగీకరించినదే. జీవో కూడా ఉంది. ప్రత్యేక సమావేశమైనా మరొకటి అయినా ఒకటే. శాసన సభ్యునికి తెలియచేయకపోవడం అనేది డీవియేషన్ ఆఫ్ ది జీవో. సభ్యుల హక్కులకు సంబంధించిన వ్యవహారం కూడా. ప్రభుత్వ పక్షానికి చెందిన శ్రీనివాసులురెడ్డిగారిని పిలవకుండా బైపాస్ చేస్తే ప్రతిపక్ష సభ్యుల సంగతి ఏమిటి? ఇది శాసన సభ్యుల గౌరవానికి సంబంధించినది అంటున్నాను. ఇటువంటివి ఇకముందు జరుగకుండా మంత్రిగారు పకడ్బందీ చర్యలు తీసుకుంటారని అనుకుంటున్నాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి:—ఇంతకు పూర్వమే మనవిచేసినట్లు, ఇది పంచాయతీ సమితి సమావేశం కాదని మరొకసారి చెప్పదలచుకున్నాను. దీనికి కారణాలు ఏమిటంటే——

The Collector has informed that no Member has presided over the meeting of the Sarpanches of Venkatagiri Panchayat Samithi held at 4.00 p m on 17-2-1979 No minutes were recorded in the Minutes Book. No T.A and D.A. were paid to any Member. మీరు తెలియచేసినట్లు, జీవో 558 ని హైకోర్టు స్ట్రైక్ డౌన్ చేసింది, జడ్జిమెంటు

కాపీ తెప్పించాలని ప్రయత్నం చేస్తున్నాను. ఇంతవరకు దొరకలేదు. దొరికిన తరువాత అప్పీలు చేయాలా, సబ్‌స్టిట్యూట్‌గా మరొక జివో ఇవ్వాలా అనే ప్రభుత్వం ఆలోచన చేస్తుంది.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :—అబద్ధం అని శేషారెడ్డిగారు అన్నారు దానిపై రూలింగు ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ :—అన్‌పార్లమెంటరీ అవుతుందో కాదో చూచి నేను రూలింగు ఇస్తాను.

10-20 a.m. శ్రీ పి. సుందరయ్య :—అది మీటింగు కాదంటారు మంత్రిగారు. ప్రత్యేక సమావేశమని నోటీసు ఇచ్చారు. టి.ఎ. ఇవ్వక పోవచ్చు, మినిట్సు తీసుకోక పోవచ్చు. ఎందుకు తీసుకోలేదని అడుగవలసి ఉంటుంది. స్థానిక శాసన సభ్యులను కన్సల్టు చేయకుండా ప్రత్యేక సమావేశాన్ని పిలిచినట్లు కన్పిస్తున్నది. దానిని ఏ ఉద్దేశ్యముతో పిలిచారని కాదు. అట్లా పిలిచినప్పుడు మంత్రిగారు వస్తున్నారు అని. దానిని మంత్రిగారు ఆర్డరువేస్తే కలెక్టరు పిలిచారో లేదో తెలియదు. ప్రత్యేక సమావేశము అయినప్పుడు అక్కడి శాసన సభ్యుని కూడ టెలిగ్రాఫిక్ కమ్యూనికేషన్స్ ద్వారా కన్సల్టు చేసి ఇట్లా మీటింగ్ వేసు కోవాలని అనుకొంటున్నాం. మీరు రావడానికి వీలవుతుందా లేదా రండి అని వారిని కన్సల్టు చేయకుండా సమావేశాన్ని వేశారు. అది ప్రత్యేక సమావేశము కాబట్టి ఏమీ కాదు అనేది సరియైన వాదన కాదు.

మిస్టర్ స్పీకర్ :—సమితి సమావేశాలను పిలిచినప్పుడు గౌరవ సభ్యులను పిలువ వలసినదే. గౌరవ సభ్యులను కన్సల్టు చేయవలసినదే. వారు వస్తారో లేదో వేరే విషయం. ప్రత్యేక సమావేశాన్ని పిలిచారు మినిట్స్ బుక్ వ్రాయ లేదు. టి.ఎ. తీసుకోలేదు, అది సమితి సమావేశము కాదని వారు అంటున్నారు.

శ్రీ పి. సుందరయ్య :—మంత్రిగారు పర్యటనలో వస్తున్నారంటే స్థానిక శాసన సభ్యులకు, సర్పంచ్‌లకు, అక్కడున్న పెద్ద మనుష్యులకు వ్రాస్తారు. వచ్చేవాళ్ళు వస్తారు లేనివారు లేదు. రెవెన్యూమంత్రి జనార్ధనరెడ్డిగారు వెంకటగిరి వస్తున్నారు, వారిని కలుసుకుని ఫుడ్ ఫర్ వర్క్ గురించి చెప్పాలని అనుకుంటే శాసనసభ్యులు రావచ్చు అంటే ఫరవాలేదు. కాని సమితి సమావేశాన్ని పిలిచి నపుడు ఎందుకు వీరిని పిలువలేదు అనేది సమస్య.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—పంచాయతీ సమితి మీటింగు వెంకటగిరిలో అని మంత్రిగారి ప్రోగ్రామ్ ప్రకారం కలెక్టరు యిష్యూ చేశారు. పంచాయతీ సమితి సర్పంచ్‌ల మీటింగ్ అని నోటీసులో వుంది. కోట బి.డి.ఓ. సమితి మీటింగ్ అని ఇష్యూ చేశారు. సర్పంచ్‌ల మీటింగ్ అని ఇంకొకటి ఇష్యూ చేశారు. నాకు తెలియకుండా జరుగుతున్నది అనేది దీనినిబట్టి స్పష్టముగా తెలుస్తున్నది. మంత్రిగారు దీనినంతా ఎందుకు . డిఫెండ్ చేస్తారు ? జరిగింది [illegible]

జరిగిపోయింది అంటే సరిపోతుంది కదా. ఇట్లా సపోర్ట్ చేసి ఇబ్బందులలో పడడం దేనికి ?

శ్రీ యం. బాగారెడ్డి :—కోట సమితి విషయం నా దగ్గరలేదు. వెంకటగిరి విషయం కలెక్టరును కాంటాక్టు చేసి మాట్లాడాను. బి. డి. ఓ. యమ్.యల్.ఏ. గారికి ఇన్ఫర్మేషన్ ఇచ్చారు, ఫోన్ చేసి చెప్పారని కలెక్టరు చెప్పారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అక్కడి మీటింగ్ నోటీసును 10 వ తేదీన కలెక్టరు బి.డి.ఓ.కు యిచ్చారు. వెంకటగిరిలో సమావేశము వుందని నేను ఫోన్ చేసిన తరువాత వారు 17న సమావేశము వుందని వ్రాస్తే అది నాకు 18న అందినది. ఇది ఏమి న్యాయము ? మంత్రి గారు దీనిని ఎందుకు డిఫెండ్ చేస్తున్నారు ?

మిస్టర్ స్పీకర్ :—ఇది ప్రత్యేక సమావేశము. సమితి సమావేశమా ?

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—అవును.

మిస్టర్ స్పీకర్ :—అది తమరి అభిప్రాయము.

శ్రీ గౌతు లచ్చన్న :—ప్రత్యేక సమావేశం గురించి స్థానిక శాసన సభ్యులను అడగకూడదని వున్నదా ? అడగమనే సాంప్రదాయాన్ని ఎందుకు పాటించలేదు ?

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—ఇది సామాన్యమైన విషయంగా నేను భావించడం లేదు. ప్రత్యేక సమావేశాన్ని పిలిచారు. కలెక్టరును ఎవరు ఆదేశించారు అనేది శ్రీనివాసుల్ రెడ్డిగారికి తెలుసు. కలెక్టరు ఆదేశము మీద అక్కడ బి.డి.ఓ. లెటర్సు, కలెక్టరు ఆర్డర్సు రిఫర్ చేయబడి వున్నాయి. బి.డి.ఓ. సమావేశాన్ని పిలిచారు. శాసన సభ్యుల సలహాతో సమావేశాన్ని పిలవాలి అని గవర్నమెంటు జి.ఓ. వచ్చింది. శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెటుమీద రెండు రోజులలో చర్చకు సన్నాహము య్యే అవకాశం ఉన్నప్పుడు గౌరవసభ్యులు బడ్జెట్ చర్చలలో పాల్గొనడానికి ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొననివ్వకుండా అత్యవసర సమావేశాన్ని పిలిచి గౌరవసభ్యుల ప్రివిలేజిని భంగపరిచారు అనేది నా ఆరోపణ. తమరు ఆలోచించి ప్రివిలేజి కమిటీకి రిఫర్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—భవిష్యత్తులో ఇట్లా జరగకుండా చేస్తామని చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ :—మీరు వ్రాసి పంపించండి. ఆలోచిస్తాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వర రావు :—ఇక్కడ జరిగిన చర్చలను దృష్టిలో పెట్టుకొని స్పీకరుగారే ప్రివిలేజి కమిటీకి రిఫర్ చేసిన సంప్రదాయం ఉంది.

మిస్టర్ స్పీకర్ :—మీరు ప్రతిపాదన చేయండి, అవకాశం ఉంటా లేదా అనేది చూస్తాము.

reg: (2) Proposed shifting of Integral Coach Factory to Salem in Tamil Nadu from Andhra Pradesh etc.

శ్రీ యం. ఓంకార్:— అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌కి పెద్ద అన్యాయం జరిగింది. పారిశ్రామికంగా వెనుకబడిన మన రాష్ట్రములో కేంద్రప్రభుత్వ తరపు నుంచి రెండు భారీ పరిశ్రమలు ఇక్కడ స్థాపించబడుతాయని రాష్ట్రప్రజలు ఆశిస్తూవచ్చారు. ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ రాయలసీమ ప్రాంతము తిరుపతిలోనో గుంతకల్లులోనో పెట్టాలనే ఆలోచన వుంటూవుంది. ఇప్పుడు తిరుపతి పోయి, గుంతకల్లు నుంచి పోయి అసలు ఆంధ్రప్రదేశ్ నుంచే పోయి మద్రాసు రాష్ట్రము లోని ఏ సేలం ప్రాంతములోనో పెట్టడానికి నిర్ణయమయినట్లుగా మాకు తెలిసినది కాని దానిని తీసుకుపోయి కర్నాటకలో పెట్టడానికి నిర్ణయమయినట్లుగా పత్రికలలో ప్రకటన వచ్చింది. ఇంత పెద్ద తీవ్రమైన అన్యాయము మనకు జరుగుతున్నపుడు రాష్ట్రప్రభుత్వం ఏమి చేస్తున్నట్లు? దీనిపైన ఏమి చర్యలు తీసుకున్నారు? కేంద్రప్రభుత్వం తరపునుంచి పరిశ్రమలను ఎక్కడ స్థాపించాలని పరిశీలించడానికి వేయబడిన కమిటీలో మన రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులు ఎవరు వున్నారు? వారు చేసిన పని ఏమిటి? దీనిమీద రెండు సార్లు బడ్జెటు సమావేశ కాలములో చర్చ జరిగింది. నేను ఒక ప్రశ్న వేసినపుడు అవి మన రాష్ట్రములోనే స్థాపించబడేటట్లు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రిగారు సమాధానమిచ్చారు. ఈ నిర్ణయం జరిగి 10 రోజులు దాటిపోతున్నది. ఇంతవరకు మన ప్రభుత్వం ఏమీ చర్యతీసుకొన్నట్లు కన్పించడం లేదు. ఏమి చర్యలు తీసుకొంటున్నది మనవి చేయాలని కోరుతున్నాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు.. 329కి ఎవరు సమాధానం చెప్పాలనేది స్పష్టముగా వుండాలి.

శ్రీ యం. ఓంకార్:— అధ్యక్షా, దీనికి ఏ మంత్రిగారు సమాధానం చెబుతారు. ఇది ఇండస్ట్రీస్‌కు వస్తుంది.

శ్రీ గౌతు లచ్చన్న:— దీనికి ఏ మంత్రి సమాధానం చెప్పాలనేది ఆలోచించండి. అధ్యక్షా, తమరు 329 క్రింద ఎలౌ చేసిన తరువాత ఎవరో ఒక మంత్రిగారు సమాధానం చెప్పాలి కదా. సమాధానం చెప్పవలసిన మంత్రిగారు అక్కడ లేకపోవడం it is insult to the House.

శ్రీ పి. సుబ్బయ్య:—అధ్యక్షా, ఇది చాలా సీరియస్ విషయము.

Mr. Speaker :- I will consider it seriously.

శ్రీ గౌతు లచ్చన్న:— అధ్యక్షా, ఇది తమ యొక్క ప్రివిలేజ్‌కు భంగమైన విషయం.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి):— సమాధానం ఎవరు చెప్పాలనేది కాదు. Who received it ?

శ్రీ పి. సుబ్బయ్య:— ఇటువంటి పరిస్థితి ఇన్ని సంవత్సరాలలో ఎప్పుడూ రాలేదు.

మిస్టర్ స్పీకర్ .—మీకేకాదు, నాకు ఎప్పుడూ కలుగలేదు.

శ్రీ యం ఓంకార్ :— మన మంత్రులు ఇలా వున్నారు కనుక నే మనకు రావలసినవి ఇతర రాష్ట్రాలకు పోతున్నాయి, ఎవరికీ పట్టలేదు.

శ్రీ ఎం వెంకయ్యనాయుడు:— అధ్యక్షా, రెండు మూడు రోజుల ముందే నోటీసు ఇచ్చి, తమరు సక్రమంగా వుండిని ఎడ్మిట్ చేసిన తరువాత కన్సరన్ డిపార్టుమెంటుకు పంపించి ఆ మంత్రిగారిచేత సమాధానం చెప్పిస్తారు, ఏ మంత్రికీ సంబంధించనిది అయితే ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతారు. ఇది మనకు వున్న సాంప్రదాయం. దీనిని ఏ మంత్రిగారికి పంపించారో వారు దీనిని పట్టించుకోకుండా సభను ఇలా వదిలివేయడం సిగ్గుచేటైన విషయం. రాష్ట్రవిషయాల పట్ల ఏమాత్రం శ్రద్ధలేదని అర్థమవుతున్నది, మీరు ఈ విషయంలో కఠిన చర్య తీసుకోవాలని, ఇటువంటిది పునరావృత్తం కాకుండా చూడాలని కోరుతున్నాము. Sir, we want to know as to who have received it,

Mr. Speaker :— Minister for Roads and Buildings.

Sri S Jaipal Reddy :—Sir, in the instant case, it has been found that the Minister for Roads and Buildings has received the Notice and he also knows that it has been posted for the day. If it does not relate to him, he should redirect the question back to the office or refer to the concerned Minister, but he is absent and then he has kept the office in dark

Mr. Speaker:—I sufficiently understood the seriousness of the matter. I will take proper action in this matter.

Sri M. Venkaiah Naidu:—We cannot blame the office. Circular notice was sent to the Minister. We cannot find fault with the office.

Mr Speaker;—I am not finding fault with the office. I will take proper action. I am postponing this matter for to-morrow.

శ్రీ గౌతు లచ్చన్న —అధ్యక్షా తమరు తమంతట తామే ప్రివిలేజ్ కమిటీకి రిఫర్ చేయాలని నా మనవి. మీయొక్క, సభయొక్క ప్రివిలేజ్‌ని ఉల్లంఘించడం జరిగింది, దీనిగురించి తమరు ఆలోచించవలసిందిగా కోరుతున్నాము.

శ్రీ యం. అదెయ్య (పాయకరావుపేట) :—అధ్యక్షా, నేను 329 క్రింద నోటీసు ఇచ్చాను. అది ఇంకా రాలేదు.

మిస్టర్ స్పీకర్ :—రోజుకు రెండు వస్తాయి. తరువాత వస్తాయి.

శ్రీ యం. ఓంకార్ :—దీనిని రేపటికి వాయిదా వేస్తున్నారా?

Mr. Speaker:—We shall consider all aspects of the matter. I feel that it should be sent to the Industries Department or to the Chief Minister. I will examine all the aspects [illegible] wards.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

### re. (1) Release of water to Kasuomuru and Mangalgunta Tanks under Kanupur Canal Scheme, Nellore District

శ్రీ కె. ఓబుల్ రెడ్డి (మధ్యతరహా నీటి పారుదల శాఖామంత్రి) :— కాసుమూర్ధు, మంగళికుంట, చెరువుల తూములు డిశంబరు మొదటి వారంలో తెరువబడ్డాయని తెలియజేయబడింది. అయితే, పై చెరువులు అప్పటికే వర్ష నీటితో నిండిపోయినందువల్ల కాలువ నుండి నీటిని వదలే అవసరం లేకుండ పోయింది. అయినప్పటికీ, పెన్నారు నది నుండి నీటి సరఫరాలు తక్కువగా ఉండినపుడు, ఫిబ్రవరి మొదటి వారంలో, కాసుమూరు చెరువుకు 4 రోజులపాటు 3రోజులపాటు మంగళికుంట చెరువుకు కాసుమూరు ఎగువ తూము ద్వారా, నీటిని వదిలారు. ఆ తరువాత పెన్నారు నదిలో ప్రవాహాలు తగ్గిపోయినందువల్ల నీటి సరఫరాను నిలిపివేశారు.

కాసుమూరు, మంగళిగుంట చెరువుల క్రింద 1,500 ఎకరాల భూమి ఎండి పోతున్నదనడం నిజంకాదు కాసుమూరు చెరువు క్రిందగాని, మంగళిగుంట చెరువు క్రిందగాని పంటలు ఎండిపోవడంలేదు కాసుమూరు చెరువు క్రింద ఉన్న రిజిష్టరు ఆయకట్టు (తిరుజాస్తిపాగు మినహాయించి) 447 ఎకరాలుకాగా, మంగళి గుంటచెరువు క్రింద ఉన్న రిజిష్టరు ఆయకట్టు (తిరుగు జాస్తి మినహాయించి) 184 ఎకరాలు. ఈ విధంగా రెండు చెరువుల క్రిందవున్న రిజిష్టరు ఆయకట్టు 581 ఎకరాలు మాత్రమే. కాసుమూరు చెరువు క్రింద ఆలస్యంగా వేసే పంట పండించి నప్పటికీ ఆ చెరువు క్రింద మట్టం నుండి 6 అడుగుల నీరు నిలిచివున్నది. ఈ చెరువులో లభించే నీటితో పై పంటను నిరాటంకంగా పండించవచ్చును.

కాసుమూరు చెరువు నుండి, మంగళిగుంటచెరువు క్రింద వున్న ఆయకట్టును గ్యారంటీ నిరాటంకంగా పండించవచ్చు. మంగళిగుంట చెరువు క్రింద వున్న 184 ఎకరాల రిజిష్టర్డు ఆయకట్టులో ఇప్పటికే 40 ఎకరాల పంటను కోయడం జరుగుతున్నది. మిగిలిన 94 ఎకరాలు ఆలస్యంగా వితిన ఖరీఫ్ పంట. మంగళిగుంట చెరువులో ఇంకనూ 4 అడుగుల లోతు నీరు వున్నది. ఇప్పుడు వేసివున్న పంట కోతవరకు అది సరిపోతుంది. ఈ విధంగా చెరువుల క్రింద కూడ పంటలు ఎండిపోయే ప్రశ్నలేదు.

మంగళిగుంట చెరువుకు ప్రత్యేక కాలువ ద్వారా నీరు పారించడానికి సంబంధించిన ప్రతిపాదన పరిశీలనలో ఉన్నది. ఇది 1979 మార్చి ఆఖరుకు ఈ ప్రతిపాదనకు తుదిరూపమివ్వబడుతుంది.

శ్రీ యస్. వెంకటరత్నంనాయుడు :— అధ్యక్షా, నవంబరు ఒకటవ తేదీనాడు
10-40 a.m. కన్నూరు కాలువ నీరు పారించడానికి ముఖ్యమంత్రి [illegible]గారు ప్రారంభోత్సవం చేశారు. కన్నూరు చెరువు నిండిన తరువాత కసుమూరు చెరువుకు నీరు వదులుతామన్నారు, 1/3వ వంతు నిండిన తరువాత వదులుతామన్నారు. కాని అటువంటి చెరువులకన్నా రెండు అడుగుల క్రింద వుంది. అయితే తరువాత నీరు యిస్తామని చెప్పినందున రైతులు పంటలు వేసుకున్నారు. మంత్రిగారు [illegible]

ఎకరాలు అంటున్నారు. మొన్న జిల్లా పరిషత్తు మీటింగులో గండిపాలెం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కాసుమూరు చెరువు క్రింద 800 ఎకరాలు వుందని చెప్పారు. రిజిస్టర్డు కాక ఎక్స్ట్రాగా చేసేది 400 ఎకరాలు అని చెప్పారు. నిన్న కూడ వెళ్లి నేను చూశాను, సూపరింటెండెంటు యింజనీరుతో మాట్లాడాము. నీరు ఎక్కించడానికి చేయవలసిన ప్రయత్నాలు చేశారు. ఇవ్వలేదు. మంత్రి గారు తూముపైన ఆరు అడుగుల నీరు వుందంటున్నారు అది సత్యదూరమైన విషయం మూడు అడుగుల నీరు వుంది. పోతే మరొకటి, డిపార్టుమెంటల్ పొరపాటు జరిగింది. చెరువు కొన నుండి తీసుకువెళ్లారు. అక్కడివారు చెప్పడం. మంచే ఒక అర మైలు త్రవ్వి వేరే విధంగా తీసుకుపోతే బాగుంటుందని. ప్రజలు వచ్చి చెప్పారు. ఇక్కడ అకాల వర్షాలు పడుతున్నవి, అట్లాగే అక్కడ పడి వెన్నారులో నీరు వచ్చినప్పుడు ప్రయారిటీ యిచ్చి కసుమూరు చెరువుకు నీరు యివ్వడానికి ప్రయత్నం చేస్తారా? మంగలిగుంట చెరువు నీరు జాగ్రత్తగా వాడుకుంటే సరిపోతుందని చెప్పారు. అయితే, కసుమూరు నుండి మంగలి గుంటకు-దాని నుండి దీనికి-ఒక కాలువ పెట్టారు. మొన్న వెళ్లినప్పుడు చూస్తే ఒటు 400 మంది రైతులు యిటు 400 మంది రైతులు వచ్చి దెబ్బలాడుకునే పరిస్థితి ఏర్పడింది. అందుకని మంగలిగుంట చెరువుకు సెపరేట్ కెనాల్ ఏర్పాటు చేస్తారా? కాసుమూరు ట్యాంక్కు నీరు యిచ్చే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

Sri K. Obul Reddy :—Mr. Speaker, the Hon'ble member has my assurance

(Non Paynant of salaries to the staff working under Gandipalem Project in Udayagri Nellore Dist.

మధ్య తరహా నీటిపారుదల శాఖామంత్రి (శ్రీ కె. ఓబుల్ రెడ్డి) :—గండిపాలెం ప్రాజెక్టు పని ఎట్టి ఆటంకం లేకుండ జరిగిపోతున్నది. నిధుల కొరత మూలంగా ప్రాజెక్టు బిల్లులు ఆపివేయడం గాని సిబ్బంది జీత, భత్యాలు ఆలస్యం చేయడంగాని ఎన్నడూ జరుగ లేదు.

2. 1978-79 సంవత్సరానికి గండిపాలెం ప్రాజెక్టు తొలి బడ్జెటు అంచనా కేటాయింపు రూ. 45 లక్షలు. పై రూ. 45 లక్షల కేటాయింపు కాక, ఈ ప్రాజెక్టుకు, అదనంగా మరొక రూ. 20 లక్షల మొత్తం పునర్వినియోగం ద్వారా కేటాయించబడింది. దీనితో 1978-79 సంవత్సరంలో ఈ ప్రాజెక్టుకు చేసిన మొత్తం కేటాయింపు రూ. 65 లక్షలు అయింది. ఈ కేటాయింపుకుగాను. ఇప్పటి వరకు రూ. 60 లక్షలు విడుదల చేయబడింది. 1979, మార్చి నెలాఖరు లోపుగా ఇంకా రూ 5 లక్షల మొత్తాన్ని ఈ ప్రాజెక్టుకు విడుదల చేయాల్సి వుంది. ఇప్పుడు జరుగుతున్న పనులకు ఈ మొత్తం సరిపోతుంది. దీనిని బట్టి నిధుల కొరత వలన బిల్లులు ఆపడం జరగలేదని గమనించవచ్చును. సిబ్బంది జీత, భత్యాలు సక్రమంగా చెల్లించబడు తున్నాయి. పై కారణంగా ఎట్టి ఆటంకం లేకుండా ప్రాజెక్టు పని జరిగిపోతున్నది.

8. పంపణీ కాల్వను జాదేవి, వరికుంటపాడు గ్రామాల వరకు పొడిగించ డానికి సంబంధించి, గండిపాలెం ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఈ విషయాన్ని గురించి దర్యాప్తు జరుపుతున్నాను. 1979, మార్చి నెలాఖరు నాటికి పొరుదల శక్తిని గురించిన పరిశీలన పూర్తి చేయబడుతుంది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు — అధ్యక్షా, మంత్రిగారికి వచ్చిన సమాధానం చదివి చెబుతున్నారు. అక్కడకు వెళ్ళి చూస్తే పరిస్థితి ఘోరంగా వుంది. అక్కడకు వచ్చిన ఎగ్జిక్యూటివ్ యింజనీరు చెప్పారు ఫండ్సు రిలీజ్ కాకపోతే సిబ్బందికి సాలరీస్ యిచ్చే పరిస్థితి లేదని వారికే చెల్లించే పరిస్థితి లేకపోతే కంట్రాక్టర్సుకు చెల్లించే పరిస్థితి అసలు వుండదు. నా ముందే సూపరింటెండింగు యింజనీరు స్టేటు గవర్నమెంటుకు ఒక టెలిగ్రాం యిచ్చారు రిలీజ్ చేయమని. సర్టిఫికేటుగా రిలీజ్ చేశారు. అయితే వచ్చిన డబ్బును గండిపాలెం పెద్ద కాంట్రాక్టర్సుకు మాత్రం పేమెంటుచేశారు. దాదాపు 11 మంది చిన్న చిన్న కాంట్రాక్టర్సుకు—డిస్ట్రిబ్యూటరీస్, కెనాల్ వర్కు చేసినవారికి—పేమెంటు జరుగలేదు. ఏమిటి అని అడిగితే వచ్చిన డబ్బు యిచ్చి వేశాము డబ్బు లేదన్నారు మంత్రిగారిని కోరేది వారి బిల్సును చెల్లించే ఏర్పాటు చేయాలి. దానికి తగిన చర్య తీసుకోవాలి.

పోతే ఇంకొక విచిత్రమైనటువంటి విషయం. ఆగష్టు 8 నాడు జిల్లా పరిషత్తు మీటింగులో జాదేవి, వరికుంటపాడు గ్రామాలవరకు ఆ పంపిణి కాల్వను పొడిగించాలని మేము తీర్మానం చేశాం. ఎగ్జిక్యూటివ్ యింజనీరును పంపిస్తున్నామని సూపరింటెండింగు ఇంజనీరు వారు వ్రాశారు. అది జరిగిన తరువాత ఆ ఇంజనీరుకు కలిస్తే కొన్ని రోజుల్లో అవుతుందన్నారు సూపరింటెండింగు యింజనీరును కలిస్తే సెప్టెంబరు 18 వరకు యిన్వెస్టిగేషను అవుతుందని వ్రాతపూర్వకంగా వారు చెబుతున్నారని చెప్పడం జరిగింది. నిన్న అడిగితే మార్చి ఆఖరునాటికి యిన్వెస్టిగేషను అంటున్నారు. వారు వచ్చిన యిన్ఫర్మేషను ప్రకారం యిప్పటివరకు ప్రాథమికమైన దర్యాప్తు పూర్తి కాలేదు. మంత్రిగారికి ఆ విధమైనటువంటి యిన్ఫర్మేషను వచ్చింది. ఆ యిన్వెస్టిగేషను తక్షణమే చేపట్టి పూర్తి చేయించాలని పెండింగ్ బిల్సుకు పేమెంటు చేయించాలని మీ ద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ కె. ఓబుల్ రెడ్డి:—అధ్యక్షా, దీనికి కూడ గౌరవ సభ్యులకు నా ఎప్యూరెన్సు ఉందని మనవిచేస్తున్నాము.

## ANNOUNCEMENT.

re : Message from the Governor regarding Motion of Thanks for his Address to the Joint Session

Mr. Speaker :— I have to announce that, I have received the following letter dated 16th February 1979 from the Governor of Andhra Pradesh which reads as follows :—

"Dear Shri Kondaiah Chowdary,

I write to acknowledge with thanks receipt of your D.O. Letter No: 104/LEGN/79-2, dated 16th February 1979 with which you were good enough to send me a copy of the Resolution adopted by the Andhra Pradesh Legislative Assembly, thanking me for my address to the Joint Session of both the Houses of Legislature on 7th February 1979. I am extremely grateful to the Houses for the Resolution.

Yours sincerely,
K.C. ABRAHAM"

## PAPERS LAID ON THE TABLE.

re. Amendments to the Urban Development Authority (Hyd) Rules, 1977...

Sri V. Nageswara Rao (Minister for Municipal Administration). —Sir, I beg to lay on the Table of the House copies of the amendments to the Urban Development Authority (Hyderabad) Rules, 1977 made in G.O Ms.No: 413, M A., dt: 11-7-1977 and G.O.Ms.No. 66, M A., dt 28-1-1978 and the A.P. Urban Art Commission Rules, 1978 made in G.O. Ms. No 312, M A., dt. 6-5-1978 as required under Sub-section (3) of section 58 of the A.P. Urban Areas (Development) Act, 1975.

re —The A.P. Municipalities (Registration of Contractors) Rules, 78.

Sri V. Nageswar Rao —Sir, I also beg to lay on the Table of the House, a copy of the Andhra Pradesh Municipalities (Registration of Contractors) Rules, 1978, confirmed in G.O M.S.No. 633 M.A., dated: 10-8-1978, as required under Sub-section (2) of section 327 of the Andhra Pradesh Municipalities Act, 1965.

Mr. Speaker: —Papers laid.

Paper Laid On The Table Of The House In Pursuance Of Rule 348 Of The Rules Of Procedure & Conduct Of Business In The Legislative Assembly: —

re: Copy of letter No: 1/13(2)78/L-1., dated: 15-12-78 from the Secretary, Lok Sabha

Sri E. Sadasiva Reddy, (Secretary to Legislature): —Sir, I beg to lay on the Table of the House, under Rule 348, of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, a copy of letter No: 1/13(2)/78/L-I, dated the 15th December, 1978 from the Secretary, Lok Sabha together with a copy in each of the following: —

1. The Constitution (Forty-Fifth Amendment) Bill, 1978 as introduced in the Lok Sabha.
2. Debates of the Lok Sabha.
3. Debates of the Rajya Sabha
4. The Constitution (Forty-Fifth Amendment) Bill, 1978 as passed by the Houses of Parliament.

Mr. Speaker. – Papers laid.

## PAPER PLACED ON THE TABLE.

re: Report of the Expert Committee on Industrialisation of Tribal Areas in Pursuance of Assurance.

No. 2662 Part-I dated: 29-7-1976 and Assurance

No: 2874 Part-I dated: 4-4-1977.

Sri K.V.R.S Padmanabha Raju (Minister for Social Welfare):- Sir, I beg to place on the Table of the House, a copy of the Report of the Expert Committee on Industrialisation of Tribal Areas in pursuance of Assurance No. 2662 Part-I dated: 29-7-1976 and Assurance No: 2874 Part-I dated: 4-4-1977.

MR. Speaker :—Paper Placed. *

## GOVERNMENT BILLS.

### The Code of Civil Procedure (Andhra Pradesh Amendment) Bill, 1979.

Shri N.Bhaskara Rao (Minister for Law & Ports):-Sir, I beg to move for leave to introduce the Code of Civil procedure (Andhra Pradesh Amendment) Bill, 1979.

Mr. Speaker :—Motion moved.

The question is:

"that leave be granted to introduce the Code of Civil Procedure (Andhra Pradesh Amendment) Bill, 1979.

The motion was adopted and the Bill was introduced.

### The Andhra Pradesh Land Revenue (Enhancement) Amendment
10-50 a m. Bill, 1978. (Contd.)

శ్రీ ఎమ్. ఓంకార్:—అన్ని పక్షాలనుంచి ఏకగ్రీవంగా ఈ బిల్లును ఖండించిన ఉదంతాలు ఇదివరకు జరుగలేదు. బహుశా శాసనసభ చరిత్రలో ఇదే మొదటిసారి. ఈ బిల్లును విత్‌డ్రా చేసుకోమని అందరూ చెప్పారు.

* Copy placed in the Library.

శ్రీ మిస్టరు స్పీకరు:—ఖండించలేదు, విత్ డ్రా చేసుకోమని చెప్పారు.

శ్రీ ఎమ్. ఓంకార్:—పోనీ ఏకగ్రీవంగా విత్ డ్రా చేసుకోమని చెప్పారు. అదనపు శిస్తు మినహాయింపు గురించి వారు ఇచ్చినటువంటి సదుపాయాలు గురించి సెక్షను 6, సబ్ సెక్షను 1 ఉంది అది వాలిడ్ ఏనా, కాదా అనేటటువంటివి క్లారిఫై చేయాలి 10 రూపాయల లోపు శిస్తును మినహాయించారు. కాని ఇంతవరకు ఉన్నటువంటి ఇంటర్ ప్రిటేషను ఎట్లాగు ఉందంటే ఒక రైతుకు 10 రూపాయలకన్నా ఒక్క నయాపైసా అదనంగా శిస్తు విధించేట్లు ఉన్నప్పటికి అతనికి ఈ సెక్షను క్రింద అది వర్తింపజేసి వసూలు చేస్తున్నారు ఇది ఇట్లాగే పెట్టారు. పెట్టి క్రింద వివరణ ఇచ్చారు. మాగాణి అయితే ఎట్లాగ మినహాయించాలి. మెట్ట అయితే ఎట్లాగ మినహాయించాలి అని ఇచ్చారు. 5 ఎకరాల వరకు మెట్టఉన్నటువంటివారికి మొత్తంగా మినహాయించినా కొన్ని ప్రాంతాలలో 10 రూపాయల లోపు మాత్రమే - 5, 6 రూపాయల శిస్తు ఉంటుంది. వారికి ఈ సెక్షను క్రింద వచ్చినటువంటి సదుపాయం ఎగిరిపోతుంది. కాబట్టి వాళ్ళకు ఈ సదుపాయం పోకుండా ఉండాలి. కనుక ఈ సెక్షను 6, సబ్ సెక్షను 1 ని సవరించాలి. అది చేయ పోతే వారికి నష్టం వస్తుంది. 2 1/2 ఎకరాల మాగాణి ఉన్నవారికి పూర్తిగా అన్ని రకాల శిస్తులు పన్నులు మినహాయించాలి. మేము 5 ఎకరాల మాగాణి వరకు, 10 ఎకరాల మెట్టకు మినహాయించాలని కోరుతున్నాము. కనీసం ఈ 2 1/2 ఎకరాల మెట్ట పూర్తిగా మినహాయించడం అవసరమని మనవి చేస్తున్నాను. ఈ రిజిస్ట్రేషన్ విషయంలో 2 1/2 ఎకరాల మాగాణి ఉందా, లేదా, 5 ఎకరాల మెట్ట ఉందా లేదా, అతనికి పట్టా ఉందా, లేదా, పోల్డు చేస్తున్నాడా, అని నిర్ణయించవలసి వచ్చేటప్పటికి ఇదివరకు ఒక సంప్రదాయం ఉండేది. సహానివత్రం రిజిస్ట్రేషను అయి ఉంటేనే పరిగణనలోకి తీసుకోవడము జరుగుతూ ఉండేది. ఇప్పుడు తెలంగాణా ప్రాంతంలో ఇటువంటి రిజిస్ట్రేషన్సు ఏమీ జరగడం లేదని మాకు సమాధానం ఇచ్చారు. ఇప్పుడు రికార్డ్సు ఆఫ్ రైట్సును అమలుచేస్తున్నారు కనుక గందరగోళం పోయి సవ్యంగా జరుగుతుందని అన్నారు ఇప్పుడు ఆ రికార్డు ఆఫ్ రైట్సు గురించి పెద్దగందరగోళం వచ్చినది ది. ఖమ్మం జిల్లా కలెక్టరు అడిగిన ఒక క్లారిఫికేషనుకు కమీషనర్ రికార్డ్సు ఆఫ్ రైట్సు నుంచి లెటరు నెం 7/78, డేటెడ 27-1-79 న సమాధానం వచ్చినది. "From the several sales executed on ordinary paper without registration and possession was also made over to the purchasers. In such cases, whether the registration fee and also the stamp duty is collectable on such sale deed? If so, on what rates?" అని వారు అడిగిన క్లారిఫికేషన్. దీనికి కమిషనరుగారు ఇచ్చిన జవాబు ఇది. "In such cases, the purchasers of the land having the possession over the land should be entered in Column No. 2 under occupant in Form No.1. But registration transaction should be got done, and stamp duty collected in the appropriate manner." అంటే దీని అర్థం ఏమిటి? ఖరీదు చేసినటువంటివారు అంతా 'ఖబ్జాదారు' ఖానాలో పెట్టాలి కాని యజమానులకు సంబంధించిన ఖానాలో పెట్టడానికి వీలులేదు. [illegible]

వగైరా తీసుకోవలసి వచ్చినా, రిజిస్ట్రేషను చేయవలసి వచ్చినా ఇన్ ది ఎప్రోప్రియేట్ మానర్ అన్నారు. దీనికి కోర్టులలోకి పోవాలి, అక్కడ పర్మిషను తీసుకొని చేయాలి ఇప్పుడు మీరు 2½ ఎకరాల లోపు మాగాణి లేక 5 ఎకరాల మెట్టు కలిగినటువంటి రైతు ఎవరు అని నిర్ధారణ చేయడానికి గందరగోళ పరిస్థితి ఏర్పడుతుంది. నూటికి 90 మందికి దీని సదుపాయం లేకుండా పోతుంది. కనుక ఈ విషయాలను మనవి చేస్తున్నాను. కనీసం మేము కోరుతున్నటువంటి 5 ఎకరాలవరకు మాగాణి, 10 ఎకరాల మెట్టువరకు ఉన్నటువంటివారి మీద అన్ని రకాల సెస్సులను పూర్తిగా మినహాయించండి. వాటర్ రేటు, లైబ్రరీ సెస్సు, బెటర్మెంటు సెస్సులు మొదలైనవన్నీ పూర్తిగా మినహాయించండి. 2. మీరు ఇచ్చేటటువంటి సదుపాయము, ఇదివరకున్నటువంటి సదుపాయాన్నే మింగివేయకుండా ఉండాలంటే సెక్షను 6, సబ్ సెక్షను 1ను సవరించండి. ఇప్పుడు ఉన్నట్లు ఉంటే అపార్థాలు వస్తాయి. 8 లాండు హోల్డింగ్సు 21/2 ఎకరాల మాగాణి, 5 ఎకరాల మెట్టు వరకు ఉన్నటువంటి రైతు ఈ భూమికి యజమాని అని నిర్ధారణ చేయుటకు ఈనాడు ఉన్నటువంటి వాస్తవ పరిస్థితిని చూడాలి. అతను ఖరీదు చేసినట్లు కాగితాలు ఉన్నాయి, భూమి స్వాధీనపు హక్కు ఉంది. భూమిశిస్తు చెల్లిస్తున్నటు ఉంది. ఉమ్మడి కుటుంబం ఉండి పడిపోయి ఎవరి వాటా వారు పంచుకొని అనుభవిస్తున్నారు, యదార్థ స్థితిని ఆధారంగా తీసుకొని వారిని యజమానులుగా గుర్తించి ఈ చట్టం వారికి వర్తించేట్లు అవసరమైన సవరణలతో కొత్త జీ ఓను జారీ చేయాలని మనవి చేస్తున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ వి. సుబ్బయ్య :— అధ్యక్షా, అసెంబ్లీలో ఒక అపూర్వమైన సంఘటన జరిగింది. ఈ బిల్లుపైన ప్రతిపక్ష సభ్యులే కాకుండా చాలామంది ప్రభుత్వ పక్ష సభ్యులు అందరూ దీనిని బలపరుస్తూ వచ్చారు. అది అది అపూర్వమైన విషయం. అందరూ బలపరుస్తున్నటువంటి విషయం మీద ప్రభుత్వానికి ఏలాంటి సందేహం ఉండకూడదు. 2½ ఎకరాల మాగాణి, 5 ఎకరాల మెట్ట ఉన్నటువంటి రైతుకు మొత్తంలో మొత్తం మినహాయింపు ఉండాలని సభ యొక్క అభిప్రాయం. దానిని మినహాయించడం చాలా భావ్యం, న్యాయం. ఇది పార్లమెంటరీ వ్యవస్థకు చాలా మెరుగు తెస్తుంది. దీని వల్ల ప్రభుత్వం యొక్క ఆదాయం తగ్గుతుందని మంత్రిగారు బాధపడనక్కరలేదు. ఇంతకన్నా ఎక్కువ ఆదాయం వచ్చే మార్గాలు మేము చూపించగలము. రాజ్ కమిటీ సూచనల మేరకు అయితేనేమి, గ్రేడెడ్ సిస్టంప్రకారం అయితేనేమి, పండించిన పంటపైన సర్చార్జి వేస్తేనేమి ప్రభుత్వానికి చాలా ఆదాయం వస్తుంది. కాబట్టి మంత్రిగారు జరిగినటువంటి ఈ సంభాషణలను దృష్టిలో ఉంచుకొని రైతాంగానికి న్యాయం కలిగేటట్లు చేయాలని మనవి చేస్తున్నాను. అన్ని పార్టీలతో కలిసి యాక్షను కమిటీ ఒకటి ఏర్పడింది. కాబట్టి ఇది జరుగకపోతే ఆ కమిటీ తప్పకుండా రంగంలోకి వస్తుంది. ఆందోళన చేస్తుంది.

కాబట్టి న్యాయమైనటువంటి, గిట్టుబాటు గాని కమతాలను మినహాయింప చేయడం మంచిది. రైతాంగానికి మేలు చేసే రైతుబిడ్డలము అని చెప్పుకునే ముందు మనం ఈ న్యాయాన్ని చేయకుండా పోతే అన్యాయమని ఇక్కడ జరిగిన అపూర్వమైన ఘటనని దృష్టిలో పెట్టుకొని మంత్రి వర్యులు దీనిని మినహాయింపు చేస్తారని ఆశిస్తున్నాను. 11-00 a.m.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—అధ్యక్షా, ఈ ప్రభుత్వము పదవిలోనికి వచ్చిన తరువాత ప్రతి ఒకరు వెలకం చేసి సంతోష పడే మొదటి చర్య 2 1/2 మాగాణి 5 ఎకరాల మెట్ట లోను లాండు రివెన్యూ కాంపొనెంటు మాఫీ చేయడం—

శ్రీ ఎం. ఒంకార్ :—అప్పుడు మాఫీ చేస్తాము అంటే సంతోష పడ్డారు. డ్రై కాంపొనెంటు కోసము సంతోషపడలేదు. తరువాత అసంతృప్తిని వ్యతిరేకతను వెలిబుచ్చారు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—యదార్థానికి మా పార్టీ మేనిఫెస్టోలో కూడా దీనిని క్లియర్‌గా ఉదహరించడం జరిగింది. ఆ తరువాత పెద్దలు అన్నారు. గవర్నరుగారి ఉపన్యాసాన్ని తప్పుదారి పట్టించారు అని అన్నారు. దానిని నెరవేర్చడంలో ఈ ప్రభుత్వం వేరే విధంగా పోయింది అన్నారు. అధ్యక్షా, మీ అనుమతితో గవర్నరు స్పీచిలోని వాక్యాన్ని చదివి మీ ముందు ఉంచుతాను. "My Government has decided to exempt from payment of land revenue in respect of dry land upto 5 acres and wet land upto 2 1/2 Tcres in order to give relief to small and marginal farmers. ahe exemption will be in respect of land revenue component only." ఇంతకంటే స్పెసిఫిక్‌గా చెప్పనక్కరలేదు అనుకుంటాను. యథార్థముగా దీనిని కొంతమంది అపోహపడి ఉండవచ్చు. 5 ఎకరాలవరకు అక్కడ ఉంది కాబట్టి 2 1/2 ఎకరాలు ఇక్కడ ఉంది కాబట్టి దీంట్లో కంప్లీటుగా ఎగ్జంప్టు చేస్తారని ఎవరైనా అనుకున్నారేమో. నేను ఈ సభద్వారా ఆంధ్రదేశానికి ఒక మాట మనవి చేస్తున్నాను. లాండు రివెన్యూ వచ్చే దానికి ప్రభుత్వం నిలవగలదేమోగాని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రాజెక్టులు కట్టిన తరువాత నీటితీరువా రేటు మినహాయింపు చేయడానికి ఏ విధంగానూ వీలుండదు. ఓంకార్ గారు అన్నారు మా పార్టీ 5 ఎకరాలకు, 10 ఎకరాలకు కూడా, మినహాయింపు కోరుతున్నది అని. అప్పుడు కూడా డ్రై కాంపొనెంటు ఉంటుంది. అది వారికి తెలుసు. వారు కోరుతున్నారు. నేను కాదనడంలేదు. ప్రభుత్వానికి కూడా ఉండి చేయాలని, లాండు రివెన్యూ మాఫీ అంటే ఇంతవరకే చేయడానికి వీలు ఉంటుంది. పెద్దలు సుందరయ్యగారు దీని విషయం ముఖ్యమంత్రిగారితో నేను కూడా ఉన్నప్పుడు మాట్లాడడం జరిగింది. ఆంధ్ర వైపు నుంచి 81 నయాపైసలు తెలంగాణా వైపు నుంచి 2.25 పైసలు వసూలు చేస్తున్నప్పుడు దీనిని పూర్తిగా మాఫీ చేస్తే మెట్ట భూమి గల వారికి ఎలాంటి వాటురు రేటు ఉండదు కాబట్టి దీనిని మాఫీ చేస్తూ రూపాయకు 5 పైసలు మాత్రము ఆంధ్ర అయినా తెలంగాణా అయినా [illegible] గా [illegible] అని చెప్పి చెప్పడం జరిగింది. ఆ ప్రకారం ఆ వేళాల కూడా ఖర్చవడం జరిగింది. [illegible]

శ్రీ జి. లచ్చన్న :—ఇతర రాష్ట్రాలలో భూమి శిస్తు రద్దు అయిన చోట ఒక డ్రై కాంపొనెంటే రద్దు అయింది వెట్ లాండుకి మిగతావి రద్దు కాలేదు అవేవి మంత్రిగారు చెప్పగలరా ?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—నేను తెప్పించి వారికి తెలవు ఇస్తాను.

శ్రీ జి. లచ్చన్న :—ఎక్కడైనా భూమి శిస్తు రద్దు అంటే డ్రై రేటే అవుతుంది అని ఒక ప్రిన్సిపుల్ గా మంత్రిగారు తెలవు ఇచ్చారు కాబట్టి అది తెలుసుకునే ఈ మాట చెప్పి ఉంటారు అనే భ్రమతో నేను అడిగాను. వారు తెలియకుండా మాట్లాడాను అంటే నేను అడగవలసిన అవసరం లేదు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—దాదాపు సభ్యులందరు ఒక విషయం రైజు చేసినారు పూర్వం పది రూపాయలు లోపు తీసివేశారు కదా ఇప్పుడు పది రూపాయలు లోపు వస్తే వసూలు చేస్తారు కదా అని అన్నారు. దీంట్లో క్లియరుగా మెనషన్ చేసి ఉన్నాము. ఆ పది రూపాయల విషయంలో ఎటువంటి చేంజి లేదు. దానికి పైన పడివ దానిని మాత్రమే వసూలు చేయడం జరుగుతుంది కాబట్టి చెప్పడం జరిగింది.

శ్రీ జి. లచ్చన్న :—ఈ పది రూపాయల విషయంలో మాఫీ చేస్తున్నారు అది వైలేటు చేసి ఆ పది రూపాయలను వసూలు చేసిన కేసులు ఉంటే అటువంటి అధికారుల మీద ఏక్షన్ తీసుకుంటారా ?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—పది రూపాయల లోపల ఉంటే వసూలు చేసే ప్రసక్తి లేదు. అటువంటిది ఏదైనా ఉంటే తప్పక చర్య తీసుకుంటాను. దీనితో ఏదో రాజకీయ వ్యభిచారము అని రాజకీయ అపచారము అని పెద్దలు అన్నారు. రాజకీయ వ్యభిచారమూ లేదు. రాజకీయ అపచారమూ లేదు. అటువంటిది ఏమైనా ఆపాదించినా ప్రజలు దీనిని అర్థము చేసుకోగలరు. పెద్దలు సుందరయ్య గారు చాలా ముఖ్యమైన విషయాలు మా దృష్టికి తీసుకువచ్చారు. మీరు ఇచ్చేది మీ దగ్గర ఉండే అందుకుకి వచ్చినంత కూడా లేదు. వారి దగ్గరనుంచి మీరు ఎట్లా వసూలు చేస్తారు అని అన్నారు. నిజంగా ఆలోచించవలసిన విషయమే. [illegible] రాజేశ్వరరావుగారు చాల మంచి సలహాలు ఇచ్చారు. మా పక్షంలో ఉండేవారు కూడా చాలమంది సలహాలు చెప్పారు. కాని మా సభ్యులకు కొంత [illegible] ఉంది. ధనం ఉంటో లేదో అని చూస్తారు. కాబట్టి వారు సలహాగా మాత్రమే చెప్పారు. ! ప్రతిపక్షంవారు డిమాండు చేశారు. అసలు రెవిన్యూను గురించే మొత్తం సర్వేదానిని ఎందుకు ఆలోచించరు అన్నారు రాజేశ్వరరావు గారు. కె. ఎస్. [illegible] దృష్ట్యా ఆలోచించమని లేకపోతే సుబ్బయ్య గారు చెప్పినట్లు సర్వే [illegible] అయింది [illegible] ఆలోచించమని అని వారు అన్నారు ! [illegible] అటువంటి ఆలోచన ఉన్నది. కె. ఎస్. [illegible] [illegible] రాజేశ్వరరావుగారు [illegible] [illegible] జరిగింది. [illegible] [illegible] ఉన్నాయి అన్న [illegible]

గురించి యోచన చేయలేదు. వ్యక్తిగతంగా నేను ఆ భావానికి వచ్చాను. లేదా దానిని కూడా ఆవరణలో పెట్టాలి అంటే ఆలోచిస్తాము కూడా. అసలు ఈ పన్నుల వాదానికి స్వస్తి చెప్పాలి అని నేనుకూడా ఒప్పుకుంటున్నాను. రాయలసీమలో 5 ఎకరాలకి ఎకరానికి 4 రూపాయల చొప్పున 20 రూపాయలు డ్రై కాంపొనెంటు అయితే వెస్టు గోదావరిలో సుమారు 2 1/2 ఎకరాలకు 75 రూపాయలవరకు, ఇవ్వడం జరుగుతోంది. అంటే అక్కడ వెస్టు గోదావరిలో, ఈస్టు గోదావరిలో ఒక చిన్న రైతుకి 75 రూపాయలు ఈ ప్రభుత్వం ఇస్తే ఇక్కడి రాయలసీమలో ఒక 20 రూపాయలవరకే ఇచ్చే అవకాశం ఉంది. ఆ తారతమ్యాలు ఉన్నాయి. ఇలాంటి నిర్ణయం తీసుకోవడంవల్ల అటువంటి తారతమ్యాలు ఉన్నాయి. కాని అట్లా కాకుండా ఈ శిస్తు వాదాన్నే రద్దుచేసివేద్దాము అని చెప్పి అధికారులతో కూడా కమిటీ వేసి తొందరగా మాకు సలహాలు ఇవ్వండి వెంటనే దీనికి నిర్ణయాలు తీసుకోవాలి అని కూడా అన్నాము. సుబ్బయ్యగారు వర్చేజి టాక్సు అన్నారు, కాని మేము ఇంకా అగ్రికల్చరల్ మార్కెటింగు ఆర్గనైజు చేస్తున్నాము. ఇది త్వరలో చేస్తె మంచిది అని కూడా ఆలోచిస్తున్నాము. ఒకసారి ఎప్పుడో ముఖ్యమంత్రిగారు ఇది ఒక సభలో ప్రజలముందర చెప్పడం జరిగింది మేము ఈ విధానానికి స్వస్తిచెప్పి, ఒక నూతన విధానాన్ని చూసి, అందరికీ సమానంగా రాయితీలు ఇచ్చేట్లు చేయాలనే భావం మాత్రం ఈ ప్రభుత్వానికి ఉంది. కానీ ఇప్పుడు తీసుకున్న ఈ నిర్ణయంవల్ల కొన్ని వేలమంది లాభపడతారు. అందువల్లనే ప్రభుత్వానికి రావలసిన శిస్తు 8 కోట్ల రూపాయలు రాకుండా పోతున్నది. ఈ శిస్తువల్ల సుమారు ఒక కోటి రూపాయలు విద్యా సెస్సు ప్రభుత్వ రియంబర్సు చేయవలసియుంటుంది. సుమారు 4 కోట్ల రూపాయల దాకా ప్రభుత్వం నష్టపడినా, వచ్చే రాబడి తగ్గినా చిన్న రైతులకు ఇది ఉపయోగపడుతుంది అనే భావంతో చేసిన ముఖ్యమైన నిర్ణయం. మా ప్రభుత్వం ఉద్దేశ్యం మాత్రం ఈ శిస్తుల విషయంలో చాలా రేషనల్ గా ఆలోచించి చేయాలని. త్వరగా ఆలోచించి సభముందు పెట్టడానికి కూడా ప్రయత్నం చేస్తాము. భాట్టం శ్రీరామమూర్తిగారు జాయింట్ పట్టాలు విడదీయలేదని ఒక పెద్ద అపవాదు వేశారు. నేను చేసింది మంచిదని చెప్పడంలేదు. కానీ దీనికంటే మంచిది ఏమన్నా ఉంటే సలహా ఇవ్వమని చెప్పాను. నేను ప్రభుత్వ పక్షంలో ఉన్నవారి కయినా. ప్రతిపక్షంలో ఉన్నవారికయినా ఒకటే మనవిచేస్తున్నాను. మీరు చెప్పిన మాటలు పెడచెవిన పెట్టడం మా ఉద్దేశ్యంకాదు. సలహాలు ఇవ్వమని కోరుతున్నాను. తిట్లే కాకుండా సలహాలు కూడా ఇవ్వమని మనవిచేస్తున్నాను. తిట్టడమే పనిగా పెట్టుకోకుండా సలహాలు కూడా ఇవ్వమని కోరుతున్నాను. భాట్టం శ్రీరామమూర్తిగారికి మనవిచేశాను మీరు జాయింట్ పట్టాలు విడదీసే ఏలా చేయాలో సలహా ఇవ్వండి మేము ఆలోచిస్తాము మా అధికారులతో అని. ఇప్పుడు ఉన్న పద్ధతి అల్లా నలుగురైదుగురు రైతులు చేరి ఒకటే జాయింట్ నెంబరు ఉన్నప్పుడు, వాళ్లు వెళ్ళి తాసిల్దారు దగ్గిర డిక్లేర్ చేసి, జాయింట్ పట్టాలో ఉన్నామని జాబితా వ్రాసి ఇస్తె ఆ ఎక్స్టెంట్ వరకే శిస్తు కట్టడానికి...

శ్రీ గౌతు లచ్చన్న:—ఈ విషయంలో రెవెన్యూ అథారిటీస్ లోకల్ గా గానీ జిల్లాలలో గానీ ఎవరి దగ్గర ఎంత భూమి ఉన్నదో అంతా శిస్తు వసూలు

చేస్తున్నారు, పట్టాదారు అయినా కాకపోయినా. అది ప్రాతిపదికగా తీసుకొని ఎవరికి వారికి డిమాండు నోటీసులు ఇచ్చికదా వసూలు చేయాలి. ఎవరి పొజిషన్‌లో ఎంత ఉన్నదో లోకల్ రెవెన్యూ వారికి తెలుసు, దానికి మరొక స్టేట్‌మెంట్ వీరు ఇవ్వాలనే కండిషన్ పెడితే ఈ అమాయక రైతులు దెబ్బ తింటారు. వాస్తవంగా ఈనాడు వారి దగ్గిర ఎంత పొజిషన్ ఉన్నదో అదే బేసిస్‌గా తీసుకొని ఈ శిస్తు వసూలు విధానం అమలుపరిచితే దానికి ఇది సరైన సలహా అవుతుందికదా మంత్రి చెప్పాలి.

11-10 a. m. శ్రీ పూల సుబ్బయ్య :—కరణాల దగ్గిర అవర్జా ఉంది, 14 ఎకౌంట్ ఉంది ఈ రెండు చూసి ఎవరికి ఎంత ఉన్నది అనేది నిర్ధారణ చేయవచ్చు కదా. ఆ విధంగా మంత్రి ఆచరణలో పెడతారా ?

శ్రీ ఎన్. జనార్థనరెడ్డి :—కరణం కంటే కూడా నేను ముందుకువెళ్ళి ఎవరైతే శిస్తు కట్టాలో వారు డిక్లరేషన్ ఇవ్వాలని......

శ్రీ పూల సుబ్బయ్య :-అది సాధ్యంకాదు. వీటిపైన ఆధారం చేసుకొని చేయాలి.

శ్రీ ఎన్. జనార్థనరెడ్డి :—నా దగ్గిర డ్రైయ్ కంపోనెంట్ ఏ జిల్లాలో ఎంత ఉంది అనేది ఉన్నది. దానిలో అతితక్కువ అనంతపురంలో రూ. 4.92 అంటే 5 ఎకరాలకు సుమారుగా 20 రూపాయలు చిల్లర వస్తుంది. హయ్యెస్టు కంపోనెంట్ 14.44 పైసలు. దీనికి వాటర్ రేట్ కూడా రూ. 87 ఉంది. నేను చెప్పిన తీరులో వాటర్ రేట్ గురించి యోచన చేయకుండా మనం వేరే విధంగా రేషనలైజ్ చేయాలి. పర్చేజ్ టేక్స్ లాంటి దానిగురించి యోచన చేస్తున్నాము. వెంకయ్యనాయుడుగారు చెప్పారు ఈ ప్రభుత్వ చెప్పినమాట ఏదీ నెరవేర్చలేదు అని. నేను వారికి చెప్పినమాట నెరవేర్చి వారిదగ్గిర సర్టిఫికేటు కూడా తీసుకువచ్చాము నెల్లూరు జిల్లాలో. అందువల్ల ఈ ప్రభుత్వం చెప్పిన మాటకు నేను ఎప్పుడూ కట్టుబడి ఉండడానికి ప్రయత్నం చేస్తున్నాను. మీ సహకారం అందులో కావాలి. ఆళ్వార్ దాస్‌గారు ఈ లాండ్సులో డిఫరెన్సెస్ ఉన్నాయని అన్నారు; ఉన్నాయి. వాటికికూడా స్వస్తిచెప్పాలంటే ఇదేమార్గం స్వరాజ్యంగారు ఇది ప్రజలవాణి, ప్రజలవాణి వినిపిస్తుంది అన్నారు నేను మొదట్లోనే మనవిచేశాను. పొరపాటుగా కొందరు అర్థం చేసుకున్నారు. పెద్దలు కొంతవరకు సరిగ్గా అర్థం చేసుకున్నారు కానీ ఇప్పుడు అడుగుతున్నారు ఈ రాయితీలు పెంచాలని. వీటి గురించి క్షుణ్ణంగా ఆలోచించి అవసరం అయితే పెద్దలు సుందరయ్యగారు, అన్నన్నగారులాంటి అనుభవజ్ఞుల సలహాలు తీసుకొని ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయం తీసుకొని, కొత్తరకమైన టేక్స్ వేసి, దేశంలోనే కొత్త పంథాలో పోవాలనే ఆలోచన ఉంది.

శ్రీ పి. హెచ్. రామేశ్వరరావు :—వచ్చే శాసనసభ సమావేశాలలోగా సంప్రదింపులు పూర్తిచేసి ఈ పద్ధతిలో ఉన్న భూమిశిస్తు విధానాన్ని మార్చి, పరిశాస్త్రీయమైన విధానాన్ని పెట్టడానికి మంత్రి హామీ ఇస్తారా ?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :— మాకు ఉద్దేశ్యం ఉందని చెప్పాను. మళ్ళీ పెట్టాలనే ఉద్దేశ్యం లేదు. ఒక మంచి పని చేయాలనే ఆశయం ప్రభుత్వానికి ఉంది. ఇది ముఖ్యమంత్రిగారి దృష్టిలో కూడా ఉంది. వచ్చే సమావేశంలోగా చేస్తామని ఈ సభ ముందు నేను కమిట్ చేయలేదు. ఈరోజు నేను అధికారులతో మాట్లాడు తున్నాను. యోచన చేస్తున్నాము. ఎంత త్వరగా అవుతుందో చెప్పలేను. అవసరమైతే ఇంకా ముందుగానే చేస్తామేమో. లచ్చన్నగారు రాజపేట తాలూకాలో జనవరి, ఫిబ్రవరి అని ఉంటే నవంబరులో వసూలు చేశారు ఈ సంవత్సరం శిస్తు వసూలు చేశారా అని అడిగారు. వారే చెప్పారు మళ్ళా వైజాగ్‌లో ఇది దృష్టికి తీసుకురాగానే నిలిచిపోయింది అన్నారని. వారు ఒక అభియోగం చేస్తున్నారు. షీటి మీద మీరు ఏమన్నా సీక్రెట్‌గా ఆదేశాలు పంపించారా, లేకపోతే వారు ఎందుకు అలా చేస్తారు అని. సీక్రెట్‌గా చేయవలసిన అవసరం లేదు. ఏ జి. ఓ. పంపించినా మీముందు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాను. ఎక్కడైనా పొరబాట్లు జరిగితే విచారించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ఆ హామీ ఇస్తున్నాను. అయ్యపురెడ్డిగారు ఒక శిస్తు రసీదు కూడా తీసుకువచ్చి నాకు చూపించారు. దాని గురించి కూడా యోచన చేస్తున్నాను. వారే అన్నారు ఇది ఆఫీసరు డైరక్షనుతో కాకుండా స్థానికమైన కతులతో జరిగిందేమోనని. అది కూడా విచారిస్తానని మనవిచేయడం జరిగింది.

శ్రీ ఎమ్. వి. ఎస్. సుబ్బరాజు (కొత్తపేట) :—ఇప్పుడే పశ్చిమ గోదావరి జిల్లా నుంచి ఒక రిప్రెజంటేషన్ వచ్చినది. తణుకు తాలూకా, మండపాక గ్రామ సర్పంచ్ శ్రీ వి. శ్రీనివాసరావు నుంచి. వారు ఇవ్వవలసిన శిస్తు గురించి ఆర్. ఐ. తాసిల్దారు, ఆర్. డి. ఒ. వారు ఇంటిలో లేని సమయంలో ఇంటికి వచ్చి శిస్తులు కట్టమని వత్తిడి చేసి, రేపు సాయంత్రంలోగా కట్టకపోతే జప్తు చేస్తామని చెప్పి కేసు నమోదు చేయించారు. మరుసటి రోజు పోలీసు బలగంతో వచ్చి అవమానం చేశారు. ఈ రకంగా జరుగుతుంటే హౌసును కూడా మభ్యపరుస్తుంటే ఏమి న్యాయం ? మంత్రిగారికి ఇది ప్రివిలేజిగా తీసుకోవాలి.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :— మభ్యపరచేది లేదు. కొన్ని సందర్భాలు నా దృష్టికి తీసుకువస్తే చర్య తీసుకుంటానని చెప్పాను. ఇందులో మభ్యపరుస్తున్నది ఏమి ఉంది ? ఇప్పుడు వారు చెప్పిన విషయం కూడా వారి దగ్గర నుంచి ఆ కాగితం తీసుకొని చర్య తీసుకుంటాను. పాస్ బుక్స్ విషయం చెప్పారు. ప్రతిపక్ష సభ్యులు ముఖ్యమంత్రిని కలుసుకొని, రెవెన్యూ మంత్రితో సంప్రదిస్తామని ఒక డేట్ పెట్టారు. ఆ రోజున శాసనసభ్యులు ఎవరూ రాలేదు. కానీ ప్రతిపక్ష నాయకులు తిమ్మారెడ్డిగారు రావడం జరిగింది. వారు చేసిన సూచనలు ఏమంటే ఇప్పుడు ఉన్న పాస్‌బుక్స్ అవి స్టాట్యుటరీ ఫంక్షన్సు కాకపోయినా రికార్డు ఆఫ్ రైట్సు చేయడానికి చాలా ఆలస్యం అవుతుంది కాబట్టి ఆ షోట్ బుక్స్ ఇవ్వండి ఒక రూపాయి వసూలు చేసి అని. కొంతమంది అది ఏమీ ప్రయోజనం లేదు ఎందుకు అన్నారు. కానీ అయినా ఇచ్చేయ్యండని అడిగి కోరినందువల్ల ఇప్పుడు ఉన్నవి కొన్ని తాలూకాలలో డిస్ట్రిబ్యూషన్ జరుగుతున్నది. ఇంకా

కొన్ని లక్షలు ప్రింట్ కావాలి. ప్రింట్ చేయించి త్వరగా ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ కె. వి. సిద్దయ్య :—ఈ పాస్ బుక్స్ ఎలా ఉండాలి అని నేను ఒక సమూనా పంపించాను. దానిని ఏమన్నా పరిశీలించారా ?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :— నేను దానిని పరిశీలనకు డిపార్టుమెంట్‌కు పంపించడం జరిగింది. ఈ ప్రభుత్వం రైతులను బాధించడానికి ప్రయత్నం చేస్తున్నది అని చెబితే అది పొరబాటు. ఈ ప్రభుత్వం చిన్నకారు, సన్నకారు రైతులు, మరియు పెద్ద రైతుల నిజమైన కోర్కెలపట్ల సానుభూతి చూపిస్తూ, అన్ని విషయాలలో మేము చర్య తీసుకుంటున్నామని మనవిచేస్తున్నాను, ల్యాండు రెవిన్యూ కలెక్షన్‌లో ఎక్కడైనా, ఏ సంఘటనలైనా ఉంటే నా దృష్టికి తెస్తే విచారిస్తాను. వసూళ్ళ విషయంలో మేము ఎంతో ఉదారంగా ఉన్నాము. వారు చెప్పారు ఇంత రాద్ధాంతం 36 కోట్లు 40 కోట్లకా అని.

శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరాజు :—అలాంటప్పుడు రద్దు చేయరాదా?

11-20 a. m. శ్రీ యన్. జనార్ధనరెడ్డి —రద్దు చేయాలన్న తలంపు. వేరే విధమైన టాక్సేషన్ చేయాలనే ఉద్దేశం మాకు ఉందని చెప్తున్నాను అందువల్ల ఆ ప్రయత్నం ఉందని చెప్పాను. సభలో ఈవైపున, ఆవైపున ఉన్న గౌరవ సభ్యులందరూ సభ ముందు పెట్టిన ఈ అమెండుమెంటును ఏకగ్రీవంగా ఆమోదించి, తిరిగి మేము తీసుకోబోయే చర్యలకు తమ ప్రోత్సాహం, సలహాలు ఇవ్వవలసినదిగా మీ ద్వారా వారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—రెవెన్యూ మంత్రిగారు, శాసనసభలో బలవంతముగా శిస్తు వసూలు చేసే పద్ధతి లేదని గవర్నరు గారి ప్రసంగము చేసిన తరువాత, కొన్ని సంఘటనలు జరుగుతున్నాయని వారి దృష్టికి వచ్చినప్పుడు 12వ తేదీ సాయంత్రము వైర్‌లెస్ మెసేజ్ ఇచ్చినట్లుగా శాసనసభలో చెప్పారు. తరువాత దృష్టాంతాలు ఏమయినా జరిగినట్లయితే వారి దృష్టికి తీసుకురమ్మని కూడా చెప్పారు. 7వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరిగిన ఉదంతాల గురించి కొన్ని బయట పెట్టారు. భట్టం శ్రీరామమూర్తి గారు కొన్ని ఇచ్చారు వైర్‌లెస్ మెసేజ్ ఇచ్చిన తరువాత 13వ తేదీ ఉదయం అది అందినదో లేదో అని నేను మా కలెక్టరుగారికి ఫోన్ చేస్తే వైర్‌లెస్ మెసేజ్ 12వ తేదీ సాయంత్రం వచ్చిందని అన్నారు. మరి నెల్లూరు జిల్లా కలక్టరుకు 12వ తేదీ సాయంత్రము వైర్‌లెస్ మెసేజ్ అందినప్పుడు కర్నూలు జిల్లా కలక్టరుకు కూడా అంది ఉండాలి కదా. 13వ తేదీ ఉదయం కర్నూలులో జప్తులు జరిపారు. నిన్న పశ్చిమ గోదావరిజిల్లా మండపాక గ్రామంలో జరిగాయని సుబ్బరాజుగారు బాధ్యతాయుతంగా చెప్తున్నారు రైతు పక్షాన మేము ఉన్నామని చెప్పి ఈ ప్రభుత్వం రైతుల వంతే వచ్చిన రెవిన్యూ మంత్రి జనార్దనరెడ్డిగారు, ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు ఇచ్చిన ఉత్తర్వులను ధిక్కరించి ఎవరయితే ఈ అక్రమ చర్యలకు పాల్పడుతున్నారో,

వారిపైన ఏ విధమైన చర్యలు తీసుకుంటారో స్పష్టముగా సభాముఖంగా తెలియ చేస్తారా ?

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :—ఇప్పుడు వారు డిక్లరేషన్ గురించి చెప్పారు డిక్లరేషన్ అంటే ఒకని పేర పట్టా ఉండి మిగతా వారంతా డివైడు చేసుకున్న వారే కదా, వీరంతా రెండున్నర ఎకరాల క్రిందికి వస్తారు. అటువంటి వారికి డిక్లరేషన్ను చేసేదానికి టైము ప్రకటించారా, లేక ఎప్పుడయినా డిక్లరేషను ఇవ్వచ్చునా. టైము ప్రకటించినట్లయితే, గ్రామాలలో అవిద్యావరులు ఎక్కువగా ఉన్నారు కాబట్టి దీనికి ఆలస్యం అవుతుంది. మాగాణికి రు.9 పన్ను కూడా ఉన్నది రు.9 నుంచి రు. 12, రు.18 రు. 21 కూడా ఉన్నది తెలంగాణా ప్రాంతములో. మరి ఈ రు.9 ఉన్న దానికి కూడా నీటితీరువ ఎట్లా జమపడతారో? యిన్క్లూడ్ చేస్తారు ఇది నాకు అర్థంకావడంలేదు. ఎందుకు రూ. 9 ఖచ్చితముగా ప్రమాణిక వున్నది. రూ. 12 మీదే వుంది అందులోను నీటి తరువాత పన్ను లేదు. ఖచ్చితమైన పన్ను నుంచి 20 శాతం రెవెన్యూ పన్ను తీసివేస్తున్నామని ప్రభుత్వం అంటున్నది. తీసేసేదానికిఈ నీటి తీరువ పన్ను అదనముగా ఎందుకు? ఇందులో ఖచ్చితముగా ఒకటే పన్ను రెవెన్యూ పన్ను కాబట్టి-నీటి తీరువ లేదు కాబట్టి-దీనిని తీసేసే దానికి హామి ఇస్తారా?

శ్రీ గౌతులచ్చన్న :—అధ్యక్షా, ఇప్పుడు డ్రై రేటు అనంతపురములో ఉన్నది మంత్రిగారు సెలవిచ్చారు. అసలు లోయెస్టు డ్రై రేటు మన రాష్ట్రంలో ఎక్కడ ఉన్నది? విజయనగరం తాలూకా, భీమునిపట్నం తాలూకాలలో డ్రై రేటు ఎంతోవుందో సెలవివ్వగలరా? 5 ఎకరాలు దాటిన రు.10 లాండు రెవెన్యూ మరి 5 ఎకారాలు మించి ఉన్నచోట ప్రభుత్వం ఇప్పుడు చట్టములో ఏదయినా సవరణ చేయలేదు కదా, దానిని ఎట్లా సవరిస్తారు? 5 ఎకరాల మెట్ట భూమి రు.10 లోపుగా లాండు రెవెన్యూ ఉన్న మెట్ట 5 ఎకరాలకు లోపుగా ఉన్నప్పుడు 10 ఎకరాలు అయ్యే దానికి-5 ఎకరాలకు మించి వసూలు చేయకూడదని ఇప్పుడు చెప్పిన చట్టములో స్పష్టముగా లేదు. ఇదివరకే ఒక చట్టము ఉంది దానికి మరొక చట్టము తెచ్చారు. దానిని ఈ చట్టముసూపరసెడ్ చేస్తున్నదని కాని లేకపోతే ఆ చట్టానికి అదనముగా ఇప్పుడు పెట్టిన బిల్లు ఉంటుందని క్లారిఫికేషన్, లేదు. అందువల్ల విజయనగరం తాలూకా, చీపురుపల్లి తాలూకాలో ఉన్న డ్రై రేటు ఎంత?-రు.10 లాండు రెవెన్యూ చెల్లించాలి అంటే అక్కడ మెట్ట భూములు ఎన్ని ఎకరాలు అవుతాయి? అసిద్ధంగా ప్రభుత్వం పరిశీలిస్తుందా అదయినా సెలవిస్తారా? రైతుల గురించి సదుద్దేశము మాకు ఉందని, మంత్రిగారు అంటున్నారు. నాకు జ్ఞాపకం ఉన్నంతవరకు-నేను ఏ సభలోనూ మధ్య కొన్నేళ్లు లేకపోయినా-మంత్రి అన్న వారు దురుద్దేశము ఉన్నదని చెప్పిన వారు ఇంతవరకు పుట్టలేదు. అందరూ సదుద్దేశముతోనే ఎప్పటికైనా ప్రతిఫలం చేస్తాము అంటున్నారు, దానికి టైములేదు. సదురుద్దేశము ఉన్నదని చెప్పిన వారు పుట్టలేదు. దుర్దేశముందు పుడతారని నేను అనుకోను. మాకు సదుద్దేశము ఉంది అంటున్నారు. సదుద్దేశము ఉందని చెప్పిన ఒక్కొక్కరే వెళ్ళిపోతున్నారు. మంత్రులు వస్తున్నారు-కాని అది ఆచరణలోకి మాత్రం రావడం లేదు. అందువల్ల గౌరవ

సభ్యులు కోరినట్లుగా ఈ లాండు రెవెన్యూ విషయమై ఒకలిమిట్ పెట్టి దీనిని పునరాలోచించి ఒక నిర్ణయానికి వస్తామని మంత్రిగారు సెలవివ్వగలరా ? రైతులకు సంబంధించినంతవరకు నేను మొన్ననే తమకు మనవిచేశాను. ఇన్‌కమ్ టాక్సుగురించి నాకు తెలిసినంతవరకు ఢిల్లీలో చెపుతున్నారు. 28వ తేదిన ప్రకటన రావచ్చు. రు.10 పది వేల మినిమమ్ స్లేబ్‌ను రు.15 వేలకు పెంచుతున్నారు. రు.15 వేల నెట్ ఇన్‌కమ్ వచ్చేవరకు టాక్సు లేకుండా చేయవచ్చు. ఇప్పుడు రు.25 వేల టర్నోవర్ వరకుయస్.టి స్లాబు ఉంది. అదేవిధంగా ఒక రైతుకు రు 25 వేల విలువ కలిగిన పంట పండే భూముల వరకు పన్ను లేదని అన్న ఆ ధర్మం రైతులకు వర్తించదా? అది వర్తించడానికి ఈ సమస్యలో ఏమయినా చోటు ఉంటుందా? రు.25 వేల టర్నోవరు వరకు వ్యాపారము చేసిన వారికి టాక్సు లేకుండా చేయగలిగిన సదుద్దేశము అక్కడ అమలులో ఉన్నప్పుడు ఈ రైతుభూమిని నమ్ముకొని పంట పండించి సమాజాన్ని, దేశాన్ని బ్రతికిస్తున్నాడే, దేశానికి వెన్నెముక అని చెప్పి పాటుపడిన ఈ ప్రభుత్వం ఎందుకు దీనిని రైతులకు వర్తింపచేయదు? ఇన్‌కమ్ టాక్సు మాదిరిగా కనీసం ఇన్ని ఎకరాలు మెట్ట ఉండాలి అని లాండు సీలింగుగా పెట్టినట్లుగానే ఒక కుటుంబానికి జీవనానికి అవసరమైనభూవసతి పొందే వరకుశిస్తు మినహాయిస్తామనే సిద్ధాంతాన్ని ఈగవర్నమెంటు అంగీకరించాలి.

నేను మొన్న చెప్పిన సంకెల సంఘటనకు మంత్రిగారు సమాధానం ఇవ్వలేదు. ముఖ్యమంత్రిగారు మూడవ తేది వెళ్ళిన తరువాత 4,5,6 తేదిలలో అక్కడ అప్పులు జరిగాయి. వారు 6వ తేదిన రాజం వెడితే అక్కడ ముఖ్యమంత్రిగారికి మెమొరాండము ఇచ్చిన తరువాత 4,5,6 జరిగినవి అన్నీ సభలో స్పష్టముగా మనవి చేశాను శాసనసభలో చెప్పిన దానికి ఏమయినా వ్రాసుకొని దాని గురించి విచారణ చేసే పద్ధతి ఏమయినా ఉంటుందా? ఈ విషయంలో దయచేసి చెప్పు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఇ. సుబ్బారావు (కూచిపూడి) :—అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు జాయింటు పట్టాలో ఉన్నటువంటి వారు డిక్లరేషన్ ఇవ్వాలంటే ఏ పట్టాలో ఎవరికి ఉందో వారికి తెలియదు. మరి గ్రామ రికార్డులలో మాత్రం ఏప పట్టాలో ఎంతమంది జాయింటు పట్టాలో ఉన్నారో వారికి తెలుసు కాబట్టి దానికి ప్రత్యేకంగా రెండు, మూడు నెలల ప్రోగ్రాము వేసుకొని తహసిల్దారు వారి స్టాఫును వదిలి చేసి గ్రామాలలో డిక్లరేషన్సు తీసుకుంటే మంచిది కాని గ్రామాలలో ఉన్న రైతులను ఇమ్మంటే అసలు ఏపట్టాలో జాయింటు పట్టాలో వారికి తెలియదు. అటువంటప్పుడు వారు ఎట్లా డిక్లరేషను ఇస్తారు?

శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా, మంత్రిగారు మిగిలిన రెండున్నర ఎకరాలు, అయిదు ఎకరాల గురించి వచ్చే సెషన్‌లో ఎప్పుడో తీరిక ఉన్నప్పుడు సాధ్యమైనంత త్వరగా పెడతాము అంటున్నారు. దాని గురించి ఫూ ఫార్టీ అమెండుమెంట్సు ఉన్నాయి. వాటిని ఓటింగులో ఏమి చేస్తారో చూస్తాము. కాని ఇప్పుడు ఈ బిల్లును కూడా వారు ఏ మేరకు ఇవ్వదలచుకున్నారో దాని

కూడా అమలు పరచదలచుకుంటే ఈ పట్టాలు అన్నది దానికి డిక్లరేషను మార్గం కాదు. దానికి డిమాండు నోటీసు ఇవ్వకుండా పన్ను వసూలు చేసే దానికి వీలు లేదు. పన్ను కట్టవలసిన అవసరం లేదు. డిమాండు నోటీసు ఇచ్చినప్పుడు ఎవరెవరికి ఎంతెంత భూమి ఉందో ఆ డిమాండును బట్టి డిమాండు నోటీసు ఉంటుంది. అందుచేత జాయింటు పట్టాలో ఉన్న వారి మీద ఎవరో ఒకరిని కట్టమని, అందరిని కట్టమని కాకుండా జాయింటు పట్టాలో ఉన్న వారి దగ్గర నుంచి ఎవరికి ఎంత భూమి ఉందో ఆ రకంగా నోటీసు ఇస్తేనే పన్ను. అప్పుడు రెండున్నర ఎకరాలు మాగాణి ఉందా, 5 ఎకరాల మెట్ట ఉందా అనేది ఆటోమేటకుగా తెలుస్తుంది. అందుచేత రికార్డు ఆవ్ రైట్సు, జాయింటు పట్టాలు విడగొట్టడం 11-30 a. m. చేసే లోపల ఈ చటాన్ని అమలు జరపదలచుకుంటే కలక్టరు ద్వారా గ్రామ కరణాలు ఎవరికి డిమాండు నోటీసు యివ్వకుండా పని చేయవద్దు. ఫలానా పట్టాలో యింత భూమి అని చెప్పి డిమాండ్ నోటీసు యిస్తే తప్ప అది అమలు జరగదు. అది లేకుండా డిక్లరేషను యివ్వాలంటే అయ్యేది కాదు. రెండవది, మంత్రిగారు ఒక క్లారిఫికేషన్ యిచ్చారు. అమలాపురం తాలూకాలో డ్రై కంపొనెంట్ 14 రూపాయలు వున్నది అని. 1961 లో వెట్ లాండు ఎసెస్మెంటు క్రింద డిస్కషన్ చేస్తున్నప్పుడు కొన్ని కొన్నిటిలో 14, 15 వున్నది. జనరల్ క్లాజ్ డ్రై కంపానెంటు తీసివేస్తాము అని వున్నది. ఎక్స్ప్లనేషనులో డ్రై కంపానెంటు కన్సాలిడెటెడు వెట్‌లో 1/5 వ వంతు అని డిఫైన్ చేశారు. తూర్పుగోదావరిజిల్లాలో 30 రూ లు 35 రూ.లు, నీటి తీరువ 15 రూపాయలు మొత్తం 45 రూపాయలు. 45 రూపాయలలో కన్సాలిడేటెడ్ లోపల 125 వంతు అంటే 8 రూపాయలు అవుతుంది. కన్సాలిడేట్ చేయకముందు యిదివరకు డ్రై కంపానెంటు 14 రూపాయలు. ఆ 14 రూపాయలు మినహాయింపు చేయడంలేదు. ఎక్స్ప్లనేషనులో 5 వ వంతు అన్నారు. 9 రూపాయలు యిస్తున్నారుగాని 15 రూపాయలు యివ్వడం లేదు 9 రూపాయలు అనేది కాకుండా డ్రై కంపానెంటు యింతకన్న ఎక్కువ ఉన్నట్లయితే మీకు అనుకొన్న వరకు అయినా నెరవేరుతుంది. డ్రై కంపోనెంట్ అంటే ఏమిటో కనీసం వారి ఆఫీసర్స్‌కు అయినా తెలుస్తుంది. డ్రై కంపోనెంట్ అనేది 5 వర్సెంటు కాకుండా అంతకు తక్కువ కాకుండా అంతకు ఎక్కువ ఉన్నది. ఆ రకంగా డ్రై కంపోనెంటు అందులో ఉంటే వారు చెప్పినదానికి అయినా ఉంటుంది. ఈ రెండు పాయింట్సు ఉన్నట్లయితే మంత్రిగారు చెప్పినదానికి సరిగా ఉంటుంది. లేకపోతే లేదు.

శ్రీ వి. రంగారావు (మచిలీపట్నం) :—అధ్యక్షా, పట్టాలు విడతీసి పాస్ బుక్కు యివ్వడం అనేది పెద్ద సమస్యగా చెపుతున్నారు గాని కాదు. చిత్తశుద్ధితో యివ్వాలి అనుకొన్నప్పుడు చేయవచ్చును. తాలూకా తాసిల్దారు, గ్రామంలో మునసబు కరణం ఆ గ్రామానికి పోయి రైతులతో మాట్లాడి ఏ రైతుకు ఎంత భూమి వున్నదనేది ఒకరోజు ఎంతపని అయినా చేయవచ్చును. దీనికి పాస్ బుక్కు

యిచ్చినప్పుడే మొత్తం తప్ప అట్లాయిస్తాము, యిట్లాయిస్తాము అంటే ఎట్లా చేసినా బాగా ఉండదు. చేయాలి అన్నప్పుడు చేసినప్పుడే బాగా ఉంటుంది. అది సాధ్యం అవుతుంది. అసాధ్యమైన విషయంకాదు చిన్న రైతు అనే వాడికి ఎంత డబ్బులో వాడికి సహాకారం అందించదలచుకొన్నారో అది ప్రధానమైన విషయం పొలం ఎంతో నిమిత్తం లేకుండా మొత్తం ఆంధ్రదేశంలో 25 రూపాయల లోపు శిస్తు తగ్గించేయండి. చిన్న రైతులందరికి మార్గం ఏర్పడుతుంది. హెచ్చు తగ్గులతో నిమిత్తం లేదు. అందరికి వస్తుంది. 25 రూపాయలకు తక్కువ శిస్తు అని పెట్టి వారికి తీసివేస్తే బాగా ఉంటుందని ప్రపోజ్ చేస్తున్నాను. పాస్ బుక్స్ యివ్వడం లోపటి ప్రభుత్వ విధానం చేయలేకపోయిందనే నమ్మకం వున్నది. చేయలేదని భావిస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—అధ్యక్షా, రెవెన్యూ మంత్రిగారు క్లారిఫికేషన్ యిస్తూ యింతకు ముందు 10 రూపాయలు ఎగ్జంప్షన్ ఉండేది అంతవరకు సేఫ్ గార్డ్ అవుతుందని చెప్పారు. కాని యాక్టులో ఆ విధంగా ఎక్కడా లేదు. యాక్టులో లేకుండా అడ్మినిస్ట్రేటివ్ సేఫ్‌గార్డు ఏ విధంగా ప్రొవైడ్ చేస్తారనే విషయం అర్థం చేసుకోవాలి. తెలంగాణ ప్రాంతానికి వచ్చేవరకు 10 రూపాయల ఎగ్జంప్షన్ దాదాపు 15 నుంచి 20 ఎకరాల వరకు కవర్ అయ్యే అవకాశం వున్నది. కాబట్టి 5 ఎకరాలు లేక 10 రూపాయలు Whichever is higher అనే మాట దీనితో include కాకపోయినట్లయితే అది దీనిలో రాదు అని మనవి చేస్తున్నాము. స్ప్లిట్టింగ్ ఆఫ్ జాయింట్ పట్టాస్ కాలం 16 లో క్వశ్చేన్ ఉంటుంది. క్వశ్చన్ ఆధారంగా రికార్డ్ తయారు చేయరు. అందుచేత జాయింట్ పట్టాలు విడదీయడానికి టైమ్ పెట్టినా కూడ స్మాల్ ఫార్మర్స్ ఎక్కువ సంఖ్యలో ఈ ఎగ్జంప్షన్ క్రింద వచ్చి లాభం పొందుతారు. ఈ రెండు ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీమతి బి. ధనమూర్త్యావతి (నిడుమోలు) :— గౌరవనీయులైన అధ్యక్షా, దేశానికి వెన్నెముక అయిన గ్రామాలలో ఉండే పేదవారు, చిన్న రైతులు కనుక [illegible] గ్రామాలలో ఎక్కువ రైతాంగం వెనుకబడి ఉన్నారు రెండున్నర ఎకరాలు [illegible] 5 ఎకరాలు [illegible] భూమికి పూర్తిగా శిస్తు, సెస్సులు అన్నీ తగ్గించి [illegible] [illegible] ఉన్నట్లు అవుతాము. అందుచేత రెవెన్యూ [illegible] మంత్రిగారు [illegible] చేసినట్లయితే మన రాష్ట్రంలో ఎంతో ఉప [illegible] ఉంటుందని మనవి చేస్తున్నాము.

శ్రీ ఎస్. జనార్థన రెడ్డి :—అధ్యక్షా, తమద్వారా సభ్యులు కొన్ని క్లారిఫికేషన్స్ అడగడం జరిగింది. వెంకయ్య నాయుడుగారు యిక్కడ మాట్లాడినది [illegible] లేకుండా, [illegible] చెప్పారు. వాటిని గురించి [illegible]. విఠల్ రెడ్డిగారు [illegible] 8 రూపాయలు ఉందని. నీటి తీరువా తేనప్పుడు తప్పకుండా ఎగ్జంప్షన్ వస్తుంది.

శ్రీ పి హెచ్. విఠల్ రెడ్డి :—ఇప్పుడు చిన్న చిన్న కుంటలు ఉన్నాయి. దాని [illegible] రూపాయలు ఉన్నవి. 12 రూపాయలు ఉన్నది. దానికి [illegible]

అనే లెక్క లేదు. అడిషనల్ వెట్ ఎసెస్‌మెంట్ యాక్టు ప్రకారం లేదు. అడిషనల్ వెట్ ఎసెస్‌మెంట్ యాక్టులో ఏమి ఉన్నది అంటే—6 నెలలు గ్యారంటి నీళ్లు ఇచ్చేదానికి 18 రూపాయలు ఉన్నది. 6 నెలలకు తక్కువ గ్యారంటీ నీళ్ళు ఇచ్చేదానికి 9 రూపాయలు, దానితోపాటు 12 రూపాయలు ఉన్నది. నీటి తీరువా లేనేలేదు. అటువంటి కేసులు ఉన్నట్లయితే పూరా ఎగ్జంప్షన్ యివ్వడానికి మంత్రి గారు ఆలోచిస్తారా ?

శ్రీ ఎన్. జనార్థనరెడ్డి :—వారు చెప్పినది పరిశీలిస్తాను. విజయనగరం తాలూకా విషయం అచ్చన్నగారు చెప్పారు. ఆ డిటెయిల్స్ లేవు. జిల్లా వారిగా ఉన్నాయి. విశాఖపట్టణం జిల్లాలో లోయస్టు—యావరేజ్ న-88 నయాపైసలు. హయ్యస్టు రు 6-28 పైసలు. చీఫ్ మినిస్టర్ గారు వెళ్ళినప్పుడు, ఆయన వచ్చేసిన తరువాత జప్తులు జరిగినాయని చెప్తున్నారు. సి. ఎమ్. గారికి ఏమి ఇచ్చినారో, వారు ఏమి చెప్పినారో నా దగ్గర లేదు. వారు జప్తులు చేయవద్దని చెప్పినారో, ఏమి చెప్పినారో యిక్కడ సభాముఖంగా చెప్పడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. అచ్చన్నగారు దురుద్దేశ్యాలు, సదుద్దేశ్యాలు గురించి చెప్పారు. దురుద్దేశ్యంతో ఏ మంత్రి చెప్పి ఉండడు. సదుద్దేశ్యంతోనే చెబుతారు. వారు అనుభవం కలిగినవారు. ఆ కుర్చీలో ఉన్నారు. వారు చెప్పలేదు. దురుద్దేశ్యం ఉంటే పోతారు అని చెప్పినారు. పెద్దలు ఆశీర్వదించారు 6 ఏళ్లు ఉంటారని. 6 సంవత్సరాలు మాకు లీజ్ యిచ్చారు. సదుద్దేశ్యంతో ఉన్నట్లు కర్థమయి పోతాను.

శ్రీ గౌతు అచ్చన్న :-అధ్యక్షా, నేను అడిగినదానికి సమాధానం చెప్పకుండా 11-40 a.m.
వారు దాట వేస్తున్నారు. ఒక టైము లిమిట్ పెట్టి, ఫలానా టైములోపల చేస్తామని వారు చెప్పాలి.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :— ఈ రోజే ఆఫీసర్స్‌తో మీటింగు పెడుతున్నాం, ముఖ్యమంత్రిగారు వున్నారు, క్యాబినేట్ డెసిషన్ తీసుకోవాలి, యీరోజే ఆఫీసర్స్‌తో మీటింగు ఏర్పాటు చేస్తున్నాం. తప్పకుండా ఆ విషయం ఆలోచిస్తామని నేను మనవి చేశాను.

ఇంక, సుందరయ్యగారు చెప్పిన జాయింట్ పట్టాలు విడదీసే విషయం కూడా పరిశీలన చేస్తామని మనవి చేస్తున్నాను, అలాగే డిమాండు నోటీసుల విషయం కూడా పరిశీలన చేస్తామని మనవి చేస్తున్నాను. ఇంకా కన్‌సాలిడేటెడ్ వెట్ ఎసెస్‌మెంటు నవ్‌ఫిష్తు వల్ల వచ్చే యిబ్బందుల గురించి వారు చెప్పారు. డైరీకాంటో వెంట్‌గా ఎక్కడ చూపించారో అక్కడ డైరీకాంటో వెంటుగానే యివ్వటం జరుగుతుంది కన్‌సాలిడేటెడ్ వెట్ ఎసెస్‌మెంటు తుమ్మచోట యావరేజ్ తీసి ఫిక్సు అని నిర్ణయం చేయడం జరిగింది.

శ్రీ గౌతు లచ్చన్న:-నేను ఇది యాక్టులో పొందపరచక పోతే ఎదురయ్యే లీగల్ కాంప్లికేషన్స్ గురించి మనవి చేశాను. ప్రకాశంగారు పది రూపాయలని ఎగ్జంప్షన్ యిచ్చిన లాండ్సుకు సంబంధించి- అక్కడ లాండ్ రెవిన్యూ, అయిదెకరాలకు మించి వున్నప్పటికియిది వర్తించదు అని మీరు ఎట్లా సవరించబోతున్నారు? లోయెస్ట్ శ్రీకాకుళం జిల్లాలో 13 పైసలు వుంది. అప్పుడది అయిదెకరాలకు మించిపోతుంది పది రూపాయలు కావడానికి, ఏవిధంగా దీనిని సవరణ తీసుకు వచ్చి వాటిని ఎగ్జంప్షన్ యిస్తారో వారు తెలియజెయ్యలేదు.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి--ఒరిజనల్‌గా యీవిధంగావుంది, "Eervy pattadar who is liable to pay for the fasli year which commonced on the first day of July, 1967, or for any subsequent fasli year, on all the land held by him, an aggregate amount not exceeding rupees ten to-wards the land revenue and additional land revenue shall exempt from the land revenue. .." దీనిలో ఎలాంటి మార్పు చేయడం లేదు. ఇన్ఎడిషన్ టు దట్-ఆ ప్రక్కనే యివ్వటం జరిగింది. దీనిలో అంతా క్లియర్‌గా వుంది ఇంకా శైపాల్‌రెడ్డిగారు దీని సరిగా అర్థంచేసుకోక బాధపెడతారేమోనన్నారు, దానికి గాను మేము క్లారిఫికేషన్ జి. ఒ. రూపంలో వివిధ స్థాయిలో తెలియించి—ఏది పోయినప్పటికి అది ఎగ్జంప్టు చెయ్యమని చెబుతామని మనవి చేస్తున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న:-ఒరిజనల్ యాక్టులో—In Sub-Seotion (c) of the original Act దానికి ఒక అమెండుమెంటు యీవిధంగా తీసుకురావలి—Every pattadar holding 5 acres అని, అవిధంగా తీసుకువస్తారా?

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :-ఆ క్లాజును తీసివేసి రీప్లేస్ చెయ్యడం లేదు. దానిలో ఎలాంటి మార్పుచెయ్యకుండా ఇన్ ఎడిషన్ టు దట్ తీసుకువస్తున్నాము. దానిలో ఎలాంటి యాంబిగ్యుటి లేదు.

శ్రీ గౌతు లచ్చన్న—ఎక్స్‌ప్లనేషన్‌లో ఆవిషయమేమిక్లియర్ చెయ్యలేదు. మన వాళ్లుగు గోడల మధ్య చెప్పకుంటే సరిపోదు, కోర్టు అది పరిగణనలోకి తీసుకునే విధంగా వుండాలి. నేను లా చదువుకోలేదు కాబట్టి దానిని నేను అర్థం చేసుకోవడం కష్టం, కాని లా చదువుకున్నవాళ్ళు దానిని ఎన్ని అర్థాలైనా చెప్పవచ్చు. అందువలన, క్లాజులో కాంప్లికేషన్ వున్నదని మనవిచేస్తున్నాను. రెండవది ఇందులో, 'పట్టాదారు' అన్నారు. Pattadar will have the previlage and not the non-pattadar. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, ఎసైన్‌మెంట్ వచ్చిన వ్యక్తులు మినహా మిగతా వారెవరూ పట్టేదార్లు కాదు, దానిని ఎట్లా సవరించబోతున్నారో తెలియిస్తారా? పేర్లు తప్పు కాబట్టి, మిమ్మల్ని రికగ్నయిజ్ చెయ్యమని తప్ప వారిని బాధపెట్టే పరిస్థితి వస్తుంది.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి: —పేరు లేనప్పటికి, లాండ్‌హారిజానేషన్‌లో వున్నప్పుడు డిక్లరేషన్‌ద్వారా ఆ సమస్య లేకుండా చేయవచ్చునని మనవి చేస్తున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న.—నోటిమాట కాదు, అది యాక్టులో వుండాలి, రేపు ఎవరయినా కలెక్టరు యిందలో వున్న ప్రకారం తుచ తప్పకుండా చేస్తాను అంటే వారు ఎవరికి చెప్పుకోవాలి? అందువలన యాక్టులోనే సవరించి పొందు పరచాలని నేను చెబుతున్నాను. A man possessing a land of 5 acres of dry or 2 1/2 acres of wet, ఆ విధంగా సవరిస్తారా? అని నేను అడుగుతున్నాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి.—అక్కర్లేదు, తరువాత, రూల్సులో క్లియర్‌గావుంది. జి. ఒ. రూపంలో యీ యాంబిగ్యుటీ కుండా పెడితే స్థాయికి వెళ్ళి జి ఒ. రూపంలో కారిఫయి చేయడం జరుగుతుందని జైపాల్‌రెడ్డి గారు అడిగిన దానికి జవాబు చెప్పాను. పది రూపాయలు గాక, పది హెచ్చుస్తు వుంటే దానికి ఎగ్జంప్షన్ యిస్తామని చెప్పాను ఏమైనావుందా?

శ్రీమతి జి. ధనసూర్యావతి.—డిక్లరేషన్ గురించి, టైము లిమిట్ ఏమయినా వుందా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—టైమ్ లిమిట్ లేదు.

శ్రీ గౌతు లచ్చన్న.—డిక్లరేషన్స్ విషయంలో నేను ప్రొటెస్ట్ చేస్తున్నాను అదనంగా వారికి లేనిపోని బాధలు పెట్టడమే అవుతుంది దీనివల్ల. కరణాలకు ఎట్లా చేయాలో చెప్పుకోడానికి మామూళ్ళు ఇచ్చుకోవడం, ఇతర తాత్రి ఖర్చులు తప్ప, వారిని బాధపెట్టడం తప్ప మరేమీ లేదు. ఇప్పుడు అడంగులు కరణాలవద్ద ఉన్నాయి వారికి తెలుసు ఎవరు ఏభూమి దున్నుతున్నారో.

శ్రీ పూల సుబ్బయ్య.—మీరు నిజంగా రెండున్నర ఎకరాలు మాగాణి, అయిదెకరాల మెట్ట వారికి లాభం చేకూర్చదలచుకుంటే—జాయింట్‌గా పెట్టి ఇచ్చేది ఏమీ ఉండదు. పది రూపాయలు శిస్తు మాఫీ చేయాలన్నప్పుడు అది జాయింట్‌గా పెడితే ఎంత వచ్చేదీ మీకు తెలుసు. జాయింట్‌గా పెట్టి మేము అట్లానే న్యాయం కలుగజేస్తాం అనడంవల్ల ప్రయోజనం లేదు. కరణాలవద్ద అవర్జాలున్నాయి, అట్లాగే ఎకౌంట్-14 వుంది. ఆ రెండింటినీ కంపేర్ చేసి మీరు చర్యతీసుకోవాలనిగాని రైతు దాఖలుచేయాలంటే అది చాలాకష్టం, కాబట్టి మంత్రిగారు యీ విషయంలో చర్య తీసుకోవాలి, లేకపోతే ఇక్కడ మనం ఎంత చర్చించినా ప్రయోజనం ఉండదని మనవి చేస్తున్నాను.

ఇంక, డ్రై క్రం వెట్ విషయం ఉంది. మూడు సంవత్సరాలు వరుసగా, నీరు పెట్టుకుని చేసుకుంటున్నవారిని రిజిస్టర్డు ఆయకట్టులో చేర్చమని జి.ఒ. వుంది. కాని అది అమలు జరపలేదు. అందువలన వారికికూడా ఇవ్వకపోవడం న్యాయం కాదు. అందుచేత డ్రై క్రం వెట్‌కు కూడ ఇది వర్తించేట్లు మంత్రిగారు చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి.—నేను ఎగ్జామిన్ చేయిస్తాను.

శ్రీ పూల సుబ్బయ్య :—ఇంక సుమోమోటో జాయింట్ పట్టాలు విడదీయడానికి 900 కోట్లు అవుతుందన్నారు. అవి ఇప్పట్లో అయ్యే పనికాదు కాబట్టి యాంటెటిక్‌గా, సన్నకారు రైతులకు కరణాల అవర్జాలు, 14 ఎకౌంట్స్ దృష్టిలోకి తీసుకుని బెనిఫిట్ యివ్వవచ్చునుగదా. ఆ విధముగా చేస్తారా?

11-50 a.m. మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—కరణాలవద్ద మాత్రం ఎక్కడ లెక్కలున్నాయి?

శ్రీ గౌతు లచ్చన్న :—వారి వద్ద లెక్కలు లేకపోతే శిస్తు కలెక్షనే లేదు. 12 ఎకరాల పట్టా ఐదుమంది స్వాధీనంలో ఉంటే ఎవరెంత భూమి దున్నుతున్నారో దానిని బట్టి శిస్తు వసూలు చేస్తున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—వసూలు చేయవచ్చును. కాని రికార్డు ఉందా అని.

శ్రీ పి. సుబ్బయ్య :—లేకపోతే లాభంలేదు. వారికి ప్రయోజనం కలిగే పద్ధతి చూడాలి కదా.

శ్రీ ఎమ్. ఓంకార్ :—రికార్డ్ ఆఫ్ రైట్స్ గురించి మంత్రిగారు చెప్పారు. సర్వే సెటిల్మెంట్సు కమీషనరు ఒక జీవో. 7/78 27-1-1978న ఇచ్చారు. దాని ప్రకారం తయారు చేస్తున్నారు భూమిని ఖరీదు చేసిన వారినందరిని కబ్జాదారు ఖానాలో మాత్రమే వ్రాయవలసింది అన్నారు. యజమాని ఖానాలో వ్రాయడానికి లేదు. ఖరీదు చేసుకున్న వారే కాకుండా పంచుకున్న వారు, ఇనామీదారులు ఇటువంటి వారికందరికి వర్తిస్తుంది, వీరందరూ కబ్జాదారులుగా రికార్డులో ఉండిపోతారు. వారికే విధంగా వర్తిస్తుంది? దీనిని ఏ విధంగా సవరిస్తారు?

Several sales were executed on ordinary paper without registration and possesion was also made over to the purchasers. In such cases whether the registration fee and also the stamp duty is collectable on such sale deed? If so, on what rates? దీనిపై క్లారిఫికేషను ఖమ్మం జిల్లా కలెక్టరు గారు అడిగారు. దీనికిచ్చిన జవాబు ఏమిటంటే

"In such cases, the purchasers of the land having the possession over the land should be entered in Column No 2, under occupant in Form No. 1. But registration transaction should be got done and stamp duty collected in the appropriate manner. This is the Commissioner's reply.

ఎప్రొప్రియేట్ మానర్ అంటే అందరికి తెలిసినదే. కోర్టులో లీగల్ పద్ధతులలో పోవలసి ఉంటుంది. వీరందరూ అగ్రివేట్సుగా పరిగణింపబడతారు, భూమికి యజమానులుగా పరిగణింపబడరు. ఈ ఎనామలీని ఎట్లా రెక్టిఫై చేస్తారు?

శ్రీ వి. రంగారావు :—ఏదో తొందరగా చేస్తే రైతులు చాలా కష్టాల పాలు అవుతారు. కరణాలకు పంట అవుతుంది. ఉన్న దానికంటె లేనిది తెచ్చి అతనిపై భారం పెట్టినట్లు అవుతుంది. తొందరపాటు లేకుండా చేయదలచుకున్నది సక్రమమైన మార్గంలో అందరికి అందుబాటులో ఉండేట్లు చేయాలని కోరుతున్నాం. తొందరపాటుగా చేస్తే ప్రతివారు కరణాల వద్దకు పోయి డబ్బు ఇచ్చుకోవలసి వస్తుంది. డిక్లరేషను అనేది ఉరిత్రాడుగా అవుతుంది. ఆలోచించి చేయమని కోరుతున్నాను.

శ్రీ ఇ. సుబ్బారావు:—రెవెన్యూ మంత్రులుగా అందరూ రెడ్లే వస్తున్నారు వెనుక తిమ్మారెడ్డిగారు, తరువాత నూకల రామచంద్రా రెడ్డిగారు పట్టాలు విడదీస్తామని చెబుతూ వచ్చారు జనార్ధనరెడ్డి గారైనా రెడ్డివచ్చె, మొదలాడ మన్నట్లు కాకుండా చూస్తారా?

శ్రీ ఎస్. జనార్ధనరెడ్డి.—కరణం ఉక్క రేపను మీదనే చేయాలని కొందరు సలహాలు ఇచ్చారు. దానివల్ల కూడా కొన్ని ఇబ్బందులున్నాయి. ఒకరుపోయి మరొకరిది క్లెయిం చేయడం, కరణాలు కన్‌ఫ్యూజ్ చేస్తున్నారని అనడం ఇటువంటివి జరిగే అవకాశం ఉంది. అన్నీ ఆలోచించే చేయడం జరిగింది. రికార్డ్ ఆఫ్ రైట్స్‌కు సంబంధించి ఓంకార్ గారు చెప్పిన దానిని నేను నోట్ చేసుకున్నాను డిస్క్రిపాన్సీ ఏమిటో చూచి సరిచేయడానికి ప్రయత్నం చేస్తాను. ఎటువంటి భయాలకు ఆస్కారం లేదని రంగారావు గారికి మనవిచేస్తున్నాను. ఎవరికీ నష్టం లేకుండా ప్రయోజనం పొందడానికి వీలైన పథకమని హామీ ఇస్తున్నాను. దీనివల్ల వేలమంది చిన్న రైతులు బాగుపడగలరని మనవిచేస్తున్నాను.

Mr Deputy Speaker —The question is:

"That the Andhra Pradesh Land Revenue (Enhancement) Amendment Bill 1978 be taken into consideration."

Sri G. Latchanna and other opposition Members pressed for division and the House devided thus:

Ayes-101 : Noes-28: Neutrals—Nil.

The Motion was adopted.

Mr. Speaker :—Now, the members may move their Amendments.

CLAUSE 2

Sri G. Latehanna :—Ser, I beg to move.

"In sub-clause (1.A) of clause 2 for the words and figures "2.02343 hectares (five acres)" substitute the words and figures "4.4686 hectares (ten acres)"

In sub-clause (1-A) of clause 2 for the words and figures "1.011715 aectares (two and half acres)" substitute the words and figures "2.023430 hectares (five acres)."

In sub-clause (1-A) of clause 2 for the words "first day of July, 1978" substitute. "Fisst day of ries, 1977".

In sub-clause (1-A) of clause 2 after the words "the land revenue" insert the following "wet assessment and cess thereon."

In the sub-clause (1-A) of clause 2 for the words "exempt from" substitute the word "exempted."

"In clause 2, in sub-clause (i), (a) and (b) and sub clause (ii), (iii) and (iv) shall be deleted."

Delete (a) and (b) in sub-clause (i) of clause 2."

Sri P. Sundarayya — I beg to move

"For sub-clause (i) (a) of clause 2 substitute the following :—

" (a) the land revenue, the additional land revenue and all kinds of cesses payable in respect of the dry lands , or "

For sub-clause (i) (b) of clause 2 substitute the following :

"(*b*) the wet assessment, additional wet assessment, water taxes and all kinds of cesses payable in respect of the wet lands "

Sri G. Latchanna :—I beg to move :

For sub-clause (i) (a) and (b) of clause 2 substitute the following :-

"The land revenue and additional land revenue payable in respect of land either wet or dry or both equal to ten acres of dry land and five acres of wet land."

Sri P. Sundarayya :—Sir, I beg to move.

"Add the following after sub-clause (i) (b) of clause 2 —

" (c) land irrigated by electricity shall be exempted upto 5 acres from all land revenue, additional land revenue, wet assessment, additional assessment and all kinds of cesses."

Sri G. Latchanna .—Sir, I beg to move ;

In sub-clause (ii) of clause 2 delate the words "or the dry assessment component thereof."

Sri P. Sundarayya ;—Sir, I beg to move.

In sub-clause (ii) of clause 2 for the words, "or the dry assessments component" substitute the words "including wet assessment and additional wet assessment water taxes and all kinds of cesses.

Sri G. Latchanna :—Sir I beg to move :

"Delete sub-clause(iii) (b) of clause 2".

In sub clause (iii) (b) delete the words "dry assesment component thereof."

Sri P. Sundaraiah:—Sir, I beg to move.

" For (a) and (b) of sub-clause (iii) of clause 2 substitute the following :

" (a) after the words "additional land revenue" the words "wet assesment, additional wet assesment water taxes and all kinds of cesses thereof" shall be inserted".

Sri G. Latchanna :—Sir, I beg to move

"Delete explanation IV in sub-clause (iv) of clause-2 "

Mr. Deputy Speaker :—Amendments moved

శ్రీ గౌతు లచ్చన్న:—అధ్యక్షా, నా సవరణ యొక్క ఉద్దేశం ఏమిటంటే 12-00 noon
పెద్ద కోటీశ్వరులు వ్యాపారస్తులు ఇన్‌కం—టాక్సు చెల్లించే వారికి ఉండే ప్రివిలేజి భూమి దున్ని ప్రజలకు ఆహారం అందించే రైతుకు పది వేల రూపాయలు నికరాదాయం వచ్చే వరకు అందించలేకపోయి నప్పటికి కనీసం రైతు కుటుంబం బ్రతకడానికి అవసరమైన ఆదాయమైనా వచ్చే మేరకు మెట్ట అయినా భూమి శిస్తు రద్దు చేయాలనే ఉద్దేశం.

5 ఎకరాల మాగాని వల్ల వచ్చే నికరాదాయాన్ని లెక్క వేసుకుంటే ఎకరానికి రు.500/లు కూడా రావటం కష్టం. ఆ లెక్కలు మంత్రిగారికి తెలుసు. ఒక పరిశ్రమ పెడితే పారిశ్రామికదారని పెట్టుబడి లెక్కలు అన్ని భాగాల గురించి లెక్క పెడతారు. పెట్టుబడికి వడ్డీ కడతారు. అక్కడ పని చేస్తున్న వారి జీతాలు మినహాయిస్తారు. పరిశ్రమ నిర్వహణ ఖర్చులు తీసి నికర లాభాన్ని చూస్తారు. ఇక్కడ వ్యవసాయదారుడు తాను, భార్య [illegible] అన్ని కలిపి శ్రమపడతారు. పశువుల మేత ఖర్చు, వారి కూలి ఖర్చులు కూడా లెక్క వేస్తే ఏ భూమిలోను దమ్మిడి మిగలదు. వారి కష్టమును ఉచితంగా లెక్క వేసుకున్నా మాగాని భూమి ఎకరానికి నికరాదాయం రు. 500లు రావడం కష్టము. అందువల్ల 5 ఎకరాల మాగాణి భూమిని అన్ని రకాల శిస్తుల నుంచి మినహాయిస్తే రు 1500లు ఆదాయం తెచ్చుకుని బ్రతికేదానికి అవకాశం కల్పించినవారవుతారు. సేల్స్ టాక్సు, ఇన్‌కం టాక్స్ విషయములో చూపించిన న్యాయాన్ని, ధర్మాన్ని రైతుల పట్ల ఎందుకు చూపించకూడదన్నది నా మనవి. అందు వల్ల 5 ఎకరాల మాగాణికి లేదా 10 ఎకరాల మెట్టకు అన్ని శిస్తుల నుంచి మినహాయించాలని సవరణ యిచ్చాము. యీ సవరణను అందరూ ఏకగ్రీవంగా అంగీకరించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్:—అధ్యక్షా, క్లాజు 2లో 1,2 కలిపి తీసుకోవాలని మనవి చేస్తున్నాను. మాగాణి రెండున్నర ఎకరాలు మెట్ట 5 ఎకరాలకు వారు మినహాయింపు యిస్తున్నారు. దానికి బదులు రెట్టింపు చేయాలని మేము అన్నాము. మాగాణి 5 ఎకరాలు, మెట్ట 10 ఎకరాలు చేయాలంటున్నాం. ఈ నాడు వ్యవసాయం లాభదాయకంగా లేని స్థితిలో వుంది. భూమిమీద పెట్టుబడులు పెరిగాయి. ప్యూన్‌కి వస్తున్నంత ఆదాయంకూడ 5 ఎకరాల మాగాణి, 10 ఎకరాల మెట్ట మీద రాకుండా వుంది. రోజుకు రు. 3లు గిట్టని పరిస్థితి వుంది. సంవత్సరానికి 10, 12 వేల ఆదాయం వచ్చే వారికి ఇన్‌కమ్ టాక్స్ నుంచి ఎగ్జమ్షన్ యిస్తున్నాము. రు. 1000లు ఆదాయం కూడ రాని వ్యవసాయదారులమీద ఈ విధంగా పన్నులు వేయడం న్యాయం కాదు. అందు వల్ల

5 ఎకరాల మాగాణి 10 ఎకరాల మెట్టకు అన్ని రకాల శిస్తులనుంచి మినహాయింపుయివ్వాలని కోరుతున్నాను

శ్రీ యం. వెంకయ్యనాయుడు అధ్యక్షా, ఇది న్యాయమైన సవరణ ప్రభుత్వానికి రైతుల పట్ల సానుభూతి వుందని నిరూపించుకోవాలంటే దీనిని మంత్రిగారు అంగీకరించాలని కోరుతున్నాను. సభలో చర్చ జరిగినపుడు చాల మంది సభ్యులు పార్టీ విభేదాలను విస్మరించి రెండున్నర ఎకరాల మాగాణికి, 5 ఎకరాల మెట్టకు అన్ని రకాల శిస్తులు రద్దు చేయాలని కోరడం జరిగింది. దానిని మంత్రిగారు కాదని అంటున్నారు ఆర్గనైజ్డ్ సెక్టార్సుకు ఏ ప్రభుత్వమైనా ఈల్డు అవుతుంది. శాసన సభ్యులకు రూ. 600 లు జీతము క్రింద యిస్తూ రూ. 350 లు శాలరీ అని రూ. 250 లు కాన్‌స్టిట్యుయెన్సీ అలవెన్స్ అని పెట్టారు. ఇన్‌కమ్ టాక్స్ యిబ్బంది రాకుండా చేయాలని ఇట్లా పెట్టారు. రూ 8000 ల ఆదాయం లోపు గల వారికి ఇన్‌కమ్ టాక్స్ నుంచి మినహాయింపు వుంది. ఆ ప్రాతిపదిక మీద చూస్తే రెవెన్యూ మంత్రిగారి జిల్లాలో గాని, ముఖ్యమంత్రిగారి జిల్లాలో గాని ఏ జిల్లాలో చూసినప్పటికి భూమిపైన ఈ రూ. 8000 లు వచ్చే ప్రసక్తి లేదు. పరిశ్రమలకు కొన్ని మినహాయింపులు యిస్తున్నారు. వారిని టాక్స్ చేసే హక్కు వుంది. కాని 5 ఎకరాల మాగాణి, 10 ఎకరాల మెట్టకు ఏ విధమైన సదుపాయాలను కల్గించకుండా వారి నుంచి అనవసరంగా శిస్తులు వసూలు చేయడం అన్యాయం. అందువల్ల లచ్చన్నగారు పెట్టిన సవరణను ఒప్పుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె.బి. సిద్దయ్య :—అధ్యక్షా, మేమంతా గ్రామాలనుంచి వచ్చాము. రైతు కుటుంబాలనుంచి వచ్చాము ఇలాంటి శాసనం యిక్కడ వచ్చినపుడు కనీసం మేము యిక్కడ చెప్పడానికి అవకాశం లేకుండా వుంటే మేము యిక్కడ వుండవలసిన అవసరమే లేదు. అందరూ గ్రామాలనుంచి వచ్చినపుడు, రైతుల కుటుంబాలకు సంబంధించినవారము అయి గ్రామాలకు వెళ్లినపుడు ఎన్నో మంచి మాటలు చెబుతూ వారికోసమే పుట్టామని మంచి మాటలు చెబుతూ యిక్కడకు వచ్చి ఇట్లా చేయడం చాల దురదృష్టము. రైతు కుటుంబాలనుంచి వచ్చి యిక్కడ [illegible] మొహమాటపడి రైతుకు వ్యతిరేకమైన శాసనాన్ని [illegible] విచారిస్తున్నాము. అందరు సభ్యులు ఒకే అభిప్రాయాన్ని [illegible]. సెస్‌లు, నీటి తీరువాను తొలగించాలనే అభిప్రాయం వ్యక్త [illegible] మంత్రిగారు [illegible] ఆ విధమైన ధోరణికి వచ్చారు. ఈ రెండు రోజులలో ఎందుకు ఆ వాతావరణం మారిందో తెలియదు. మరల మొదటకు వచ్చారు. ప్రభుత్వం రెండున్నర ఎకరాల మాగాణి, 5 ఎకరాల మెట్ట అన్నారు. అది న్యాయం కాదు. ధర్మము కాదు. రైతులు పండించే ధాన్యాన్ని తింటూ ఇక్కడ యిన్ని మాటలు మాట్లాడుతున్నాము. అది సబబుగా లేదు. 5 ఎకరాల మాగాణి, 10 ఎకరాల మెట్టకు [illegible] లేకుండా చేయడం ధర్మము. రెండున్నర ఎకరాల మాగాణి, 5 ఎకరాల మెట్టకు సెస్‌లు, నీటి తీరువా కూడ లేకుండా చేయాలని సవరణ న్యాయముగా వుంది. పార్టీ ప్రతిష్ఠకు లోపుగాకుండా

విశాల దృక్పథముతో ఆలోచించి సన్నకారు రైతులకు సహాయపడేదానికి ఒప్పుకోవాలని మనవి చేస్తున్నాను. సమగ్రమైన బిల్లును తీసుకురావడానికి వీలుగా ఇప్పుడు వాయిదా వేయాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. కాశయ్య —అధ్యక్షా, అఖిల పక్షమువారు, అనేక పక్షము వారు నిర్మాణాత్మకమైన సూచనలు చేసినప్పటికీ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు మొండి వైఖరి అవలంబించడం చాల విచారకరము. గత అసెంబ్లీ చరిత్ర తీసుకుంటే గత ముఖ్యమంత్రిగారికి 200 మంది శాసనసభ్యుల అంగబలం వుందని, పెద్దబలం వుందనే ధీమాతో ప్రజల ముందుకు వెడితే ప్రజలు ఏమి తీర్పు ఇచ్చారో ఆలోచించండి. ఇప్పుడు కూడా పార్టీ విప్ పేరుతో శాసనసభ్యుల నోరు కట్టేస్తే అది పార్టీ పతనానికే పునాది వేసినట్లు అవుతుందని మనవి చేస్తున్నాను. రైతుల సమస్యను పార్టీకి అతీతంగా ఆలోచించాలి. ప్రజల పార్టీ, ప్రజల ప్రభుత్వం అని చెప్పుకొనే ఈ ప్రభుత్వం ఆత్మ విమర్శన చేసుకోవాలి. ఇప్పటికైనా పునరాలోచించి ఈ ఎమెండ్‌మెంటును ఆమోదించాలని కోరుతున్నాను

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి - కాశయ్యగారు మా పార్టీలో వుండి ఆ సలహా 12-10 p.m.
ఇస్తే బాగుంటుంది.

Mr. Deputy Speaker:—The question is:

In sub-clause (1-A) of clause 2 for the words and figures "2 02343 hactares (five acres)" substitute the words aud figures "4 04686 hectares (ten acres)"

Sri G. Latchanna pressed for division The House divided thus:

Ayes: 24

Noes: 100

Neutrals: Nil

The amendment was lost.

Mr. Deputy Speaker.—The question is:

In sub-clausc (1-A) of clause 2 for the words and figures "1 011715 hectares (two and half acres)" substitute the words and figures "2 023430 hectares (five acres)"

Sri G Latchanna pressed for division. The House divided thus.

Ayes: 24

Noes: 100

Neutrals: Nil

The amendment was lost.

శ్రీ గౌతు లచ్చన్న :—ఒకటి జులై అన్నాము. రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ ఇస్తే కనీసం కొంతమంది అయినా అనుభవించటానికి వీలుంటుంది కనుక ఇంతకు ముందు చేసిన పాపాన్ని సర్దుబాటు చేసుకోటానికి ఈ ఎమెండుమెంటును అంగీకరించవలసినదిగా కోరుతున్నాను.

Mr. Deputy Speaker :—The question is;

In sub-Clause (1-A) of clause 2 for the words 'first day of July, 1978' substitute "first day of July 1977"

Sri G. Lachanna pressed for division, The House divided thus:

Ayes: 23

Noes: 98

Neutrals: Nil

The Amendment was lost

శ్రీ గౌతు లచ్చన్న :—ఇతర శిస్తులతో పాటు కనీసం రెండున్నర ఎకరల వెట్‌కు భూమి శిస్తు రద్దు చేయాలని ఈ ఎమెండ్‌మెంటు, కనీసం దీనినైనా అంగీకరించండి. ఇందులో డిస్క్రిమినేషన్ వుంది. 5 ఎకరాల డ్రైకి రద్దుచేస్తే రెండున్నర ఎకరాల వెట్ ఉన్నప్పుడు రెండున్నర డ్రై రేటుకే ఇస్తాము కాని ఎక్కువ ఇవ్వము అనడం డిస్క్రిమినేషన్ అవుతుందేమో. కనుక అన్ని శిస్తులతో పాటు రెండున్నర వెట్‌కు మొత్తం భూమిశిస్తు రద్దు చేయటానికి అంగీకరించాలని కోరుతున్నాను,

శ్రీ కె.బి. సిద్దయ్య :—మొత్తం నీటి తీరువు, సెస్ రద్దుచేయాలని మేము కోరాము. చిత్తూరుజిల్లాలో నీటి తీరువ 5, 10 రూపాయలు వుంటే గోదావరి జిల్లాలో 35 రూపాయలు వుంది. అందువల్ల ఇక్కడ అధికభాగం తీసివేయవలసి వస్తుంది. అక్కడ తక్కువభాగం వస్తుంది. నీటి తీరువ....

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—ల్యాండ్ రెవెన్యూ కాంపొనెంట్ గురించి చెప్పటం జరిగింది కాని నేను నీటి తీరువ గురించి చెప్పలేదు.

శ్రీ కె.బి. సిద్దయ్య :—డ్రై కాంపోనెంట్‌కు 20 పర్సెంట్ అన్నారు. చిత్తూరు జిల్లాలో 15 రూపాయలు వుంటుంది. దానిలో 20 పర్సెంట్ కట్టవలసి వస్తుంది. ఇతర జిల్లాలలో ఎకరానికి 30 రూపాయలకు పైన వుంది ఈ విధమైన వారతమ్యం వుంది. అందువల్ల నీటి తీరువ, ఇతర సెస్సులతో అన్నిటిని రద్దు చేయాలని కోరుతున్నాము కాంపొనెంట్ అని ఇదివరకు చెప్పకుండా ఇప్పుడు కొత్తగా ప్రభుత్వం పెట్టింది. మేము కోరేది వెట్‌పై నీటితీరువు సెస్ మొత్తం [illegible] రద్దు చేయాలని ఈ ఎమెండ్‌మెంటును అంగీకరించవలసిందిగా కోరుతున్నాము.

Mr. Deputy Speaker :—The question is:

In sub-clause (1-A) of clause 2 after the words "the land revenue" insert the following "wet assessment and cess theron.

Sri K. B. Siddaiah pressed for division. The House divided thus:

Ayes: 26

Noes: 99

Neutrals. Nil.

The amendment was lost.

శ్రీ గౌతు లచ్చన్న —ఎగ్జెమ్టెడు ఫ్రమ్ అని వుంది. ఆ "ఫ్రమ్" అనే మాట తీసేస్తే బాగుంటుంది. "ఏ ఎగ్జెమ్టెడ్ అంటే సరిపోతుంది కనుక ఈ ఎమెండ్ మెంటును అంగీకరించవలసినదిగా కోరుతున్నాను."

Mr. Deputy Speaker :—The question is ·
In sub-clause (1—A) of clause 2 for the words "exempt from" substitute the words " exempted".

Sri G. Latchanna pressed for division. The House divided thus:

Ayes 26

Noes 100

Neutrals: Nil.

The amendment was lost.

Mr. Deputy Speaker:—The question is:

In cluase 2, in sub-clause (i), (a) and (b) and sub-clauses (ii), (iii) and (iv) shall be deleted.

Sri B. Machinder Rao pressed for division.

The House divided thus.

Ayes 26

Noes 98

Neutrals. Nil.

The amendment was lost.

Mr. Deputy Speaker:—The question is

Delete (a) and (b) in sub-clause (i) of clause 2.

Sri G. Latchanna pressed for division. The House divided thus.

Ayes. 26

Noes 29

Neutrals · Nil.

The amendment was lost.

12-20 p.m శ్రీ యం. ఓంకార్:-అధ్యక్షా, 8 మరియు 9 రెండింటిని కలిపి తీసుకోండి. ఈ సందర్భములో మనవి చేసేది, ఎట్లాగో మా అమెండుమెంటు వీగిపోయింది-5 ఎకరాల మాగాణికి పది ఎకరాల మెట్టకు శిస్తు రద్దు చేయాలనేది ఇప్పుడు 5 ఎకరాల మెట్టకు రెండున్నర ఎకరాల మాగాణికి అని వుంది. దీనిలో కోరేది ఒకటే. నీటి తీరువా మిగతా పన్నులు అన్ని రద్దు చేయుమని సింపుల్ డిమాండు, అంగీకరించాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker:—The question is:

For sub-clause (i) (a) of clause 2 substitute the following :—

"(a) the land revenue, the additional land revenue and all kinds of cesses payable in respect of the dry lands; or."

Sri M Omkar pressed for division. The House divided thus:

Ayes: 26
Noes: 99
Neutrals: Nil.

The amendment was lost.

Mr. Deputy Speaker:—The question is:

For sub-clause (i) (b) of clause 2 substitute the following:—

"(b) the et assessment, additional wet assessment, water taxes and all kinds of cesses payable in respect of the wet lands."

Sri M. Omkar pressed for division. The House divided thus:

Ayes: 26
Noes: 99
Neutrals: Nil.

The amendment was lost.

Mr. Deputy Speaker:—The question is:

For sub-clause (i) (a) and (b) of clause 2 substitute the following:—

"The land revenue and additional land revenue payable in respect of land either wet or dry or both equal to ten acres of dry land and five acres of wet land."

The amendment was lost.

శ్రీ యం. ఓంకార్:—కొత్త కాన్సెప్ట్. చెరువుల క్రింద కాలువల క్రింద పారకం అయ్యే భూములున్నవి. ఎలక్ట్రిసిటిని ఉపయోగించుకొని యిరిగేట్ చేసే భూములున్నవి. ఎలక్ట్రిసిటి చార్జ్ ఎకరాకు వంద రూపాయలపైగా

అవుతున్నాయి. ఎలక్ట్రిసిటి క్రింద చేరకముందు ఆయా భూములన్నింటిని డ్రై లాండ్సు క్రింద ట్రీట్ చేస్తున్నాం. కాని వారు కడుతున్న ఎలక్ట్రిసిటి చార్జెస్ కలుపుకుంటే 150, 200 రూపాయలవరకు పోతుంది. అందువల్ల వారికి యీ బిల్లు వల్ల ఏ విధమైన లాభం కలగడం లేదు. అందుకని మిగిలిన భూములకు ఇచ్చే మినహాయింపులు వీరికి కూడ యివ్వాలి ఎలక్ట్రిసిటితో సాగు చేసే రైతులకు ఎలక్ట్రిసిటి బిల్లు మినహాయింపు వర్తింపచేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి:—5 ఎకరాల మెట్టకు రాయితీ ఇచ్చారు. ఎలక్ట్రిసిటి ఖర్చులకు కూడ రాయితీ యివ్వాలని వారు చెబుతున్నారు అది ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటుకు సంబంధించిన విషయం.

Mr. Deputy Speaker:—The question is.

Add the following after sub-clause (i) (b) of clause 2:—

"(c) Land irrigated by electricity shall be exempted up to 5 acres from all land revenue, additional land revenue, wet assessment, additional assessment and all kinds of cesses"

Sri M. Omkar pressed for division. The House divided thus:

Ayes: 26
Noes: 100
eutrals: Nil.

The amedment wos lost.

శ్రీ గౌతులచ్చన్న :—అధ్యక్షా, ఎక్స్‌ప్లెనేషనులో For the purpose of computing the dry assesment component under sub-section(a-A), twenty percent of consolidated wet assesment shall bed eemed to be the dry assemennt component.' అని అన్నారు. ఈ 20 పర్సంటు అనే బేస్ ఎట్లా క్రియేట్ చేశారు— నోషనల్‌గా— ఇక్కడ మాగ్జిమం యిలా వుంటే మినిమం డ్రై ఎసెస్‌మెంటు యింత పర్సంటేజ్ వస్తుందని చాలా వేగ్‌గా చేశారు. లీగల్ ప్రిన్సిపుల్ యిందులో యిన్‌వాల్వ్ కాలేదు. 20 పర్సంటు అన్న భాగం ఒక చోట ఒక మాదిరిగా మరొక చోట మరొక మాదిరిగా వస్తుంది. సక్రమంగా అందరికి ఒకే మాదిరి అమలు అయ్యేదానికి అవకాశం ఉండదు. ఆ ఎక్స్‌ప్లానేషన్ డిలీట్ చేయుమని యీ అమెండుమెంట్లు వుద్దేశము. ఈ యిల్లీగల్ ఫార్ములా రద్దుకొరకు మంత్రిగారు అంగీకరించాలి. లేకపోతే వారికి వున్న జ్ఞానముతో మాకు జ్ఞానోదయము కల్పిస్తే అభ్యంతరం లేదు.

శ్రీ వి. రామకృష్ణారావు :—అధ్యక్షా, పోయినసారి చెప్పాను. మా డిస్ట్రిక్టులో సింగల్ క్రాప్ వెట్ ల్యాండ్‌కు వెట్ ఎసెస్‌మెంటు వుంది. దానితో

20 వర్షాంటు అన్నప్పుడు They are gett maximum benifit సింగల్ క్రాప్ వెట్ ల్యాండుకు తగ్గిపోతు ది డ్రై గురించి వారు చెప్పారు. ప్రామటి వుంది. దీని గురించి కన్సిడరు చేయాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker —The question is :

In sub-clause (ii) of clause 2 delete the words "or the dry assesmentcomponent thereof.,

Sri G. Lachanna pressed for division. The House divided thus;

Ayes. 26

Noes: 98

Neutrals: Nil.

The amendment was lost.

Mr. Deputy Speaker :—The question is .

"In sub-clause (ii) of Clause 2 for the words "or the dry assessment component" substitute the words "including wet assessment and additional wet assesment water taxes and all kinds of casses"

Sri M. Omkar:—Pressed for division. Then the House devided thus Ayes-28; Noes-98. Neutrals—Nil.

The amendment was lost.

Mr. Deputy Speaker:—The question is:

"Delete sub-clause (iii) (b) of clause 2,

The amendment was lost.

Mr. Deputy Speaker :—The question is :

"In sub-clause (iii) (b) delete the words "dry assessment component thereof."

The amendment was lost.

Mr. Deputy Speaker :—The question is .—

"For (a) and (b) of sub-clause (iii) of clause 2 substitute the following :—

'(a) after the words 'additional land revenue' the words 'wet assessment, additional wet assessment water taxes and all kinds of cases thereof' shall be inserted.'

Sri M. Omkar pressed for division. Then the House divided thus : Ayes-29; Noes-98. Neutrals—Nil.

The amendment was lost.

శ్రీ కె. బి. సిద్దయ్య :—అధ్యక్షా, ఇదివరలోనే ఈ సెషను 6లో 10 రూపాయలు శిస్తు రద్దు చేయబడింది. ఇప్పుడు కొత్తగా ప్రభుత్వం వచ్చింది, మేము సన్నకారు, పేద రైతులకు ఎక్కువ సహాయం చేస్తామని ప్రకటనలు చేయడం, ఈ బిల్లు తేవడం జరిగింది. రాయలసీమ జిల్లాలకు సంబంధించి ఎకరం డక్రియుకు 30 పైసల నుంచి ఒక రూపాయ వరకు ఉంటుంది ఈ బిల్లువల్ల రాయలసీమలోని మెట్ట భూములను సంబంధించి ఏమీ ప్రయోజనం లేదని మనవి చేస్తున్నాను. నంజాకు సంబంధించి పూర్తిగా రద్దుచేస్తే రాయలసీమ జిల్లాకు కొంత ఉపయోగకరంగా ఉండేది. 20% నిర్ణయం చేయడంవల్ల 2 1/2 ఎకరాల మాగాణి ఉన్నవారికి లాభం పొందే అవకాశం లేదు కనుక మూవ్ చేసిన ఈ అమెండుమెంటుకు అంగీకరించాలని కోరుతున్నాను.

Sri Venkaiah Naidu :—This explanation is again contrary to the Art. 14 of the Constitution of India. Art 14 gives equality before law చట్టం ముందు అందరూ సమానం వీరు చట్టం తీసుకొని వస్తున్నారు. 5 ఎకరాల మెట్టకు 2 1/2 ఎకరాల మాగాణిలో ఉన్నటువంటి దానికి 20 అని చెబుతున్నారు. ప్రభుత్వం ఇచ్చినటువంటి లాభం ఒక సెక్షనుకు ఎక్కువ పోతున్నది, మరొక సెక్షనుకు తక్కువ వస్తున్నది. రాజ్యాంగం ప్రకారం డిస్క్రిమినేషను ఉంది. ఆ ఎక్స్‌ప్లెనేషన్ [illegible] వాలిడ్. కనుక కోర్టులలో కొట్టివేస్తారు. కాబట్టి దీనిని గురించి మంత్రిగారు పరిశీలిస్తారా ?

Sri Gowthu Lachahnna :—Art 14 of the Constitution provides "The State shall not deny to any person equality before the law or the equal protection of the law within the territory of India" ఈ విషయంలో ఇంతకాక నేను మనవి చేసాను. 5 ఎకరాల డ్రయి ఉన్న రైతుకు 5 ఎకరాల డ్రయి రెంటుకు 2 1/2 ఎకరాల మాగాణి ఉన్న రైతుకు 5 ఎకరాల డ్రయి రేటుకు సమానంగాను అంటే 2 1/2 ఎకరాల మాగాణికి పూర్తి [illegible] లేకుండా చేస్తూ డిస్క్రిమినేషను చూపిస్తున్నారు. ఇది ఆర్టికల్ 14కు వ్యతిరేకం ఇప్పుడైనా ఇటువంటి రాజ్యాంగ వ్యతిరేక చట్టాన్ని ఉపసంహరించుకొని గౌరవం దక్కించుకోవాలని మనవిచేస్తున్నాము.

శ్రీ ఎమ్. ఓంకార్ :—అధ్యక్షా, ఎక్స్‌ప్లనేషను పరస్పర విరుద్ధంగా ఉంది In Sub-clause (2) "For the purpose of sub-section 1(a), the expression additional land revenue in so far as it relates to wet land shall include additional land revenue assessment on wet lands payable under the A.P. Land Revenue Additional Assessment Act, 1975. అని ఉంది ఇక్కడ ఏమి చేస్తున్నామో చూడండి.

(a) the land revenue and the additional land revenue in respect of the dry lands.

(b) the dry assessment component of the land revenue and the additional land revenue payable in respect of the wet lands దీనివల్ల స్పష్టంగా [illegible] అమెండ్‌మెంటు యాక్టు పాస్ కాక [illegible]

ద్రయి కాంపొనెంటును రద్దు చేస్తున్నారు. అడిషనల్ లాండు రెవిన్యూ అసెస్‌మెంటు యాక్టు వచ్చిన తరువాత దీనిక్రింద విధించబడిన శిస్తును మొత్తంగా రద్దు చేయాలి. ఈ బిల్లో ఒక రకంగా ఎక్స్‌ప్లనేషను 5 లో మరొక రకంగా ఉంది. ఇవి పరస్పర విరుద్ధంగా ఉన్నాయి. కనుక కనీసం ఇది అయినా ఎగ్జంప్టు చేస్తే బాగుంటుంది.

Mr. Deputy Speaker:—The question is

"Delete explanation IV in sub-clause (iv) of Clause 2"

Sri M.Omkar pressed for division. Then the House divided thus:

Ayes—29; Noes—98; Neutrals-Nil.

The amendment was lost.

Mr. Deputy Speaker:—The question is :

"Clause 2 do stand part of the Bill."

Sri M. Venkaiah Naidu pressed for division. The House divided thus:—Ayes-98; Noes-28; Neutrals-Nil.

The motion was adopted and Clause 2 was added to the Bill

Sri M. Venkaiah Naidu:—Sir, Rule 118 of the Rules of Procedure and Conduct of Business in the A P Legislative Assembly says. "The discussion on a motion that the Bill or the Bill as amended as the case may be, be passed shall be confined to the submission of arguments either in support of the Bill or for the rejection of the Bill. In making his speech a member shall not refer to the details of the Bill further than is necessary for the purpose of his arguments which shall be of a general character" దీని క్రింద ఒక అర్గ్యుమెంటు ముందుకు తీసుకువచ్చాము. రాజ్యాంగ విరుద్ధమైన ఎక్స్‌ప్లనేషను దీంట్లో ఉంది ఇది చాల వ్యతిరేకము అని మాయొక్క అర్గ్యుమెంటు చెప్పినప్పుడు దానికి సమధానం చెప్పవలసిన బాధ్యత గవర్నమెంటుకి ఉంది.

Mr. Deputy Speaker;—The time is over. There will be no discussion.

శ్రీ పూల సుబ్బయ్య:—ఇది చాల తీవ్రమైన విషయం. దీనిలో....

Mr. Deputy Speaker:—The very fact that the amendment was lost shows that the Government is not in favour of it. There cannot be any discussion now.

NEW CLAUSE 3.

Sri N. Janardhan Reddy:—Sir, I beg to move :

After clause 2, add the following :

"Repeal of Ordinance 8 of 1978 · 3. The Andha Pradesh Land Revenue (Enhancement) Amendment Ordinance, 1978, is hereby repealed."

Mr. Deputy Speaker :— Motion moved.

The question is.

After clause 2, add the following.

"Repeal of Ordinance 8 of 1978 : 3. The Andhra Pradesh Land Revenue (Enhancement) Amendment Ordinance, 1978, is hereby repaled."

The motion was adopted and new Clause 3 was added to the Bill.

CLAUSR 1.

Sri N. Janardhan Reddy :—Sir, I beg to move :

For clause, 1, substitute the following :

Short title and Commencement : 1. (1) This Act may be called the Andhra Pradesh Land Revenue (Enhancement) Amendment Act, 1979.

It shall be deemed to have come into force on the 24th November 1978".

Mr. Deputy Speaker:– Motion moved.

The question is:

For clauge, 1, substitute the following :

"Short title and Commencement. 1 (1) This Act may be called the Andhra Pradesh Land Revenue (Enhancement) Amendment Act, 1979-

(2) It shall be deemed to have come into force on 24th November, 1978.

Mr. Deputy Speaker :—The question is ·

Clause 1. as amended, do stand part of the Bill.

The motion was adopted and Clause 1, as amended, was added to the Bill.

LONG TITLE AND ENANCTING FORMULA

Sri N. Janardhana Reddy :—Sir, I beg to move :

"In the Enacting Forula, for "Twenty-ninth year", substitute "Thirtieth Year."

Mr Depty Speaker ·—Motion moved.

The question is :

"In the Enacting Formula, for "Twenty-ninth Year, substitute "Thirtieth Year".

The motion was adopted.

Mr. Deputy Speaker :—The question is :

The Long Title and Enacting Formula, as amended do stand part of the Bill"

The motion was adopted and Long Title and Enacting Formula, was amended of the Bill".

Sri N. Janardhana Reddy :—Sir, I beg to move

"That the Andhra Pradesh Land Revenue (Enhancement) Amendment Bill, 1979 (L.A. Bill, No. 29 of 1978) be passe".

Mr. Deputy Speaker .—Motion moved.

Sri M. Venkaiah Naidu:—Point of Order.

Rule 118 of the Procedure and Conduct of the Business in the A.P. Legislative Assembly says:

"(1) When a motion that a Bill be taken into consideration has been carried and no amendment of the Bill is made, the member in-charge may at once move that the Bill be passed.

(2) Where a Bill has under gone amendments the motion that the Bill as amended be passed shall not be moved on the same day..

Mr. Deputy Speaker.—He has already moved.

Sri M. Venkaiah Naidu:—Sub-Rule (2) of Rule 118 says: "Where a Bill has undergone amendments the motion that the Bill as amended be passed shall not be moved on the same day on which the consideration of the Bill is concluded, unless the Speaker allows the motion to be made."

Mr. Deputy Speaker:—So there is a provision for the Speaker.

Sri S. Jaipal Reddy :—No, Sir, The permission of the Speaker has not even been sought. There should be extraordinary circumstances warranting the permission of the Speaker. What are the circumstances that warranted the permission of the Speaker?

Mr. Dy. Speaker:—Under that particular clause, the Minister was permitted to move.

Sri S. Jaipal Reddy:—You have permitted because it was not brought to the notice of the House. So he cannot move. So he has violated the Rule.

Mr. Deputy Speaker:—The Speaker has the discretion to allow the Minister to move the Motion.

Sri S. Jaipal Reddy:—Unless the rule is suspended, under rule 343, how can the Speaker also do it?

శ్రీ గౌతు లచ్చన్న :—అటువంటి పర్మిషన్ ఇచ్చే అధికారం స్పీకర్ గారికి లేదు అని కాదు మా అభిప్రాయం అటువంటి పర్మిషను ఏదైనా అడిగినప్పుడు రూలు సస్పెండు చేసి ఇవ్వాలి. రూలు సస్పెండు చేయకుండానే ఎట్లా ఇస్తారు ?

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి:—ఎమెండుమెంటు అయిపోయిందికదా, పాస్ చెప్పుకున్నారు.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—ఇప్పుడు ఎమెండుమెంట్సు కాదు పాయింట్ ఎట్ ఇస్యూ.

శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా, ఎమెండమెంట్సు అన్నీ అయిపోయిన తరువాత మామూలుగా మీరు మినిష్టర్ లేచి పాసింగ్ ఆఫ్ ది బిల్ కి మోషన్ మూవ్ చేయమని అంటున్నారు వారు మూవ్ చేసిన తరువాత పాయింటాఫ్ ఆర్డర్ రైజ్ చేసినారు అందుచేత ఈ రోజు ఎమెండుమెంటు అయింది కాబట్టి రేపు ఈ బిల్లు పాస్ చేసుకోవచ్చు. ఇప్పుడు మునిగిపోయింది ఏమీ లేదు. అట్లా కాక వారు ఇదివరకే ఈ రూలును వేవ్ చేయమని వారు తమరిని అడిగినట్లయితే మీరు చేసినట్లయితే బాగుండేది. కాని ఈ రోజు బిల్లు మూవ్ చేయకూడదు అని పాయింటాఫ్ ఆర్డరు రెయిజ్ చేసిన తరువాత ఇప్పుడు మీరు వేవ్ చేసి పర్మిషన్ ఇవ్వడం అంత బాగుండదు బిల్లు రేపు తీసుకుంటే మంచిది.

Sri N. Amarnath Reddy:—It is very clear. According to Sub-rule 2 of Rule 118 of Procedure and Conduct of the Business in the A.P. Legislative Assembly, the procedure is: 'where a Bill has undergone amendments the motion that the Bill as amended be passed shall not be moved on the same day on which the consideration of the Bill is concluded, unless the Speaker allows the motion to be made.'

Sri S. Jaipal Reddy:—Where rules provide for certain procedure, the permission of the Speaker has to be specifically obtained, 12-50 p.m. Permission of the Speaker cannot be supposed to be implied, The question is such permission was never sought. It was not specifically given. That is the point we are making.

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి:— అనుమతి అడిగినా అడగకపోయినా స్పీకర్ అనుమతి ఇచ్చినట్లు మంత్రి పాస్ చేశారు.

Mr.Deputy Speaker :— They have thoroughly discussed in the B. A. C. They Minister concerned requested the Speaker for moving and passing of the Bill and the Speaker agreed to it.

పి. సుందరయ్య: బి.ఎ.సి. లో టైము లిమిట్ పెట్టలేదు. ఆర్డినెన్సుబిల్సు ఉన్నాయి. అందులో మొదటి 3 బిల్సు ఒకటి తరువాత ఒకటి తీసుకోవాలి, అది 15 నుంచి 19 లోగా జరగాలి అన్నవరకే నిర్ణయించాము. అది ఇన్ని గంటలు అనుకొని, రూల్సు అన్నీ ప్రక్కకు పెట్టెయ్యాలని గానీ అనుకోలేదు. 15 న మూడు బిల్సు పాస్ అవుతుంది అనుకున్నది 19కి కూడా ఎక్స్‌టెండ్ చేశాము. ఈ డిస్కషన్‌వల్ల బి.ఎ.సి లో ఎమెండ్‌మెంట్ వచ్చినా రూల్ కూడా వైవ్ చేసి ఫలానా గంటలలోపల చేయాలని లేదు గంటలు కనక ఫిక్స్ చేస్తే లోకసభ సాంప్రదాయం ప్రకారం ఈ బిల్ రెండున్నర గంటలు, మూడు గంటలు అనుకొన్నప్పుడు ఆటోమేటిక్‌గా వస్తుంది. ఆటోమేటిక్‌గా వచ్చినప్పుడు మంత్రి కూడా జాగ్రత్తగా ఉండాలి. ఎమెండ్‌మెంట్ మూవ్ అయితే అది ఎక్సెప్ట్ అయితే స్పీకర్ దగ్గరకు వెళ్ళి ఇవ్వాళ్ల ఎమెండ్‌మెంట్ పాస్ అయింది రూల్ వైవ్ చేయాలని కోరడం జరుగుతుంది

Mr Deputy Speaker :—The Minister approached the Speaker He categorically asked under the Rules He has stated that the amendments are also enclosed.

Sri M.Venkaiah Naidu:—Under Rule 99, he cannot seek the permission for passing of the Bill He rought the permission to move the Bill.

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్ (విశాఖపట్నం).—స్పీకర్ గారు ఇచ్చిన బిల్లు మూవ్ చేయడానికి కానీ వారు చెప్పిన ఎమెండ్‌మెంట్ పాస్ అయినప్పుడు అదే రోజు మూవ్ చేయకూడదు అంటున్నారు. అన్‌లెస్ ది స్పీకర్ ఎలౌస్ అని ఉంది. దానిని ఏమీ రిటెన్‌గా వ్రాయాలని స్పెసిఫిక్‌గా లేదు. The fact that you have allowed is enought to satisfy the clause ఇప్పుడు మీరు ఇది చేయకూండా పోస్టుపోన్ చేస్తే ఒక బేడ్ ప్రెసిడెంట్ తీసుకున్నవారు, అవుతారు. ఒక బేడ్ ప్రెసిడెంట్ మనం పెట్టినవాళ్లం అవుతాము.

Mr. Deputy Speaker :— How can you expect that a bad precedent would be created ?

శ్రీ ఎస్ ఆళ్వార్ దాస్ : ప్రొవిజొ అఫ్ ది క్లాజ్ మీరు కంట్రోలు చేయాలి. మీకు అధికారం ఉంది, రిటెన్‌గా ఇవ్వాలని ఎక్కడాలేదు. అందుచేత the benefit should be given to the Government

Mr. Deputy Speaker :— I am sorry. I am not going to give benefit to anybody, unless it is specifically mentioned in the rules.

Sri S. Alwardas :— Oral permission is enough and the written permission is not necessary.

Sri K.B. Siddiah :— Whether the Minister sought permission under rule 118 (1) or under rule 118 (2)

Mr. Depty peaker :— U both.

Sri M. Venkaiah Naidu :—My submission is that the Minister has not sought your permission today.

Sri . . Alwardas .— It is not necessory to seek the written permission. Oral permission is enough.

Sri M. Venkaiah Naidu .— According to rules, he must take written permission,

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్ :— పర్మిషన్ సీక్ చేయాలని ఎక్కడ ఉంది పర్మిషన్ మీరు ఇవ్వడం ఉంది.

శ్రీ గౌతు లచ్చన్న :—అధ్యక్షా, ఇప్పుడు ఈ బిల్లు గురించి చాలా చర్చ జరిగింది. ఈ శాసనసభలో మాట్లాడినటువంటి సభ్యులందరూ కూడా పార్టీ విభేదాలు లేకుండా బిల్లు యొక్క న్యాయాన్యాయాల గురించి వారి అభిప్రాయాలు సెలవిచ్చారు. సభలో మాట్లాడిన ప్రతి ఒక్కరూ కనీసం రెండున్నర ఎకరాలు వెట్ అయినా ఈ మెట్ట శిస్తు, మాగాణి శిస్తు యావత్తు కూడా రద్దు చేయడం అవసరమని చెప్పారు. ప్రజలందరు నమ్మారు ముఖ్యమంత్రి స్టేట్ మెంట్ చూసి. పత్రికలలో వచ్చిన స్టేట్ మెంట్ కూడా డ్రయ్ కంపోనెంట్ మాత్రం రద్దు చేస్తామని ఏ మంత్రిగానీ, ముఖ్యమంత్రిగానీ చెప్పలేదు. అధికారాన్ని స్వీకరించిన వెంటనే ముఖ్యమంత్రి 5 ఎకరాలు మెట్ట, రెండున్నర ఎకరాలు మాగాణికి ప్రభుత్వం భూమిశిస్తు రద్దు చేస్తుందని స్పష్టమైన ప్రకటన చేశారు దాని మీద ప్రజలందరూ నమ్మారు ఇది వెంటనే అమలులోకి వస్తుందని ఆశపడ్డారు. 1978లో జరిగిన శాసనసభలో శిస్తు రద్దు చేస్తామని ప్రకటన చేశారు శిస్తులు జరుగుతున్నాయి. ఈ రద్దు ఈ సంవత్సరం అమలులోకి వస్తుందా రాదా అంటే 1978 జూలై 1 నుండి అమలులోకి వచ్చేట్లుగా మేము బిల్లు పాస్ చేయబోతున్నాము ఇప్పుడు లేదని అప్పుడు నెగిటివ్ చేశారు. అప్పటి ప్రజలందరు తీవ్రమైన ఆశాభంగం పొందారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చెప్పిన స్టేట్ మెంట్ కాబట్టి ఇది 1977-78కి వర్తిస్తుందని ఆశపడ్డారు ఆ వర్తింపు చేయకుండా 1978-79కి వర్తింపు చేస్తామని ఇప్పుడు ఒక ఆర్డినెన్సు తెచ్చారు. ఈ ఆర్డినెన్సుకు క్లారిఫికేషన్ ఇస్తున్నారు. ఇది తప్పనిసరిగా డిస్క్రిమినేషన్ క్రిందకు, రాజ్యాంగం ప్రకారంగా ఆర్టికల్ 14 క్రింద డిస్క్రిమినేషన్ అవుతున్నది. ఒక చోట ఒక రైతుకు 5 ఎకరాలు మెట్ట శిస్తుకు రద్దుకు అవకాశం ఇస్తూ మరొక చోట అదే రైతుకు మెట్ట భూమి లేదు రెండున్నర ఎకరాలు మాగాణి భూమి ఉంటే రెండున్నర ఎకరాలు మెట్టశిస్తుకే అర్హుడు 5 ఎకరాలు వర్తించదు అనే డిస్క్రిమినేషన్ ఉన్నదని ప్రతివారు గోలపెట్టి, ఘోషపెట్టి చెప్పినా, కుంభకర్ణుడితో చెవిటివాడికి శంఖం ఊదినట్లుగా, అది మాకు తెలియదు, ఏమైనా సరే మేము చెప్పేదే వేదం, అని మొండిపట్టు పట్టడం ఏ ప్రజాస్వామ్య 1-00 p.m. సూత్రానికి, ధర్మానికి సరిపోయిందో నాకు అర్థం కావడం లేదు. మార్లు, ఎంతో కాలం నుంచి వస్తున్నది. బ్రహ్మానందరెడ్డిగారు, రైతు, ఉద్యమాలకు నాయకత్వం వహించిన వ్యక్తి. బ్రహ్మానందరెడ్డిగారు రైతు ఉద్యమాలకు

నాయకత్వం వహించకపోయినా శిస్తులు స్వయంగా కట్టే అలవాటు లేకపోయినా, పొరపాటునో గ్రహపాటునో, రైతు కుటుంబములో పుట్టిన వ్యక్తి. అందువల్ల ఆయన అయినా సరే, వీరయినా సరే—ఎన్నో మార్లు ప్రజలకు, 32 సంవత్సరాల నుంచి రైతు దేశానికి వెన్నెముక, రైతు అన్నదాతని, రైతు రక్షకుడని ఘోషలు పెట్టి, పాటలు పాడి, ఉపన్యాసాలు చేసి, గుండెలు చరచుకొని బహిరంగసభలలో మాటలు చెప్పి ఈ రోజున అతనికి కనీసమైన జీవితానికి అవకాశం కలిగే భూవసతికి శిస్తు రద్దు చేయడానికి చెన్నారెడ్డిగారి లాంటి వ్యక్తి అంగీకరించకపోవడం కంటే శోచనీయమైన, అవమానకరమైనది మరొకటి లేదని మాత్రము నేను మనవి చేస్తున్నాను. అది ఆయనకు, ఆయన ప్రతిష్టకు దెబ్బ. ఎందుకు ఇంత మంకు పట్టుదల పడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. అది చాలా పొరపాటు. ఇప్పటికీ, మూడవ దశలో అయినా ఆలోచించమని కోరుతున్నాను. నేను చెప్పిందే పదేపదే, చెపుతున్నాను. అంటే నన్ను క్షమించాలి, ఆలోచించమనండి. వ్యాపారాలు చేసినవారు, పెట్టుబడులు పెట్టినవారు, పెట్టుబడికి వడ్డీ కట్టించుకొని వారు ఫ్యాక్టరీలు నడుపుతూ ఉంటే ఆ ఫ్యాక్టరీలలో మేనేజిమెంటు చూసుకునేందుకు పెట్టుబడిదారుకే మరల జీతాలు లెక్క కట్టించి అక్కడ ఉన్న ప్రతి చిన్న విషయానికి ఖర్చులు లెక్కపెట్టి వారికి రూ. 10 వేల వరకు మీరు పన్ను కట్టక్కర లేదని చెప్పగలిగిన ధర్మం ఈ నాడు దేశంలో ఒక ప్రక్క అమలులో ఉంటే, మరొక ప్రక్క చిన్నచిన్న వ్యాపారస్తులందరూ కూడా రూ. 25 వేలవరకు టర్నోవరు దాటే వరకు మీ దగ్గర ఒక దమ్మిడీ కూడా పుచ్చుకోము, మీ కుటుంబ జీవితానికి ఉండాలి అనే ధర్మాన్ని అంగీకరించి ఈనాడు రైతు దేశానికి వెన్నెముక, రైతు రాజా అని పాటలు పాడి, పద్యాలు చదివి మాటలు చెప్పి, నీతులువలికి ఈరోజున అతని కనీస కుటుంబ బ్రతుక్కి 5 ఎకరాల మాగాణికి, 10 ఎకరాల మెట్టకు శిస్తు రద్దు చేయడానికి వారు ఇష్టపడడం లేదు అంటే ప్రజలు ఎలా చెల్లించగలరో వారిని ఆలోచించుకోమని మనవిచేస్తున్నాను. వారికి మెజారిటీ ఉన్నదని కాదు. సభ్యులందరు నిర్మొహమాటంగా వారి యొక్క ఆత్మవిశ్వాసముతో హృదయ పరివర్తన చెంది వారు చెప్పిన మాటలు, వారి పార్టీ సభ్యులు చెప్పిన మాటలు అన్నీ చెవిన పెడుతున్నారే - ఇంతకంటె నిరంకుశత్వం నిరూపించుకోడానికి మరొకటి ఉంటుందా ? పార్టీ విప్ అనే పేరిట ఈనాడు మెజారిటీని చూపించి బలవంతముగా దీనిని రుద్ది పాస్ చేసుకుంటే ఇది ఇంతటితో ఆగిపోదని మనవిచేస్తున్నాను. ఇది ఇంతటితో పోతుందని అనుకుంటున్నారు ఏమో, ఇది బజారులో పడేదానికి తప్పకుండా వస్తుంది. ఇది రోడ్లలోను, బజారులోనూ ప్రజలు తేల్చుకోవలసిన స్థితికి వారిని తీసుకువెళ్ళవద్దని మాత్రం నేను వినయపూర్వకంగా మనవిచేస్తున్నా. తప్పనిసరిగా ప్రజలు దీనిని ప్రతిఘటించి తీరుతారు. వారి యొక్క శక్తి వారికి చూపించుకోవచ్చు కాని దీనికి ప్రాయశ్చిత్తం వారు పొందితీరుతారని వారికి తప్పదని, ఇప్పటికయినా ఆలోచించండని దీనిని ఉపసంహరించుకోండని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) ఎమ్. వెంకయ్యనాయుడు:—నేను ఇందాక మనవి చేసినట్లుగానే రాజ్యాంగ విరుద్ధమైన చట్టాలను ప్రభుత్వం ముందుకు తీసుకువచ్చినప్పుడు ఆనాడే

రాజ్యాంగ విరుద్ధమని చెప్పే హక్కు మాకు ఉంది. దాని గురించి ప్రభుత్వం యొక్క వివరణ, సభ యొక్క వివరణ కోరే హక్కు మాకు ఉంది. ఈనాడు రెవెన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లులో భారత రాజ్యాంగ ప్రకారంగా సంక్రమించిన 14 వ ప్రకరణములోని అధికరణం క్రింద ఒక రకమైన విచక్షణ చూపబడితే-రెండున్నర ఎకరాలు మాగాణి భూమి ఉన్న వారికి, అయిదు ఎకరాలు మెట్ట భూమి ఉన్న వారికి అని స్పష్టంగా చెప్పినప్పుడు ఈ విచక్షణ తొలగించమని మేమంతా కోరినప్పుడు ప్రభుత్వం ఏ మాత్రం కూడా దీనిని పట్టించుకోవడం లేదు. అధ్యక్షా, మీ అనుమతితో ఒక విషయం సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈనాడు రైతుల దగ్గర నుండి, కేవలం రెండున్నర ఎకరాలు ఉన్న వారి నుండి కేవలం రూ. 100 లేక రూ. 70 వసూలు చేయడం కోసం ప్రభుత్వం ఇంత ఆతృత చూపుతోందే, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ఆ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఖాదీ బోర్డులో కొన్ని లక్షల రూపాయలు నష్టపడితే వారిపైన ఈ ప్రభుత్వం జప్తులు చేయలేదు కోపరేటివ్ సంస్థ హైదరాబాదులోని కల్పలత సూపర్ బజార్‌లో రూ. 1,10,00,000 దాదాపు నష్టపోతే వారిపైన జప్తులు జరపలేదు. కన్‌మోర్ సొసైటీ విషయంలో కాని, మార్క్‌ఫెడ్‌లో కాని లక్షల కొలది రూపాయలు కొంత మంది స్వార్థపరులు. పెట్టుబడిదారులయిన వ్యక్తులు దుర్వినియోగం చేశారని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినప్పుడు ఈ ప్రభుత్వం జప్తు కార్యక్రమాలు అమలుజరపలేదు. 'మరి ఈనాడు దేశానికి వెన్నెముక ఆయువుపట్టు అయిన గ్రామాలలో ఉండే సన్నకారు, చిన్నకారు రైతులను ఈ విధంగా హింసించడం కోసం ఈ ప్రభుత్వం ఎందుకు ముందుకు వస్తోందో మాకు అర్థం కావడం లేదు. రాజ్యాంగ వ్యతిరేకమైన ఈ బిల్లును, ఈ సన్నకారు చిన్నకారు, సామాన్య పేద రైతులకు వ్యతిరేకంగా, ప్రభుత్వం వారు ఇచ్చిన హామీకి వ్యతిరేకంగా, క్రితంసారి గవర్నరుగారి ప్రసంగములో ఈసారి గవర్నరు గారి ప్రసంగములో, ముఖ్యమంత్రిగారు పదేపదే చెప్పినదానికి వ్యతిరేకంగా, వ్యవసాయ శాఖ మంత్రి ఎడ్లపాటి వెంకట్రావుగారు, ఆఖరుకు రెవెన్యూ మంత్రి గారు చేసిన వాగ్దానాలకు భంగము చేసి, కేవలం మాటలు మాత్రమే ముందు చెప్పి రెండున్నర ఎకరాలు, అయిదు ఎకరాలు అని చెప్పి ఈ వేళ కేవలం డ్రై కంపోనెంటు అని మాట్లాడితే ప్రభుత్వం మోసం కాదా? ఈ ప్రభుత్వం జనాభాలో 80 శాతముగా ఉన్న రైతులను ఈ విధంగా దూరము చేసుకోదలిస్తే ఇందాక కాశయ్యగారు చెప్పినట్లుగా ఈ ప్రభుత్వం యొక్క పతనానికి షష్టిపూర్తి ఉత్సవాలో, మరొక ఉత్సవాలో కాదు. ఈ రాష్ట్రములోని రైతాంగము అంతా కలిసికట్టుగా నిలబడి ఈ ప్రభుత్వం యొక్క మోసాన్ని తెలుసుకొని అవసరమయితే పోరాటాన్ని ప్రారంభించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేసి ఈ ప్రభుత్వం దిగేంతవరకు ఊరుకోరని, ఈ సమన్యాయ తెల్పుకోడానికి రాష్ట్రంలోని యావత్తు రైతాంగము సిద్ధముయింది కాబట్టి ఇప్పటికయినా, ఆఖరుకు భగవంతుడు ఈ ప్రభుత్వానికి, ఈ బిల్లును పెట్టిన నాయకులకు తెలివిని ప్రసాదింపచేసి, సక్రమంగా వారి పక్షాల యొక్క, మా పక్షాల యొక్క ఆవేదనను, ఆకాంక్షను, రాష్ట్ర జనం యొక్క ఆకాంక్షను గుర్తింపచేసి ఈ బిల్లును

ఉపసంహరించుకోనేలా చేయాలని మీ ద్వారా వారికి హెచ్చరిక చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యన్. అమరనాథ రెడ్డి —119 చూసి కొంచెము తమరు సభకి చెప్పాలి. జనరల్ కేరక్టర్ మీద ఈ సందర్భములో మాట్లాడకూడదు. హౌస్ తీసుకుంటుందా లేదా అంతవరకే మాట్లాడాలి. జనరల్ కేరక్టర్ మీద డిబేట్ చేసేదానికి వారికి అధికారం లేదు.

శ్రీ సి హెచ్. కాశయ్య :—గౌరవ సభ్యులు ఆ పార్టీలో వారు, ఈ పార్టీలో వారు అందరూ కూడా ఎన్నో నిర్మాణాత్మకమైన సూచనలు ప్రభుత్వం యొక్క శ్రేయస్సు కోరి ఈనాడు చిన్న రైతులు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా అనేక సభలలో ముఖ్యమంత్రిగారు, మంత్రులు చేసిన ప్రకటనల దృష్ట్యా ఇచ్చిన హామీల దృష్ట్యా దీనిని చూసి అమలు చేయడానికి కావలసిన సూచనలు చెప్పినప్పటికి వారు ఏమాత్రం చైతన్యవంతముగా ఆలోచించడం లేదు, చాలా మొండి వైఖరిని ప్రదర్శిస్తున్నారు. పెద్దలు లచ్చన్నగారు గమనించాలని చెబితే గౌరవ మంత్రులు దాని పట్టించుకోనడం లేదు ప్రజల యొక్క అభిప్రాయాన్ని వారు పరిగణనలోకి తీసుకొనే అవసరం ఉన్నట్లుగా ఫీలవుతున్నట్లు లేదు. ఎందువల్లనంటే వారికి వచ్చిన ఓట్లు గత ఎన్నికలలోని, వారికి స్వయముగా వచ్చినవి కాదు, మనకి తెలిసినదే. అమ్మగారి పేరుతో ఇందిరా గాంధీ బొమ్మతో వచ్చిన ఓట్లవల్ల వీరు ప్రజల గురించి కాని, ప్రజల యొక్క అభిప్రాయాన్ని పట్టించుకోనట్లుగా ఉంది. వాస్తవాన్ని ఇప్పటికయినా వారు అర్థము చేసుకొంటే, కనీసం వారి నాయకురాలు శ్రీమతి ఇందిరాగాంధీని ఈ బిల్లు వాయిదా వేసయినా వారిని సంప్రతించి ఆమెగారు కూడా రైతులకు ఇచ్చే ఈ కనీస కన్సెషన్ అవసరం లేదని అభిప్రాయ పడుతున్నాను. కాబట్టి ఇప్పటికయినా వారు దయచేసి ఆలోచించి దీనిని వాయిదావేసి ఒక మంచి నిర్ణయాన్ని తీసుకొని సన్నకారు రైతుల యొక్క సమస్యను పరిష్కరించడం కోసం ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించడానికి పూనుకుంటారని ఆశిస్తున్నాను.

శ్రీ పి. రంగారావు :—రెండున్నర ఎకరాల మాగాణి, అయిదు ఎకరాల మెట్ట ఉద్దేశం ఏమిటి? మాగాణి భూమికి ఎక్కువ శిస్తు ఉంటుంది. మెట్ట భూమికి తక్కువ శిస్తు ఉంటుందనే అభిప్రాయం కదా. మరి ఇప్పుడు మెట్ట శిస్తుకు కదా రాయితీ ఇచ్చేది? ఆ రాయితీ ఇచ్చేటప్పుడు మాగాణికి అయిన, మెట్టకు అయినా ఒకే మాదిరిగా ఉన్నప్పుడు ఈ తేడా ఎందుకు. మొట్టమొదట ప్రవేశపెట్టబడింది [illegible] ఆమోదించాలి. మాగాణి రెండున్నర ఎకరాలు అయితే నీటి తీరువతో కలిపి [illegible] ఎక్కువ శిస్తు [illegible] కాబట్టి రెండున్నర ఎకరాలు మెట్టకు తక్కువ శిస్తు ఉంటుంది కాబట్టి [illegible] ఎకరాలు మనము పెట్టుకొన్నాము. తిరిగి వీరు [illegible] మాగాణి వారికి రెండున్నర ఎకరాలు, మెట్ట [illegible] ఇస్తున్నప్పుడు ఈ తేడా ఎందుకు కలుగచేశారో మాకు అర్థం కావడం లేదు. [illegible] రెవెన్యూ మంత్రిగారు చెప్పారు. మేము రైతులతో [illegible]

వారి యొక్క లాభం కోసం ప్రయత్నిస్తున్నామని బహిరంగముగా ఇది నిజ్జ సత్యముగా కనపడే దానిని గుర్తించి ఇప్పుడు మరి ఏవిధంగా రైతులకు సహాకరిస్తున్నారో మాకు అర్థం కావడం లేదు. మెట్ట శిస్తువేరద్దు పరచే ఇప్పుడు ఎవరికైనా ఒకే మాదిరిగా జరగాలి. మాగాణి వ్యవసాయం చేసే వారికి మెట్ట శిస్తు 5 ఎకరాలు అనే తేడా ఎందుకు కల్పిస్తున్నారో అన్నది ఎంత ఆలోచించినా మాకు అర్థం కావడం లేదు.

అనేక విషయాలలో కూలంకషంగా చర్చించాము. కేవలం పట్టుదలకోసం 1-10 p. m.
కాకుండా రైతు క్షేమం కోసం, దేశంలో ఉండే పరిస్థితిని అవగాహన చేసుకొని న్యాయాన్ని కలుగచేయడానికి చిత్తశుద్ధితో ఉన్నట్లయితే ఒక పద్ధతి ప్రకారంగా ఏ రైతుకు అయితే సహాకారం అందించదలచుకొన్నారో వారందరికి సమానంగా అందించేటట్లు పూనుకుంటే బాగా ఉంటుంది అలా కాని పక్షంలో తారతమ్యాలు వచ్చేటప్పటికి దాని వెనకాల ఉండే ప్రజాశక్తిని ఎదుర్కోవలసిన బాధ్యత ప్రభుత్వం మీదే ఉంటుంది.

శ్రీ ఎస్. అళ్వార్ దాస్:—అధ్యక్షా, రెండున్నర ఎకరాలు వల్లం 5, ఎకరాలు మెట్ట అంటే 14వ అధికరణ క్రింద డిస్క్రిమినేషన్ అంటున్నారు. భూసారం, నీటి తీరువా రెండూ రెండు కాటగిరీస్. లాండ్ సీలింగ్‌లో 5,6రకాల కాటగిరీస్ పెట్టారు దాని ప్రకారం 18 ఎకరాలు నుంచి 50 ఎకరాల వరకు మా జిల్లాలో వున్నది. అది డిస్క్రిమినేషన్ క్రింద రాదు. మేము ప్రజలయొక్క బాగు అంటున్నారు. బిల్లు పెట్టినదే మా ప్రభుత్వం. నీటి శిస్తు తీసివేయాలి అన్నారు. అది కనుక్కొన్నాను. డిస్క్రిమినేషన్ అక్కడ వుంటుంది. కృష్ణా జిల్లాలో ఎక్కువ పన్ను ఉంటుంది. మా జిల్లాలో పన్ను ఉండదు. కొంత ఎమౌంట్ పెట్టడానికి ఎప్రోచ్ అవుతాము. అంతవరకు ప్రజలకు ఎంతో మేలు కలిగించే బిల్లు కనుక అంతవరకు లాభం కలుగచేయాలి.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:—అధ్యక్షా, ఈ బిల్లుపైన మొన్నటినుంచి జరిగిన చర్చ తమకు బాగా తెలుసు. కంట్రోవర్సీ లేని బిల్లు అని చర్చలలో కనబడింది. ఆ పక్షము, ఈ పక్షము శిస్తు సంస్కరణ అవసరం అని అంగీకరించాము. మంత్రిగారు సమాధానం చెపుతూ అమూలాగ్రంగా ఆలోచించి భూమి శిస్తు విధానాన్ని మార్చడానికి ఆలోచిస్తున్నాము ఆలస్యం లేదు, వచ్చే సమావేశంలో తీసుకువచ్చే అవకాశం వున్నది. ఆర్డినెన్స్ తీసుకువస్తాము అన్నారు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:—ఆలోచిస్తాము అన్నాము.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:—వారిని ప్రెషర్ చేస్తూ ఉంటే అనుమానం, ఆలోచిస్తాము అంటున్నారు. అలాంటి విశ్వాసం కల్పించినప్పుడు రెండున్నర ఎకరాల వాళ్ళను కూడ మినహాయించమని కనీస కోరిక కోరుతున్నాము. వీరిని మినహాయిస్తే రూ. 20 కోట్లు తగ్గవు. రూ. 5 కోట్లు కూడ తగ్గవు. నాలుగు మూడు కోట్ల రూపాయలు తగ్గుతాయి. రేపు ఎలాగు భూమి శిస్తు విధానంతో మార్పు తీసుకువచ్చి శాస్త్రీయమైన పద్ధతిలో క్రమానుగతమైన పద్ధతిలో దేశం

మొత్తానికి ఆదర్శంగా ఉంటాము అన్నప్పుడు ప్రతిపక్షాలు, అందరూ అంగీకరించి నిర్ణయానికి వచ్చినాక మేము పెట్టిన సవరణలు బలపరచి యింకొక చట్టం తీసుకు వచ్చినట్లయితే సౌమ్యంగా ప్రతిపక్షాల అభిప్రాయాలను గౌరవించినట్లు ఉంటుంది. పట్టుదలతో బిల్లు తెచ్చాము కాబట్టి సమర్థించుకుంటాము, అమలు పరుస్తాము అనే పద్ధతికి పూనుకోవడం, దీని వెనుక ఉన్న వాతావరణం ప్రజల న్యాయమైన కోరికను గౌరవించినట్లు ఉండదు. రైతాంగానికి 20 పర్సెంట్ కంపొనెంట్ అనేది అర్థం కాదు. 5 ఎకరాలు కుష్కి, రెండున్నర ఎకరాలు తరి అని అర్థం చేసుకొన్నారు. వారికి అపార్థం రాకుండా జనరల్‌గా ఏదైతే వారు అర్థం చేసుకొన్నారో అది అంగీకరిస్తున్నామని, ఆ పద్ధతిలో మా సవరణలను అంగీకరించినట్లయితే సౌమ్యంగా ఉన్నట్లయితే బాగా ఉంటుంది. అట్లాగాకుండా వ్యతిరేకించి ఖచ్చితంగా మొండిగా వాదించడం మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి కాబినెట్‌కు ఏ మాత్రం గౌరవం లేదు ఈ విధానాన్ని మా పార్టీ తరఫున నేను స్పష్టంగా ఖండిస్తున్నాను. ఇదే సూత్రాన్ని అనుసరించడంవల్ల మా పార్టీ వ్యతిరేకిస్తూ, వాక్ అవుట్ చేస్తున్నాము.

(సి. పి. ఐ. పార్టీ సభ్యులందరు వాక్ అవుట్ చేసిరి.)

శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా, ఈ బిల్లు చేసే దానికి ముందు మంత్రి గారు మాటలు చెపుతూ ఉన్నారు. భూమి పన్ను మినహాయించి యింకో రకంగా పన్ను వసూలు చేసే దానికి ఆలోచన చేస్తున్నామని రెండున్నర ఎకరం మాగాణి, గాని, 5 ఎకరాల మెట్ట అయితే న్యాయం జరగదు. రెండున్నర ఎకరాల వల్లం మీద ఎంత ఆదాయం వస్తుందో అంత ఆదాయం వచ్చే మెట్ట, 20 ఎకరాలు అనండి, ఏమైనా అనండి. అటువంటిది చేసి పన్నులు లేకుండా ఆలోచిస్తున్నాము అన్నారు. ఆ ఆలోచన చట్ట రూపంలో వస్తుందో, ఆచరణ రూపంలో వస్తుందో మేము చెప్పలేము. ఈ సందర్భంలో వారు చాల కొద్ది, ఈ కొద్ది కూడ మంత్రి వర్గం యిస్తాము అంటే వద్దు అనేదానికి తయారుగా లేదు ప్రతిపక్షం. వచ్చి నంతవరకు రాబట్టుకొని అదనంగా తెచ్చుకొనేదానికి పాటుపడాలి. ఇచ్చేది కూడ మామూలుగా తావాలంటే జాయింట్ పట్టాస్ విడదీసి రైట్ ఆఫ్ రికార్డ్స్ చేస్తే గాని లేదు అంటే 10 సంవత్సరాల నుంచి ఇది జరుగుతున్నది. ఎప్పటికి అమలులోకి వస్తుందో తెలియదు. డిమాండ్ నోటీసు ఇస్తే తప్ప వసూలు చేయము అనే డిక్లరేషన్ కూడ ఉపయోగం లేని పరిస్థితి ఏర్పడింది. ఇవన్ని పరిశీలిస్తామున్నారు. మాకు పరిశీలన కాదు అమలు కావాలి. కాస్తో కూస్తో లాభ పడుతుంది అని చెబుతున్నాము. ఇక్కడ కూర్చుని వోటింగ్ వచ్చినప్పుడు వ్యతిరేకించడం కష్టం. ఆమోదించడం కష్టం. దిష్టిబొమ్మలులాగా మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండి అని ఆ ఓటింగ్‌లో పాల్గొనకుండా మా పార్టీ బైటకు వెడుతున్నాము.

(సి.పి.ఐ.(ఎమ్): పార్టీ సభ్యులందరు వాక్ అవుట్ చేసిరి.)

శ్రీ కె.వి. సిద్దయ్య :— అధ్యక్షా, మొట్టమొదట శాసనసభ సమావేశం ప్రారంభం అయినప్పుడు భూమి శిస్తు పైన మొట్టమొదటగా ప్రకటించినది మన ముఖ్యమంత్రిగారు. ఆనాడు వారు చెప్పిన మాటలు ఇప్పుడువింటున్నట్లుగా నాకు జ్ఞాపకం వున్నది. ఆనాడు ముఖ్యమంత్రి ఈ సభలో సభ్యుల ఎదుట చెప్పినది ఏమంటే.-ఈ ప్రభుత్వం రెండున్నర ఎకరాలు, 5 ఎకరాలు మెట్ట భూమిపై శిస్తు రద్దు చేసే దానికి నిర్ణయం చేసినది. తప్పకుండా పెన్నులు రద్దు చేసే దానికి సిద్ధంగా ఉన్నాము రైతుకు భూమి పైన అధికారము ఉన్నదనే దానికోసం కొద్దిగా నామ మాత్రం వసూలు చేస్తున్నాము అని తెలియజేశారు. ఈ పెన్నులు నీటి తీరువ వసూలు చేయాలనే అభిప్రాయం లేదు అని కేవలం రైతులు తమ హక్కులు తెలుపుకొనే దానికి వసూలు చేస్తామని తెలియజేశారు. మీ బిల్లు ద్వారా 15 రూపాయలు, 25 రూపాయలు రాయలసీమలో కష్టి రైతాంగానికి రెండు మూడు రూపాయలే వస్తుంది. ఇదివరలో ప్రభుత్వం చెప్పిన దానికి, చేసేదానికి తేడా వున్నది. పునరాలోచన చేయమని కోరుతున్నాము.

శ్రీ గౌతులచ్చన్న :— పునరాలోచన ఏమైనా వున్నదా !

శ్రీ ఎస్. జనార్దన రెడ్డి :— లేదు.

శ్రీ గౌతులచ్చన్న :— ఇంత మొండితనంగా ఉన్నందుకు మేము ప్రొటెస్టుగా వాక్ అవుట్ చేస్తున్నాము.

జనతా పార్టీ సభ్యులందరు సభ నుంచి వాక్ అవుట్ చేసిరి.

Mr. Deputy Speaker :—The question is :

That the Andhra Pradesh Land Revenue (Enhancement) Amendment Bill, 1979, be passed.

The motion was adopted and the Bill was passed.

## GOVERNMENT RESOLUTION

### RE: RATIFICATION OF THE AMENDMENTS TO THE CONSTITUTION OF INDIA

శ్రీ డా. ఎమ్. చెన్నారెడ్డి :— అధ్యక్షా, ఈ ప్రతిపాదనలో [illegible] సంబంధించి పార్లమెంటు ఉభయ సభలలోను [illegible] ఈ గౌరవ సభ్యులకు తెలుసు. [illegible] ముఖ్యమైన [illegible] గురించి కు వంగా మనవి చేస్తాను— 1-20 p.m.

Sir, I beg to move :

"That this House ratifies the amendments to the Constitution of India falling within the purview of the proviso to clause (2) of article 368 thereof proposed to be made by the Constitution (Forty-fourth Amendment) Bill, 1978, as passed by the two Houses of Parliament the Short title of which has been changed into 'The Constitution (Forty-fourth Amendment) Act, 1978'."

Mr. Deputy Speaker.—Motion moved.

(Mr. Speaker in the Chair)

Dr. M. Channa Reddy.—Clauses 2,4,5,6, and 34 of the Bill seek to amend articles 19, 40 and 31 to take away the 'right to property' from the category of Fundamental rights and to make the same only a legal right. Clause 3 of the Bill amends Article 22 of the Constitution to put the right of life and liberty on a secure footing. For this purpose, the amendments seek (i) to restrict the maximum Period, for which a person may be detained without obtaining the opinion of the Advisory Board, from 'three' months to 'two' months, and (ii) to provide for the composition of an Advisory Board consisting of a Chairman and not less than two other Members in accordance with the recommendations of the Chief Justice of the appropriate High Court. Clause 9 of the Bill seeks to insert a fresh Directive Principle in new clauses (2) in Article 38 to the effect that the State shall strive to minimise inequalities in income and endeavour to eliminate inequalities in status, facilities and opportunities, not only amongst individuals but also amongst groups of people residing in different areas or engaged in different vocations. Clause 10 of the Bill amend Article 71 so as to confer jurisdiction on the Supreme Court to inquire into all doubts and disputes arising out of or in connection with election of President or Vice President. Clause 11 of the Bill amends Article 74 of the Constitution to provide that the President may require the Council of Ministers to reconsider any advice tendered by them and that the President shall act in accordance with the advice tendered after such reconsideration. Under Articles 77(4) and 166(4) the power of the Courts to compel production of rules relating to transaction of the business of Government of India and the Government of a State have been taken away. Clauses 12 and 23 seek to omit the said clause (4) of Article 77 and clause (4) of Article 166.

Clauses 13, 24 and 43 of the Bill aim at restoring the same term of office to the Members of the Lok Sabha, Members of Legislatures, etc. which was conceived by the original provisions of the Constitution namely, term of five years by reducing it from six years to five years by amending Articles 83, 172 and 371 F. With a view to avoiding delays in approaching the Supreme Court in appeal against the judgements of the High Courts clauses 17, 18, and 20 [illegible] necessary amendments to Articles 132, 133 and 134 [illegible] to provide that a High Court [illegible] a certificate for appeal to Supreme Court [illegible] of the judgement [illegible] asis of an oral application by a party [illegible] the High Court [illegible]

so to do on its own motion. Cases of special leave to Appeal to the Supreme Court are, howeverl eft to be regulated exclusively by Article 136. Clause 30 makes an important change in Article 226, so that the powers of the High Court which had been taken away, are restored to the High Court. Clause 33 of the Bill omits article 257-A of the Constitution relating to deployment of armed forces or other forces of the Union even without the consent of the concerned State. Clause 37 amends Article 352 of the Constitution to substitute 'armed rebellion' for 'internal disturbances' so that unless the security of the country is threatened by armed rebellion there should be no power to declare an emergency in the country. It also amends the said Article so as to introduce a definite requirement of advice emanating from the Cabinet before the President proclaims an emergency, in the country. Apart from that it is also being provided therein that even when the President proclaims an emergency, within one month thereof, it must be ratified by the two Houses of Parliament if the emergency is to continue. A new provision is also being introduced that if the Lok Sabha at any time feels that the continuance of the emergency is not proper it would be open to Lok Sabha to adopt a resolution to that effect calling for the revocation of the proclamation of the emergency and the President would be bound to act thereon and to revoke the emergency. Clause 38 of the Bill amends Article 356, while clause 39 amends Article 358 to make the declaration and continuance of emergency to be resorted to only rarely and when absolutely necessary. Clause 42 introduces a new Article, Article 361-A for giving protection to the publication of proceedings of Parliament and State Legislatures.

The other clauses of the Bill make more amendments which are comparatively of lesser in importance and also consequentital nature. ఈ సవరణలకు సంబంధించిన ఈ ప్రతిపాదనను ఆమోదించాలని గౌరవ సభ్యులను కోరుచున్నాను.

Sri S. Jaipal Reddy : —We require to read the correspondence so that we can participate in the debate on amendments. These books have been given to us only to-day. You may kindly post it for discussion for some other day. These amendments are historic and non-controversial. Therefore we would like to participate in the debate on the historic amendments. Most of these amendments have something to do with the aberration that the country has witnessed during emergency.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— [illegible] చర్చించవచ్చును. [illegible]

పార్లమెంటు ఉభయ సభలు చాలా మాసాలు చర్చించి అన్ని పార్టీలు అంగీకరించిన విషయం. గౌరవనీయులైన ప్రతిపక్ష డిప్యూటీ నాయకులు జయపాల్ రెడ్డి గారి పార్టీ కేంద్ర ప్రభుత్వంలో అధికారంలో ఉండి తీసుకువచ్చిన సవరణలు విశదీకరించాలని చెప్పారే కాని ఈ వివరాలు ఇంత వివరంగా ఈ సభలో చెప్పవలసిన అగత్యం లేదని నాకు అనిపిస్తుంది.

మిస్టర్ స్పీకర్ :— రాజ్యాంగ సవరణలకు సంబంధించిన రెజల్యూషను రాటిఫై చేయడమే కాని—రాటిఫై చేస్తున్నామా లేదా అనేదే స్కోప్.

Sri S. Jaipal Reddy :— Whenever such references were made debates were held. Therefore there must be scope for a debate. The House should participate in the discussion. Suppose a voter in my constituency will ask it and I should be able to say.

శ్రీ పి. సుందరయ్య : రాటిఫై చేస్తున్నామా లేదా అనేదే కాదు. లోక్ సభలో రాజ్య సభలో అనేక రాజీలు జరిగాయి. అన్నీ ఐన తరువాతనే వచ్చింది అనుకోండి. ఐనప్పటికి రాష్ట్ర శాసన సభలు సగానికి పైగా ఒప్పుకుంటే తప్ప అమలు కాదు. రాజ్య సభలో మార్పులు కొన్ని తెచ్చినప్పటికి ఉన్న మేరకైనా అంగీకరించాలని అనుకోవడం జరిగింది బిల్లులోని ముఖ్య అంశాలకు వ్యతిరేకంగా కొన్ని మార్పులు జరిగాయి. లోక్ సభలో జనతాపార్టీకి మెజార్టీ ఉన్నప్పటికి రాజ్య సభలో మెజార్టీ లేకపోవడంవల్ల వారు అనుకున్న మేరకు సవరణలు తీసుకురాలేకపోయారు. రాజ్య సభలో మెజార్టీ ఉన్న కాంగ్రెసు-ఐ, కాంగ్రెసు పార్టీలు న్యాయమైన వాటిని కూడా త్రోసివేసారన్నది వాస్తవం. ఉన్న మాత్రమైన చేద్దాం అనుకుంటే సగం శాసన సభలు ఒప్పుకోకపోతే ఇది కూడా చట్టం కాదు. మంత్రి వర్గం తరఫున ముఖ్యమంత్రి ప్రతిపాదించారు కనుక తప్పకుండా పాస్ అవుతుంది అనుకోవచ్చు. అంతవరకు సంతోషమే. ఇందులోని లోపాలు సవరించకపోతే ప్రజాతంత్రం భగ్నం అవుతుంది అని చెప్పడానికి మనకు హక్కు ఉంది. రాటిఫికేషను అనేది వేరు విషయం. ఈ రకమైన చర్చ ఇప్పుడే కూర్చుందామన్నా నాకు అభ్యంతరం లేదు. లేదా వేరే రోజు వేయవచ్చును. చర్చ మాత్రం జరగాలి.

10-30 p.m. శ్రీ ఎస్. ఆళ్వారుదాసు :—రాజ్యాంగ సవరణలకు లోక్ సభలోను రాజ్య సభలోను రిక్వయిట్ మెజార్టీ వచ్చినప్పటికి— I highly object your assumption that we will ratify it. It is not the business of the Speaker at all. It should be left to the House.

మిస్టర్ స్పీకర్ :—నేను రాటిఫై చేస్తున్నామని కాదు.. డిటైల్డ్ చర్చకు అవకాశం లేదని చెప్పాను.

(Interruptions)

Sri S. Alwar Dass :—I am on my legs. No body else should speak.

మిస్టర్ స్పీకర్ :—మీ తర్వాత [illegible]

శ్రీ ఎస్. అమరనాథ రెడ్డి :—అధ్యక్షా, రూలు 349 చూడండి—
348 (1) When communications relating to amedments of the Constitution of India which have to be ratified by the Assemblies under the proviso to Article 368 of the Constitution, are received from either House of Parliament such communications shall be laid on the Table.

2) As soon as the commication is laid on the Table, the Leader of the House shall move a resolution for ratification of the amendments by the Assembly.

As soon as the amendments are passed by the Assembly, where is the scope for discussion? దీనిని బట్టి డిస్కషనుకు తావు లేదని అర్థమవుతుంది.

మిస్టర్ స్పీకర్ :—యాజ్ సూన్ యాజ్ అంటే డిస్కషన్‌కు స్కోప్ లేదని ఎక్కడ ఉంది?

శ్రీ ఎస్. అమరనాథ రెడ్డి :—ఉందని ఎక్కడ ఉంది? అది కూడా లేదు.

Mr. Speaker :—That which is not peevented, it is permitted.

Sri S. Alwar Dass :—Sir, So many people are anxious to express their own opinion and don't be sure that it will go without any amendment. Considerable time should be given after a couple of days. Please give enough time for a full scale debate on this issue.

మిస్టర్ స్పీకర్ :—రూల్సు ప్రకారం డిస్కషనుకు స్కోప్ లేదని చెప్పడానికి లేదు.

డా. ఎమ్. చెన్నారెడ్డి :—మీరు సెలవిచ్చిన దానితో నేనూ ఏకీభవిస్తున్నాను. డిస్కషన్ వద్దనే ప్రశ్న లేదు ఈ క్లాజు లన్నింటిని పార్లమెంటులో సమగ్రంగా చర్చించారు. అందులో ఇది న్యాయం, ఇది అన్యాయం అని మనం చేయడానికి లేదు. గౌరవనీయులైన ప్రతిపక్ష డిప్యూటీ నాయకుడు ఏమన్నారంటే, ఏమి పాస్ చేశారని నియోజకవర్గంలో అడుగుతారని అన్నారు. వారికి [illegible] ఇచ్చారు. వారు కుశాగ్రబుద్ధులు, బాగా అర్థం చేసుకోగలరు. ఇంకా ఒక నెల వరకు సభలో చర్చలు జరుగబోతున్నాయి. ఇక్కడ మరల డిస్కషన్స్ వచ్చేసరికి పార్లమెంటులో మాదిరి [illegible] వస్తాయని ఒక క్లాజు. [illegible] ఉద్దేశాలను గురించి త్రోసివేయడం గురించి రెండు వైపులా మరల అభిప్రాయాలు వస్తాయనే భావంతో చెప్పాను కాని డిస్కషన్ చేయకూడదని కాదు. [illegible] పాస్ చేయడంలో సత్సాంప్రదాయంగా ఉంటుందని ప్రతిపక్ష నాయకులకు మనవి చేస్తున్నాను. ఇటు ప్రక్క సభ్యులకు కూడా అదే మనవి చేస్తున్నాను. ఇప్పుడు చర్చించుకోడం ఉపయోగకరమైనది కాదనే చెప్ప రూల్సులో ఏదో అడ్డం ఉందని కాదు.

శ్రీ పి. సుందరయ్య :—శాసనసభలకు ఉన్న హక్కులే పరిమితం. కేంద్ర ప్రభుత్వానికి మనకు ఇంకా చాలా మార్పులు రావలసి ఉంది. ఇప్పటికే ముద్ర వేసే పరిస్థితిలో మనం ఉన్నాం. కొంచెం చర్చించడానికి అవకాశం ఉంది.

ఉదాహరణ చెబుతాను. ఇప్పటి సవరణ ప్రకారం లోక్ సభలో రాజ్యసభలో మూడింట రెండు పాళ్లు మెజార్టీతో తప్ప ఎమెర్జెన్సీ అమలులోనికి రాదు. శాసన సభలలో సగంకూడా ఒప్పుకోవాలంటే మనకు కూడా కొంత అధికారం వచ్చేది. వాళ్ళ ఎమెర్జెన్సీవల్ల మన తలలు బ్రద్దలు అవుతున్నాయి. మనకు కూడా హక్కులుండాలి, చర్చలు వస్తాయంటే వస్తాయి. ప్రజలను ఎడ్యుకేట్ చేయాలంటే ఇటువంటివి వస్తాయి. ఢిల్లీలో చెప్పారు కదా అంటే చాలదు, హైదరాబాదులో కూడా చెప్పాలి, జిల్లాలకో చెప్పాలి, గ్రామాల లెవెలుకు కూడా చెప్పవలసి వస్తుంది. అందువల్ల డిబేటు అనేది తప్పనిసరి. అక్కడ రాజీ చేసుకున్నారు కదా అంటే విధిలేక అంగీకరించారు రాజీ కాదు, విధిలేక అంగీకరించారు. చర్చకు అవకాశం వుండాలి. చర్చను కొనసాగిద్దామంటే మాకు అభ్యంతరం లేదు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—రిజల్యూషన్‌ని మూవ్ చేస్తారని ఎజెండాలో లేదు. మూవ్ చేశారు. చర్చను యింకొక రోజుకు పెట్టండి.

శ్రీ పి. వెంకట్రావు :—ముఖ్యమంత్రిగారు సభ హక్కును కాదనలేదు. టైమ్ ఫ్యాక్టర్. బి. ఎ. సి. ఎట్లా ఫాలో అవుతున్నారో చూసుకుని టైము వుంటే టైము యివ్వండి. టైమునుబట్టి డిస్కస్ చేద్దాము.

మిస్టర్ స్పీకర్ :—ఒకరోజు సాయంత్రం పెట్టుకొందాము.

డా. యం. చెన్నారెడ్డి :—తరువాత మీరు డిసైడ్ చేయండి. ఒక అరగంట చర్చ సరిపోతుంది.

మిస్టర్ స్పీకర్ :—ముఖ్యమైన సవరణ కాబట్టి 2 గంటలు పెట్టుకుందాము. తరువాత బి. ఎ. సి. లో డిస్కస్ చేసుకుని డిసైడ్ చేద్దాము.

శ్రీ పి. సుందరయ్య :—2 గంటలు కాదు, 4 గంటల చర్చ కావాలి. సాయంత్రం 4 నుంచి 8 వరకు పెట్టండి?

డా. యం. చెన్నారెడ్డి :—స్పీకర్ గారికి వదిలిపెడదాము. 1-43

మిస్టర్ స్పీకర్ :—బి. ఏ. సి. లో డిస్కస్ చేద్దాము.

సమావేశాన్ని రేపు ఉదయం అనగా 20-2-79 న గం. 8-30 లకు వాయిదా వేస్తున్నాను.

(The House then adjourned to meet again at 8-30 a. m. on Tuesday the 20th February, 1979.)